ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 91 పేజీలు: 10+4 వెల: 6.50

400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్ 5లో

అమేథి, రాయ్‌బరేలిలో తేలని అభ్యర్థులు 7లో

### తెలంగాణకు మోడీ ఇచ్చింది
# 'గాడిద గుడ్డు'

**గుండు, అరగుండులతో ఒరిగిందేమీ లేదు**

**బిజెపికి ఓటువేస్తే రిజర్వేషన్ల రద్దు తథ్యం**

**అంబేద్కర్ ఆశయాల సమాధికే బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు**

**ప్రజలు అప్రమత్తంగా రాష్ట్రాన్ని కాపాడుకోవాలి**

**జమ్మికుంట 'జనజాతర'లో నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



మంగళవారం జమ్మికుంట జనజాతర సభలో 'గాడిద గుడ్డు' నమూనాను చూపుతున్న సిఎం రేవంత్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ గత 10 సంవత్సరాలుగా దేశాన్ని ప్రజాస్వామ్య ముసుగులో పట్టి పీడిస్తూ, మతం పేరుతో.. ప్రశ్నించే గొంతులను కట్టడి చేస్తూ.. కార్పోరేట్ దోపిడిదారులకు దేశం సొత్తును కట్టబెట్టిందని, రేపు మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ఓటు వేస్తే.. అధికారం చేపట్టిన వెంటనే ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తారని, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సమాధి చేయడానికి, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, ఈ ఎన్నికలలో ముందుకు సాగుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరిగిన జనజాతర సభలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. భారతీయజనతాపార్టీ ఈ ఎన్నికలలో 400 స్థానాలు ఇవ్వాలని, పదే పదే ప్రజలను కోరుతున్నారని, ఆ విధంగా వారికి ఓట్లు వేసి గెలిపిస్తే, మన కంటిలో మనమే వేలు పెట్టుకున్న వాళ్లము అవుతామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. తెలంగాణలో కరీంనగర్ గడ్డ ఉద్యమాల పురిటిగడ్డ అని, ఈ ప్రాంతంలో యం సత్యనారయణరావు, చొక్కారావు, జగపతిరావులు పేదల కోసం ఎన్నో సామాజిక సేవలందించారన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో, 2004, 2006, 2008లో ఎన్నిసార్లు ఉప ఎన్నికలు వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు అండగా నిలిచారని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేసారు. ఈ ప్రాంత అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తే.. ఇక్కడి ప్రజల ఆగ్రహానికిగురై, ఈ ప్రాంతం నుండి పాలమూర్‌కు వలసవస్తే.. ఉద్యమాన్ని నీరుకార్చ వద్దని, కేసిఆర్‌ను ఎంపిగా గెలిపించమన్నారు. చిత్తశుద్ధిలేని కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాజకీయ సిద్ధాంతాలు తుంగలో తొక్కి, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి >>2

# నట్టేటముంచే పార్టీలను నమ్మకండి


మంగళవారం మెదక్ జిల్లా అల్లాదుర్గం సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ. హాజరైన జనసందోహం.

**కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే**

**మీ ఓటుతోనే అయోధ్య నిర్మాణం సాధ్యమైంది**

**మీ సంపాదనపై కాంగ్రెస్ కన్నుపడుతోంది**

**ఆ పార్టీ హయాంలో దేశమంతా అవినీతి మయం**

**మెదక్ జిల్లా అల్లాదుర్గం సభలో ప్రధాని మోడీ**

**సంగారెడ్డి బ్యూరో / అల్లాదుర్గం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** అయోధ్యలో బాలరాముని దేవాలయ నిర్మాణం చేసింది ఎవరు నేను చేయలేదు..మీ ఓటుతోనే ఆ నిర్మాణం సాధ్యమైందని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగా సభలో భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పదేళ్ల కేంద్రంలో బిజెపి చేసిన అభివృద్ధిని చూశారు. కాంగ్రెస్ హయంలో దేశం మొత్తం అవినీతిని చూసింది. దేశంలో అవినీతి అంతం చేయలంటే మళ్లి బిజెపిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. అధికారం కోసం ఫెక్ వీడియోలను ప్రజల్లోకి వదిలి అందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. హిందు దేశంలో కాంగ్రెస్ పార్టీ ముస్లీంలకు రిజర్వేషన్లను కల్పించేందకు గాను ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ >>2



### హైదరాబాద్ బిజెపి
# ఇన్‌చార్జిగా తమిళిసై

**మాధవీలత గెలుపు కోసం బిజెపి సంచలన నిర్ణయం**


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్30:** తెలంగాణలో డబుల్ డిపాజిట్ సీట్లే లక్ష్యంగా దూసుకుపోతున్న బిజెపి మరో కీలక నిర్ణయంతీసుకుంది. తెలంగాణ మాజీ గవర్నర్, బిజెపి స్టార్ క్యాంపెయినర్ తమిళిసైకి హైదరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. అయితే తమిళిసైకి తొలుత సికింద్రాబాద్ పార్లమెంట్ బాధ్యతలు ఇవ్వగా.. సమీక్ష అనంతరం ఆమెను హైదరాబాద్ సెగ్మెంట్ ఇన్‌చార్జిగా నియమించారు. దీంతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు ఆమె హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. బిజెపి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు అవసరానికి అనుగుణంగా ఇతరపార్లమెంట్ సెగ్మెంట్లలోనూ ప్రచారం నిర్వహించేలా బిజెపి కార్యాచరణ రూపొందించింది. కాగా, ఎంఎంఐ కంచుకోటను బద్దలు కొట్టాలనే లక్ష్యంతో ఎవరూ ఊహించని విధంగా కనీసం పార్టీ సభ్యత్వం లేని మహిళకు బిజెపి హైదరాబాద్ ఎంపీటిక్కెట్ ఇచ్చింది.ఎంఐఎం చీఫ్, సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసిని ఢీ కొట్టేందుకు విరంచి హాస్పిటల్ ఎండీ మాధవీలతను బరిలోకి దించింది. బిజెపివ్యూహానికి తగ్గట్లే ఆమె ఓవైసితో హోరాహోరీగా పోరాడుతోంది.

# బాలికలే టాప్

**టెన్త్‌లో మొత్తం ఉత్తీర్ణత 91.31%**

**బాలికలు 93.23%, బాలురు 89.42%**

**జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**



మంగళవారం హైదరాబాద్‌లో టెన్త్ ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వెంకటేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 91.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతఏడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణతా శాతం పెరిగింది. గత ఏడాది 86.60 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. ఈ ఏడాది 91.31శాతంమంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్ఎస్‌సీ వార్షికపరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగిన విషయం >>2


మంగళవారం కొత్తగూడెం రోడ్‌షోకు హాజరైన ప్రజలు

### కాంగ్రెస్‌వి
# '420' వాగ్దానాలు

**ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఏదీ?**

**మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వడం లేదు?**

**కల్యాణ లక్ష్మి, రుణమాఫీ హుళక్కి**

**నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసం పనిచేస్తా: కొత్తగూడెం రోడ్‌షోలో కెసిఆర్**


కొత్తగూడెం రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మాజీ సిఎం కెసిఆర్

**కొత్తగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** అరచేతిలో వైకుంఠం చూపించి అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను దారుణంగా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, 420వాగ్దానాలు చేసి ప్రజలను నట్టేటా ముంచారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధ్వజమెత్తారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితల గెలుపును కాంక్షిస్తూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మంగళవారం రాత్రి జరిగిన కేసీఆర్ రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ఈ జిల్లా మారుమూల >>2

# ఉదయం 9 నుంచే 'నిప్పుల కొలిమి'

**ఈ నెలలో ఉష్ణోగ్రతలు 48⁰ దాటే అవకాశం**

**ఇప్పటికే 8 జిల్లాల్లో 45.5⁰ పైనే**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్30:** సూర్యుడి ఉగ్రరూపానికి రాష్ట్రం నిప్పుల కొలిమి తలపిస్తోంది. 8 జిల్లాల్లో 45.5కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 8 జిల్లాల్లో 45.5కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలుదాటాయి. తీవ్రమైనవడగాల్పుల ప్రభావానికి జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఎండ వేడిమి తీవ్రంగా ఇబ్బందులు పెట్టింది. మంగళవారంనాడు ఉదయం 9 గంటల నుంచే భానుడు ఉగ్రరూపాన్ని ప్రదర్శించాడు. ఏప్రిల్‌లోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే... మే నెలలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మే నెలలో ఉష్ణోగ్రతలు 48 నుంచి 49 వరకు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. రాష్ట్రంలో ఎండలకు >>2



# నేడు రాష్ట్రానికి అమిత్ షా

**హైదరాబాద్,నఏప్రిల్ 30 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికల దృష్ట్యా తెలంగాణలో ప్రధానమంత్రితో పాటు కేంద్ర మంత్రులు పర్యటనలు కొనసాగుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి మంగళవారం రాష్ట్రంలో పర్యటించారు. బుధవారం హైదరాబాద్‌కు కేంద్ర హోంమంత్రి మంత్రి అమిత్ షా వస్తున్నారు. హైదరాబాద్ పార్లమెంటు నియోజకవవర్గం బిజెపి అభ్యర్థి మాధవి లతకు మద్దతుగా కేంద్ర హోంమంత్రి మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. బుధవారం రాత్రి 7.40గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమనశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా రోడ్డు మార్గంలో లాల్‌దర్వాజకు చేరుకుంటారు. బిజెపి లోకసభ అభ్యర్థి మాధవిలతకు మద్దతుగా రోడ్ షో పాల్గొంటారు. లాల్ దర్వాజ విగ్రహం నుంచి సుధా టాకీస్ వరకు రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు ఈ రోడ్ షో సాగనుంది. రోడ్ షో ముగించుకుని నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి >>2

# బస్తర్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్



**ఇద్దరు మహిళలు సహా ఏడుగురు మావోయిస్టుల మృతి**

**మావోల డెన్‌లోకి చొచ్చుకుపోతున్న భద్రతా దళాలు**

**వరుస ఎన్‌కౌంటర్‌లతో డైలమాలో మావోయిస్టు కేడర్**

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్ ప్రాంతంలో గడిచిన నెల రోజు వ్యవధిలో వరుసగా రెండు ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్నాయి. తాజాగా నారయణపూర్ కాంకేర్ జిల్లాలో సరిహద్దులోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ సంఘటనపై బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం అబూజ్‌మడ్‌లోని టెక్మాటా కాకూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో సోమవారం రాత్రి డీఆర్జీ (జిల్లా రిజర్వ్ గార్డ్) ఎస్‌టీఎఫ్ (స్పెషల్ టాస్క్‌ఫోర్స్) బృందం మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం మావోల డెన్ తారసపడింది. భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. ఇరువురి మధ్య కొద్ది సేవ హోరాహోరీ కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మావోయిస్టు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో పెద్ద మొత్తంలో మావోయిస్టు సామాగ్రి కిట్ బ్యాగులు ఇతర వస్తువులు లభించాయి. మృతుల గుర్తింపు ప్రక్రియ సాగుతుందని డీఐజీ వెల్లడించారు. వరుస ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేడర్ డైలమాలో పడింది. రోజురోజుకు పొంచి ఉన్న ముప్పుతో నిస్తేజం అలుముకుంది. ఒక పక్క వరుస ఎన్‌కౌంటర్లు తాజాగా జరుగుతున్న లొంగుబాట్లతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కాలం వెళ్తుదీస్తున్నారు. గడిచిన రెండు నెలల >>2

# ఐదేళ్లు నిండితే ఫస్ట్ క్లాస్‌లో అడ్మిషన్

**ఈ యేడాది ఇదే అమలు చేస్తామని.. కేంద్రానికి స్పష్టం చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 5 సంవత్సరాలు పూర్తయిన వారిని 1వ తరగతిలో చేర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర విద్యాశాఖ 6 సంవత్సరాలు పూర్తయిన తరువాతనే 1వ తరగతిలో అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో.. ఇదే విధానాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని.. ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలంటూ రాష్ట్రాలకు కేంద్రం లేఖలు రాసింది. అయితే రాష్ట్రంలో గత ఏడాది 2023-24 విద్యా సంవత్సరం వరకు కూడా 1వ తరగతిలో 5 సంవత్సరాలు నిండిన వారిని చేర్చుకునే వారు. అలాగే ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. అయితే కేంద్రం మాత్రం 6 సంవత్సరాలు నిండిన వారినే 1వ తరగతిలో చేర్చుకోవాలని నిర్ణయించింది. ఇదే విధానాన్ని సీబీఎస్‌ఈ స్కూల్స్‌తోపాటు కేంద్రీయ విద్యాలయాల్లోనూ అమలు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అయితే రాష్ట్రాల నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని కోరుతూ కేంద్రం రాష్ట్రాలకు లేఖలు రాసింది. కొద్ది రోజుల క్రితం కేంద్రం నిర్వహించిన సమావేశంలో పాఠశాల విద్య ఉన్నతాధికారి హాజరయ్యారు. అక్కడ కూడా తాము ఈ ఏడాది 2024-25లో 5 సంవత్సరాలనే కొనసాగిస్తామని చెప్పినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు రాష్ట్రంలో 1వ తరగతిలో అడ్మిషన్ల కోసం 5 సంవత్సరాలా? లేకపోతే 6 సంవత్సరాలా? అనే సందిగ్ధత తొలగిపోయినట్టు అయింది. 2024-25 విద్యా సంవత్సరంలో 5 సంవత్సరాలు నిండిన వారిని 1వ తరగతిలో అడ్మిషన్లు తీసుకుంటారు. అయితే కేంద్రం 6 సంవత్సరాలుగా నిర్ణయించడానికి అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన పరిశోధనల ప్రకారం 6 సంవత్సరాలు నిండిన వారికి 1వ తరగతిలో అడ్మిషన్లు ఇస్తే ఉపయోగకరంగా >>2



మంగళవారం అల్లాదుర్గం సభలో మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న బిబి పాటిల్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు

# నట్టేట ముంచే పార్టీలను నమ్మకండి

>> పార్టీలు రెండు ఒక్కటే.. నమ్మితే నట్టేట ముంచుతారన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు కుటుంబ పాలన చేశారని అన్ని అప్పులు చేసి తిప్పలు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు జీవింతంతా సంపాదించుకున్న ఆస్తులపై కన్నేసిందని, మీ సంపందన మీ వారసులకు దక్కకుండా 55 శాతం పన్ను వేయబోతుందన్నారు. కాళేశ్వరం దోపిడిపై కాంగ్రెస్ పార్టీ మాట్లాడం లేదన్నారు. లిక్కర్‌స్కాంలో కేసిఆర్ బంధువులు అప్‌తో కాంగ్రెస్ పొత్తు ఉందన్నారన్నారు. గతంలో ఓటుకు నోటు కేసును బిఆర్ఎస్ తొక్కి పట్టిందన్నారు. ఇప్పుడు కాళేశ్వరం అవినీతిని కాంగ్రెస్ తొక్కి పడుతుందన్నారు. కాంగ్రెస్ 2 లక్షల రుణ మాఫి, వరికి 500 బొనస్ ఎమైయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్‌లను తీసేసి ముస్లీంలకు ఇచ్చిందన్నారు. రిజర్వేషన్లలో గిరిజనులను, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మోసం చేశారన్నారు. మాదిగ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగంపై కాంగ్రెస్ మొదటి నుండి చిన్నచూపేనన్నారు. రాజ్యాంగం నాకు మా పాలనకు ప్రవిత్ర గంథం లాటిందన్నారు. రాజ్యాంగంపై మాకున్న గౌరవాన్ని ఎవరు శంకిచాల్సిన అవసరం లేదన్నారు. మళ్లీ పాత రోజులను తెవాలని కాంగ్రెస్ కుట్ర పన్నుతుందన్నారు. కాంగ్రెస్ వారసత్వ ఓటు భ్యాంక్ రాజకీయాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఆర్ ఆర్ ట్యాక్స్‌పై చర్చ జరుగుతుందన్నారు. ఈట్యాక్స్‌పై ఆలోచించకుంటే దేశం ఆగమైతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోన తెలంగాణలోని అన్ని స్థానాలల్లోన బిజెపికి అవకాశం ఇవ్వాలని కొరారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబిసి జాతీయ చైర్మెన్ లక్ష్మన్, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థులు బిబి పాటిల్, రఘునందన్‌లతో పాటు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డిలతో తదితరులున్నారు.

# ఉదయం 9 నుంచే 'నిప్పుల కొలిమి'

>> తోడు వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుంది. గత రెండు రోజులుగా తీవ్రమైన వడగాల్పులు వీచాయి. మరో 5 రోజుల పాటు వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరన శాఖ ప్రకటించింది. పలు జిల్లాకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బుధ, గురువారాల్లో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, మహబూబాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని తెలిపింది. మే 3వ తేదీన నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశం కర్ భూపాలపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మహ బూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. మే 4వ తేదీన అదిలాబాద్, కుమురం భీం ఆషిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ తదితక జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. 5వ తేదీన అదిలాబాద్, కుమురం భీం ఆషిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, హనుమకొండ, సిద్దిపేట, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. వృద్దులు, చిన్న పిల్లలపై ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. ఉదయం 11 గంటల నుంచే సాయంత్రం 4.30 గంటల వరకు బయటకు రావద్దని హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో రావాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరించారు.

# 11 యేళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత ఎమ్మార్ కేసులో తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** 11ఏళ్ల సుదీర్ఘ విచారణ తార్వత ఎమ్మార్ కేసులో డిశ్చార్జి పిటీషన్‌పై సిబిఐ కోర్టు వెల్లడించింది. ఏపీ సిఎం జగన్ సన్నిహితుడు ఎన్.సునీల్‌రెడ్డి, కోనేరు ప్రదీప్, విజయరాఘవ, శ్రీకాంగ్ జోషిల డిశ్చార్జి పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎమ్మార్ ఎంజీఎఫ్, ఎమ్మార్ ప్రాపర్టీస్, ఎమ్మార్ హిల్స్.బౌల్డర్ హిల్స్ డిశ్చార్జి పిటీషన్లనూ తోసిపుచ్చింది. రిటైర్డ్ ఐఏఎస్ బీపీ ఆచార్యపై ఐపిసి 120(బి), 409 సెక్షన్లను తొలగించింది. బీపీ ఆచార్య అవినీతి నిరోధకచట్టం అభియోగాలను ఎదుర్కోవాల్సిందేనని సిబిఐ కోర్టు స్పష్టం చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ నేత కోనేరు రాజేంద్రప్రసాద్ మరణించడంతో విచారణను ముగించింది.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> వ్యవధిలో 90 మంది వరకు మావోయిస్టులు చనిపోయారు. ఛత్తీస్‌ఘడ్‌లో భద్రతా బలగాలపై పైచెయ్యి సాధించే మావోయిస్టుల పరిస్థితి ప్రస్తుతం అందుకు భిన్నంగా మారింది. మావోయిస్టులపై పైచెయ్యి సాధించేందుకు అక్కడ పోలీసు ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. డీఆర్జీ ఎస్‌టిఎఫ్ కోబ్రా బలగాలకు కఠినమైన శిక్షణతో పాటు శత్రువుతో ఎలా పోరాడాలి వారం నుంచి ఎలా తప్పించుకోవాలని మెలకువలతో పాటు నిఘా పెంచడం, కొరియర్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి వాటితో నైపుణ్యం సాధించారు. అందుకే మావోయిస్టులపై భద్రతా బలగాలు పైచెయ్యి సాధిస్తున్నాయి.

**రాజు లొంగుబాటును ఖండిస్తున్నాం: సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగా**

సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు కిష్టారం ఏరియా కమిటీ కార్యదర్శి రాజు ఆలియాస్ అతని భార్య కమల లొంగిపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సౌత్ బస్తర్ డివిజన్ కార్యదర్శి గంగా పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. గత పదిహేడు సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్న రాజు ఉద్యమంలో పట్ల అంకిత భావంతో పనిచెయ్యలేదని అన్నారు. ఏప్రిల్ మూడవ ఉద్యమాన్ని విడారని వీళ్ల పార్టీకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పారిపోయారని తెలిపారు. రాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు మావోయిస్టు రహస్యాలను రాబట్టారని, ఈక్రమంలో రెండు మావోయిస్టుల డంప్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:30/04/24

| DAY - SINGAM SERIES Dr No:237 | DAY - KUIL SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.100000/- 216952 | 1st Prize Rs.100000/- 197813 |
| 2nd Prize Rs.7000/- 61898 | 2nd Prize Rs.7000/- 78792 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15667 40104 59572 75129 75856 | 35284 56976 58815 59160 59586 |
| 77802 77853 79048 89088 96996 | 60118 63864 69473 89485 97517 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1431 2716 2944 3469 4151 4788 5391 | 2669 3422 5117 6056 6834 6853 7633 |
| 7288 8668 9446 | 8225 8344 8789 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1472 1985 3822 4657 6496 7423 7493 | 1775 1901 2613 3640 5571 7240 7499 |
| 8645 9574 9959 | 8204 8546 9334 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0324 1510 2885 3744 5163 7062 9141 | 0044 1142 2320 3424 5167 6830 9184 |
| 0375 1564 3012 3762 5253 7158 9280 | 0071 1252 2479 3482 5532 6941 9289 |
| 0451 1614 3027 3784 5268 7276 9290 | 0097 1268 2498 3491 5641 7190 9331 |
| 0569 1882 3051 3925 5359 7608 9369 | 0205 1324 2512 3528 5706 7364 9459 |
| 0620 1920 3106 3963 5383 7685 9597 | 0279 1377 2766 3532 5836 7370 9680 |
| 0708 1968 3170 3972 5616 7982 9714 | 0325 1482 2792 3625 5893 7471 9845 |
| 0728 1980 3362 4001 5662 8109 9734 | 0341 1502 2868 3761 6015 7516 9913 |
| 0813 2048 3436 4058 5883 8114 9795 | 0412 1515 2896 4121 6094 7545 9967 |
| 0847 2155 3437 4114 6185 8141 9945 | 0506 1604 2968 4173 6280 7728 9984 |
| 0991 2200 3482 4599 6366 8404 9953 | 0582 1651 3112 4301 6304 7975 9998 |
| 1023 2250 3507 4656 6410 8406 | 0634 1677 3161 4327 6484 8163 |
| 1132 2256 3551 4789 6619 8472 | 0751 1916 3200 4680 6549 8722 |
| 1133 2265 3635 4894 6782 8659 | 0826 2001 3206 4692 6697 9115 |
| 1140 2364 3640 4949 6937 8755 | 0974 2009 3376 4708 6808 9124 |
| 1438 2548 3686 4959 6949 8836 | 1039 2290 3392 5068 6810 9177 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:30/04/24

| DAY - ROSA SERIES Dr No:237 | DAY - DEAR SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.100000/- 471594 | 1st Prize Rs.100000/- 985409 |
| 2nd Prize Rs.7000/- 26527 | 2nd Prize Rs.7000/- 17595 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01475 16184 17654 22774 24784 | 01087 02125 06887 09574 18852 |
| 25440 29048 35991 46994 49473 | 49812 56175 64260 73955 74928 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2314 2645 2695 3655 4164 6426 7768 | 0846 2477 3517 3600 4773 5372 7157 |
| 8774 8941 9380 | 8393 8780 9024 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0905 1420 2226 3793 6627 7058 7177 | 0058 1216 2108 3714 4772 4880 5599 |
| 8082 8194 8950 | 7479 8742 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0104 1915 2942 4187 5659 7692 9142 | 0113 1470 3126 4425 6080 7534 8931 |
| 0257 1918 2999 4278 5973 7798 9390 | 0148 1607 3136 4640 6216 7656 9115 |
| 0541 2136 3182 4444 6206 7851 9446 | 0505 1653 3139 4664 6249 7692 9191 |
| 0688 2192 3297 4658 6335 7990 9496 | 0604 1822 3632 4854 6301 7716 9291 |
| 0877 2272 3399 4805 6403 8032 9541 | 0637 1880 3674 5017 6620 7798 9391 |
| 0898 2318 3533 4842 6477 8079 9558 | 0825 1911 3821 5109 6763 8007 9436 |
| 1094 2413 3552 5048 6493 8398 9648 | 0870 1996 3844 5322 6844 8034 9801 |
| 1174 2431 3560 5064 6592 8436 9817 | 0874 2013 3948 5328 6870 8111 9839 |
| 1194 2513 3610 5088 7103 8474 9933 | 0957 2033 4020 5363 7064 8270 9887 |
| 1195 2617 3640 5367 7209 8510 9991 | 0987 2306 4098 5596 7132 8302 9920 |
| 1206 2715 3872 5458 7356 8766 | 1026 2711 4118 5607 7146 8335 |
| 1250 2750 3882 5543 7420 8908 | 1101 2841 4203 5610 7285 8433 |
| 1510 2825 4077 5545 7430 9019 | 1122 2874 4301 5724 7299 8536 |
| 1563 2887 4112 5596 7490 9043 | 1351 2897 4331 5962 7319 8642 |
| 1866 2900 4122 5640 7618 9101 | 1395 3065 4333 5984 7517 8675 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:30/04/24

| DAY - THANGAM SERIES Dr No:237 | DAY - VAIRAM SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.100000/- 339136 | 1st Prize Rs.50000/- 193611 |
| 2nd Prize Rs.7000/- 84510 | 2nd Prize Rs.7000/- 35163 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05035 24257 25486 30273 35986 | 03599 29034 48909 49690 52634 |
| 57603 73018 76073 92663 98810 | 70256 70384 79068 89966 95431 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0831 1509 1733 2345 2370 3469 4757 | 1465 2100 2391 2894 3160 3297 5446 |
| 5069 6943 7128 | 6210 7314 7684 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0639 2062 2768 2935 3365 3602 3760 | 0386 0498 1999 2305 2799 3033 5647 |
| 4377 5012 6323 | 5763 7732 8132 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0402 1599 2762 4239 6308 7606 8598 | 0013 1479 2960 4689 6811 8121 9055 |
| 0404 1617 2771 4319 6569 7663 8762 | 0014 1585 3042 4943 6908 8135 9082 |
| 0489 1666 2805 4460 6591 7686 8823 | 0222 1666 3093 5019 7063 8256 9128 |
| 0621 1700 2812 4471 6659 7785 8961 | 0623 1668 3205 5268 7072 8402 9257 |
| 0670 1723 3191 4581 6704 7801 9139 | 0726 1728 3319 5343 7098 8549 9391 |
| 0734 1780 3355 4683 6716 7979 9231 | 0731 1751 3553 5349 7114 8631 9401 |
| 0941 1813 3596 4906 6739 7991 9254 | 0734 1942 3670 5891 7120 8644 9610 |
| 1260 1998 3666 5109 6809 8044 9268 | 0773 1952 3934 5964 7281 8706 9617 |
| 1292 2089 3861 5121 6918 8153 9369 | 0776 2362 4103 5981 7421 8713 9640 |
| 1326 2099 3966 5281 6956 8192 9384 | 0800 2406 4251 6032 7597 8731 9657 |
| 1410 2101 3996 5439 6994 8480 | 0870 2489 4381 6142 7629 8822 |
| 1446 2403 4017 5772 7010 8500 | 0970 2681 4420 6248 7655 8837 |
| 1449 2417 4019 6076 7089 8507 | 1079 2793 4423 6418 7856 8873 |
| 1516 2537 4083 6241 7176 8518 | 1230 2842 4497 6477 7911 8923 |
| 1563 2570 4202 6242 7320 8537 | 1457 2857 4624 6571 8031 8932 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:30/04/24

| DAY - NALLANERAM SERIES Dr No:237 | DAY - MANI SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.50000/- 429121 | 1st Prize Rs.50000/- 971720 |
| 2nd Prize Rs.7000/- 25207 | 2nd Prize Rs.7000/- 76272 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08215 12917 21003 35759 59374 | 01456 02806 03371 07599 19940 |
| 73308 73520 86400 89585 89691 | 22746 31304 52665 60896 83920 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0163 0541 2820 3043 5993 7061 7070 | 0189 1674 3213 6541 6723 7110 8102 |
| 8222 8500 8588 | 8897 9026 9054 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1099 1488 3316 3749 4920 5094 6673 | 1394 2012 2289 5533 5918 6316 8555 |
| 7661 7714 9988 | 8600 9302 9718 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0123 1544 2865 4731 6374 7752 9091 | 0072 2121 3611 4929 6451 7631 9092 |
| 0155 1596 3000 4732 6474 7781 9092 | 0293 2257 3631 4957 6468 7637 9217 |
| 0326 1608 3253 4761 6497 7876 9155 | 0358 2281 3671 4994 6509 7696 9231 |
| 0349 1658 3332 4775 6740 7887 9235 | 0448 2343 3812 5073 6513 7860 9261 |
| 0386 1659 3455 4791 6926 7941 9423 | 0603 2536 3903 5232 6529 8047 9305 |
| 0422 1665 3563 4820 7001 7951 9501 | 0804 2596 4229 5283 6565 8049 9378 |
| 0725 1675 3825 4827 7014 8069 9510 | 0858 2661 4454 5309 6573 8066 9552 |
| 0730 1688 3956 5005 7098 8091 9526 | 1439 2682 4519 5572 6618 8140 9824 |
| 0786 1838 3969 5254 7167 8465 9588 | 1448 2804 4633 5611 6706 8198 9839 |
| 0877 2244 4422 5264 7195 8539 9824 | 1482 2890 4640 5642 6805 8263 9844 |
| 0996 2585 4434 5442 7205 8670 | 1501 3009 4659 5694 6848 8379 |
| 1107 2629 4487 5804 7371 8694 | 1578 3045 4668 5943 6932 8402 |
| 1188 2710 4586 6186 7423 8732 | 1634 3117 4669 6042 7285 8479 |
| 1303 2771 4611 6192 7692 8804 | 1744 3458 4712 6066 7484 8559 |
| 1475 2815 4704 6292 7734 8914 | 1884 3472 4832 6175 7550 8581 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:30/04/24

| DAY - KUMARAN SERIES Dr No:237 | DAY - VISHNU SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.50000/- 829623 | 1st Prize Rs.50000/- 137506 |
| 2nd Prize Rs.7000/- 62507 | 2nd Prize Rs.7000/- 57238 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07322 07620 09527 19011 29574 | 02309 11600 26907 31518 44566 |
| 32531 33796 41096 90364 97278 | 45803 46310 59425 79011 88171 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0246 0752 2926 2968 3809 6389 7285 | 0631 0765 1267 2057 2690 2964 4003 |
| 7623 7735 7753 | 6617 6764 7109 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0796 1733 3323 3352 4018 5682 6596 | 1991 2018 3278 3523 3887 4456 5180 |
| 6959 7607 9743 | 6896 6941 7813 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0177 1961 3057 4573 5687 7557 9177 | 0097 1502 3247 4618 5543 6534 8519 |
| 0360 2008 3062 4805 5728 7705 9321 | 0101 1709 3649 4769 5596 6614 8572 |
| 0374 2127 3385 4842 5753 7822 9653 | 0205 1878 3722 4827 5769 6828 8659 |
| 0510 2224 3401 4860 5825 7834 9759 | 0230 1894 3775 4902 5801 6911 8823 |
| 0699 2228 3435 4938 5888 7866 9870 | 0282 2075 3881 4974 5948 6963 8970 |
| 0700 2282 3734 4961 5984 8001 9871 | 0322 2382 4040 5030 5961 7147 9172 |
| 0785 2568 3812 5025 5997 8118 9880 | 0373 2442 4210 5034 6039 7419 9273 |
| 1166 2635 3957 5082 6073 8301 9900 | 0547 2542 4211 5059 6104 7444 9285 |
| 1310 2651 4132 5236 6128 8464 9977 | 0585 2702 4223 5084 6144 7588 9927 |
| 1311 2750 4163 5246 6154 8563 9991 | 0702 2774 4227 5097 6180 7698 9985 |
| 1352 2839 4185 5365 6369 8611 | 0719 2991 4269 5187 6296 7953 |
| 1622 2871 4362 5468 6444 8743 | 0844 3023 4292 5238 6351 7981 |
| 1628 2901 4367 5527 6641 8801 | 0857 3101 4384 5284 6376 8006 |
| 1767 2947 4419 5669 7193 9042 | 1069 3131 4474 5304 6399 8036 |
| 1887 2981 4570 5680 7437 9130 | 1094 3209 4608 5317 6437 8499 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:30/04/24

| SWARNALAXMI SERIES Dr No:237 | DAY - LION SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.50000/- 761932 | 1st Prize Rs.50000/- 836631 |
| 2nd Prize Rs.7000/- 48668 | 2nd Prize Rs.7000/- 69842 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15277 26219 26934 48410 59630 | 14592 25947 47588 58157 69430 |
| 61240 72507 83369 83915 94757 | 71541 82546 93244 93619 93818 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0915 4255 5227 6286 6343 6700 8391 | 1940 3080 3946 4035 5381 6621 7031 |
| 8554 9053 9092 | 8443 8703 8734 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0220 2658 3058 3490 3556 6071 6262 | 1380 1442 1499 2969 4693 7491 7524 |
| 6566 6662 8559 | 9088 9214 9749 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1531 4006 5438 6605 7702 9079 | 0047 3315 4694 5644 7178 8268 9087 |
| 0241 1968 4138 5542 6619 7893 9282 | 0212 3373 4733 5673 7197 8345 9125 |
| 0365 2036 4283 5554 6654 7916 9418 | 0711 3379 4764 5752 7218 8347 9206 |
| 0384 2133 4367 5646 6815 7927 9461 | 0767 3471 4771 6078 7267 8481 9308 |
| 0540 2377 4385 5792 6889 7985 9463 | 0819 3481 4963 6277 7277 8633 9661 |
| 0626 2618 4402 5827 7027 8311 9628 | 0821 3529 4985 6411 7357 8648 9783 |
| 0633 2663 4507 5966 7055 8474 9930 | 1310 3837 5005 6468 7653 8655 9845 |
| 0831 2691 4668 6007 7124 8477 9943 | 1409 3842 5027 6482 7724 8668 9950 |
| 0886 2744 4850 6165 7139 8575 9953 | 1449 4115 5148 6568 7826 8751 9987 |
| 0965 2970 4875 6311 7185 8670 9955 | 2037 4193 5283 6644 7837 8778 9992 |
| 1134 3041 4906 6351 7257 8816 | 2082 4272 5371 6729 7940 8955 |
| 1172 3144 5008 6446 7275 8884 | 2202 4276 5454 6764 8183 8958 |
| 1177 3578 5058 6487 7405 8890 | 2340 4492 5493 6775 8211 8967 |
| 1227 3818 5271 6497 7446 8895 | 2968 4514 5551 7093 8230 8987 |
| 1430 3839 5404 6527 7453 8989 | 3051 4551 5607 7118 8239 9005 |

# తెలంగాణకు ఇచ్చింది 'గాడిద గుడ్డు'

>> గుర్తై 2023 నవంబర్-డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఆ సెమీ ఫైనల్‌లోనే చంద్రశేఖర్‌రావును ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారని, మా హుజురాబాద్ యువ కిషోరం ఒడితల ప్రణవ్‌బాబుకు 54వేల పైచిలుకు ఓట్లను ఆశీర్వదించారని, హుజురాబాద్ ప్రజలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికలు, ఫైనల్స్ పోటీలో బిజెపిని, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు బొందపెట్టడానికి ఎదురుచూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోస్యం చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపూట రైల్ కోచ్ ఫ్యాక్టరి, ఐఐఎం, ఐఐటి లాంటి విద్య సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వవల్సి ఉండే.. మోది నిరంకుశ పాలనకు తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, రేవంత్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. 1200మంది తెలంగాణ బిడ్డలు రాష్ట్ర సాధన పోరులో అమరులైతే.. తెలంగాణ తల్లిని పార్లమెంట్‌లో బిజెపి ప్రభుత్వం అవమానపర్చినప్పుడు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఏమి చేసారని రేవంత్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కేంద్రంలో 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి, నిజామాబాద్‌లోని గుండు, కరీంనగర్‌లోని అరగుండు, తెలంగాణకు ఏం సాధించి తీసుకువచ్చారు. ఈ ఇద్దరు అసమర్థ నేతల వల్ల ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని రేవంత్‌రెడ్డి ఎద్దేవ చేసారు. నిజామాబాద్ గుండు, కరీంనగర్ అరగుండు అభివృద్ధికి వీరిద్దరు ఆమడదూరమని అన్నారు. ఇలాంటి గుండుగాళ్లకు మనమేందుకు ఓటు వెయ్యాలని రేవంత్‌రెడ్డి ప్రజలను సూటిగా ప్రశ్నించారు. దేవున్ని మనమందరం ఇష్టపడుతాం.. దేవుడు గుడిలో ఉండాలి.. దేవుడిపై భక్తి మన గుండెల్లో ఉండాలి.. అలాంటిది.. బిజెపి నేతలు హిందూత్వాన్ని ఓట్ల కోసం వాడుకుంటున్నారని, చిల్లర పైసలు అడుక్కున్నట్లు, దేవుడి ఫోటోలు చూపించి ఓట్లు అడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. అయోద్యలో రాముని విగ్రహా ప్రతిష్ట జరగకముందే అక్షితలు తీసుకువచ్చి గడపగడపకు పంచుతూ, ఓట్ల కోసం దేవుడిని అవమానించడం కాదా..? ఇది అరిష్టం కాదా..? అంటూ రేవంత్‌రెడ్డి వాపోయారు. అంబేద్కర్ రాజ్యాంగం పుణ్యామా అని, ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీలకు విద్యరంగంలో, ఉద్యోగరంగంలో రాజకీయంగా అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేసారు. బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో 30లక్షల ఉద్యోగాలు భర్తీ చేయక పక్కానపెట్టారు. అదే మోడి ఇయ్యాల్నో, రేపో.. తెలంగాణ గడ్డపై అడుగు పెట్టబోతున్నారని, రిజర్వేషన్లను రద్దు చేసే హక్కు ఎవరిచ్చారని రేవంత్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిసే, బిజెపి నరేంద్రమోడి ప్రభుత్వం కావాలా..? అంబేద్కర్ రిజర్వేషన్లను, ఆయన ఆశయాలను నేరవేర్చడానికి, రిజర్వేషన్లు కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ కావాలా...? ప్రజలు మీరే నిర్ణయం తీసుకోండి, రాష్ట్రంలో గత ప్రభుత్వం కేసిఆర్ నన్ను అనేక ఇబ్బందులకు గురిచేసాడు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, శాసనసభ్యుడు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారయణ, ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, దొంత రమేష్, సిపిఐ నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఎం నాయకులు మిల్కూరి వాసుదేవారెడ్డి, మర్రి వెంకటస్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్యప్రసన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నలతో పాటు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సుమారు 60వేల మందికి పైగా ప్రజలు ఈ సభకు హజరైయ్యారు.

# నేడు రాష్ట్రానికి అమిత్ షా

>> చేరుకుంటారు. అక్కడ రాత్రి 9.15గంటల నుంచి 10.15ల వరకు చేవెళ్ల, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్‌లకు చెందిన ముఖ్యనేతలతో సమావేశం అవుతారు. ఈ మూడు నియోజకవర్గాలలో నెలకొన్న తాజా పరిస్థితులు, ప్రచార సరళి ఆరా, తీసి వారికి దిశానిర్దేశనం చేయనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కలవడంతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి మోడి పదేళ్లలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సాహసోపేతమైన నిర్ణయాలు, తెలంగాణకు చేసిన సహాయాన్ని వివరించడంతో పాటు కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించేలా పార్టీ నేతలకు మార్గదర్శనం చేయనున్నారు. సమావేశం ముగిసిన తరువాత బేగంపేటలోని ఐటిసి కాకతీయకు 10.30గంటలకు చేరుకుని రాత్రికి అక్కడే బసచేయనున్నారు. అదేవిధంగా మే 5వ తేదిన నిజామబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం భాగంగా అమిత్ షా మూడు నియోజకవర్గాలలో పర్యటించనున్నారు.



జమ్మూలోని రాంబస్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం వల్ల మంగళవారం జమ్మూ-శ్రీనగర్ జాయతీయ రహదారిని మూసివేదయంతో బస్టాండ్‌లోనే ఉండిపోయిన ప్రయాణికులు

# కాంగ్రెస్‌వి '420' వాగ్దానాలు

>> ప్రాంతాలకు పరిపాలన చేరువ కావాలని, గిరిజన బిడ్డలకు న్యాయం జరగాలని, పరిపాలన అందాలని ఈ జిల్లాను ఏర్పాటు చేసుకున్నాం. చర్ల, వాజేడు, దుమ్ముగూడెం మండలాల వారు ఖమ్మం వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి క్లియర్‌గా చెప్తున్నారు కొత్తగూడెం జిల్లాను తీసేస్తానని చెప్తున్నారు. కొత్తగూడెం జిల్లా ఉండాలా, తీసేయాలా అని ప్రజలను అడిగారు. మీ అందరికీ లాభం జరగాలంటే ఖచ్చితంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నామా, కవిత గెలవాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చురుకు పెట్టాలి. అరచేతిలో వైకుంఠం చూపించి అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను దారుణంగా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయే. 420 వాగ్దానాలు చేశారు. కేసీఆర్ కేవలం రూ.10 వేలు రైతుబంధు ఇస్తున్నారు, మేం రూ.15 వేలు ఇస్తామని చెప్పారు కానీ అందరికీ రైతుబంధు ఇచ్చారా అని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మీ కింద రూ.లక్షతో పాటు తులం బంగారం కూడా ఇస్తామన్నారు ఎవరికైనా తులం బంగారం వచ్చిందా అని అడిగారు. ఈరోజు మహిళలకు ప్రతీ ఒక్కరికీ కూడా రూ.2500 ఇస్తామని అన్నారు ఎవరికైనా వచ్చిందా అన్నారు. కేసీఆర్ కేవలం రూ.లక్ష రుణమాఫీ చేశారు, మీ అందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా రుణమాఫీ జరిగిందా అన్నారు. మరీ ఏమైంది కాంగ్రెస్ పాలనలో... ఏం చేశారు. మేం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలకు చట్టం చేసి చట్టబద్ధత కల్పించి మీ అందరికీ న్యాయం చేస్తామని ఆ నాడు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. ఆ నాడు 24 గంటలు రైతాంగానికి కరెంట్ వస్తుంది.. కానీ ఈ నాడు కరెంట్ కోతలు ఎందుకు పెడుతున్నారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రెప్పపాటు కూడా పోని కరెంట్ ఇప్పుడు ఎందుకు పోతుందన్నారు. పినపాక నియోజకవర్గంలోని చిన్న గిరిజన గూడెం దొంగతోపుకు కూడా నీళ్లను పంపించాం. ఇప్పుడు మిషన్ భగీరథ నీరు ఎందుకు సక్రమంగా రావడం లేదని అన్నారు. గిరిజన బిడ్డలకు త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని, బ్రహ్మాండంగా అందరికీ వ్యవసాయం జరగాలని, వారి పంటలు పండాలని, వాళ్లందరికీ కూడా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి త్రీఫేస్ ఇచ్చాం. రైతులు బాధపడుతున్నారు ఇలా కొత్తగూడెం జిల్లాలో టీఆర్ఎస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రంలోనే అతి ఎక్కువ పోడు పట్టాలు ఇచ్చింది మేమే అన్నారు. 1,55,000 ఎకరాలకు పోడు పట్టాలు అందించినాం. వెంటనే రైతుబంధు కూడా అందించాం. రైతుబీమా కూడా కల్పించాం. ఇయాలా గిరిజన రైతులకు రైతుబంధు, పోడు భూములకు రైతుబంధు వచ్చిందా అన్నారు. యుద్ధం చేద్దామా.. పోరాడుదామా.. మీరంతా సిద్దంగా ఉండాలని అన్నారు. గిరిజనులు, మైనార్టీలు, బీసీలు, ఎస్సీల కోసం 1100 గురుకులాలు పెట్టి వారి బ్రతుకులు బాగుపడాలని కృషి చేశాం. మంచి ఫలితాలు తెస్తున్నారు. ఓవర్సీస్ కింద రూ.20 లక్షల స్కాలర్‌షిప్పులు ఇచ్చాం. ఇప్పుడు ఓవర్సీస్ స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు.

జై తెలంగాణ.. జైజై తెలంగాణ.. కారు గుర్తుకే మన ఓటు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, పార్లమెంట్ అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదేళ్లు నిండితే ఫస్ట్ క్లాస్‌లో అడ్మిషన్

>> ఉంటుందని వారి పరిశోధనల్లో అదే తేలడంతో.. అంతర్జాతీయ స్థాయిలో ఒకే ఫార్ములాను అమలు చేసినట్టు ఉంటుందని కేంద్రం నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే దక్షిణాది రాష్ట్రాలు దీనిని కేంద్రం నిర్వహించిన సమావేశంలో వ్యతిరేకించినట్టు తెలిసింది. దక్షిణాది రాష్ట్రాలన్నీ కూడా 5 సంవత్సరాలకే 1వ తరగతిలో అడ్మిషన్లను తీసుకోవాలని భావిస్తున్నట్టు సమావేశంలో చెప్పినట్టుగా తెలుస్తోంది. ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరంలో 5 సంవత్సరాలు నిండిన వారికి 1వ తరగతిలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
సప్తమి ఉ.5.46, అష్టమి తె.4.02,
శ్రవణం, రా.3.10
వర్జ్యం ఉ.7.59-9.31
దు.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వ్యాపార రంగాలలో అభి వృద్ధిని సాధిస్తారు. విదేశాలకు వెళ్లాలన్న ఆలోచన చేస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యలను అధిగమించగలుగుతారు. ఉద్యోగం పట్ల అంకిత భావంతో మెలుగుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడ తాయి. ఆర్థిక పరిస్థితి మామూలు ఉంటుంది.

**కర్కాటకం :**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా. అధిగమించగలుగుతారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో పురోగతిని సాధిస్తారు. మీలోని నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**తుల :** సామాజికంగా ఉన్నత స్థానంలోని వారితో పరిచయాలు ఏర్పడ తాయి. దైవ సందర్శనం చేస్తారు.

**వృశ్చికం:** వ్యాపారస్తులు రహస్య కార్యాచరణను రూపొందించు కుంటారు. పనిభారం పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. భాగస్వామితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు పరిష్కరించు కుంటారు.

**మకరం :** దూరప్రాంతం నుండి అనుకూలమైన సమాచారాన్ని అందుకుంటారు. ఒక అవకాశాన్ని వదులు కుంటారు.

**కుంభం :** ఆత్మీయ వర్గం పురోగతి బాగుంది. పొదుపు ప్రయత్నాలు ఆచరణలో కొంతవరకు అవుతుంది.

**మీనం :** ఉద్యోగస్తులకు బదిలీల సూచన. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బాలికలే టాప్

>> తెలిసిందే. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఈ ఏడాది కూడా బాలికలే టాప్‌లో నిలిచారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 03 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ ఫలితాలను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రావెంకటేశం ఎస్‌సీఈఆర్‌టీలో మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు, అడిషనల్ డైరక్టర్లు లింగయ్య, మల్లయ్య బట్టు, రమణకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఎస్‌సీ పరీక్షలకు 5,05,813 మంది పరీక్షలకు హాజరు కాగా వారిలో 4,94,207 మంది రెగ్యులర్ విద్యా ర్థులు కాగా.. 11,606 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. గత ఏడాది 4,91,862 మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని 19 కేంద్రాల్లో నిర్వహిచారు. రాష్ట్రంలో 91.32 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 11,469 పాఠశాలల నుంచి 5,05,813 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,94,207 మంది ఉండగా.. వారిలో 4,51,272 మంది పాసయ్యారని చెప్పారు. రెగ్యు లర్ విద్యార్థుల్లో బాలికలు 93.23 శాతం మంది.. బాలురు 89.42 శాతం మంది పాసైనట్టు తెలి పారు. ప్రైవేటు విద్యార్థులు 11606 మంది హాజరు కాగా వారిలో 5772 మంది ఉత్తీర్ణత సాధించారని.. వీరిలో బాలికలు 54.14 శాతం కాగా.. బాలురు 47.40 శాతం ఉన్నారని చెప్పారు. జూన్ 03 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఫెయిలైన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 3927 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని.. 6 స్కూల్స్‌లో జీరో పాస్ పర్సంటేజ్ వచ్చినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో మొదటి స్థానంలో నిలవగా.. సిద్ధిపేట జిల్లా 98.65 శాతంతో రెండో స్థానంలో ఉంది. వికారాబాద్ జిల్లా 65.10 శాతంతో చివరి స్థానంలో ఉంది. పరీక్షల్లో ఫెయిలైనంత మాత్రానా జీవితంలో ఓడిపోయినట్టు కాదని.. విద్యార్థులు అధైర్యపడొద్దని బుర్రా వెంకటేశం సూచించారు. విద్యార్థులకు మరో అవకాశం ఉంటుందని.. ఫెయిలైన వారు తిరిగి కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

# 34 మంది నేర చరితులే

## పార్లమెంటు అభ్యర్థులపై 'ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్' వెల్లడి

### బిజెపి అభ్యర్థి ఈటలపై అత్యధికంగా 54 కేసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో 34 మంది నేరచరిత్ర కలిగివున్నారు. ఇందులో బిజెపి మల్కా జిగిరి అభ్యర్థి ఈటలపై అత్యధికంగా 54 కేసులు, ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 50 కేసులు, అదే నియోజికవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుపై 47 కేసులు, కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌పై 42 కేసులు వున్నాయి. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం. పద్మనాభ రెడ్డి ఈ మేరకు మం గళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో పోటీచేస్తున్న వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 12 మం ది, బిజెపి నుంచి 12 మంది, బిఆర్ఎస్ నుంచి తొమ్మిది మంది, మజ్లిస్ నుంచి ఒకరిపై కేసులున్నాయ ని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీచేస్తున్న వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిలో ఏడుగురు పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా నలుగురు డిగ్రీ చదివగా, ఆరుగురు అండర్ గ్రాడ్యుయేట్లని, బిజెపి నుంచి 11 మంది పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా నలుగురు డిగ్రీ చదివారని, ఇద్దరు అండర్ గ్రాడ్యుయేట్లని, బిఆర్ఎస్ నుంచి ఐదుగురు పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా నలుగురు డిగ్రీ చదివారని, ఎనిమిది మంది అండర్ గ్రాడ్యు యేట్లని, మజ్లిస్ నుంచి పోటీచేస్తున్న ఒక అభ్యర్థి పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారని పద్మనాభ రెడ్డి తెలిపారు. పార్టీల వారిగా కాంగ్రెస్ నుంచి పది కోట్ల రూపాయ లకు పైబడి ఆస్తులు కలిగిన వారు 11 మంది వుండగా బిజెపి నుంచి 12 మంది, బిఆర్ఎస్ నుంచి 10 మంది, మజ్లిస్ నుంచి ఒకరు వున్నారని ఆయన వెల్లడించారు. పార్టీల వారిగా కాంగ్రెస్ నుంచి ముగ్గురు మహిళలు, బిజెపి నుంచి ఇద్దరు, బిఆర్ఎస్ నుంచి ఇద్దరు పోటీచేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వారిలో ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 50 కేసులు, మెదక్ అభ్యర్థి నీలం మధుపై 14 కేసులు, నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డిపై 11 కేసులు, సికిం ద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్‌పై ఏడు కేసులు, నాగర్‌కర్నూలు అభ్యర్థి డాక్టర్ మల్లు రవిపై ఐదు, హైదరాబాద్ అభ్యర్థి వలీయుల్లా సమీర్‌పై నాలుగు, భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి మూడు, మహబూబ్‌నగర్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిపై మూడు, చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి, జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కార్, మ హబూబాబాద్ అభ్యర్థి లక్ష్మీ నారాయణ నాయక్‌లపై ఒక్కో కేసు వుంది. బిజెపి నుంచి పోటీ చేస్తున్న వారిలో మల్కాజిగిరి అభ్యర్థి ఈటెల రాజేందర్‌పై 54 కేసులు వుండగా కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌పై 42 కేసులు, మెదక్ అభ్యర్థి రఘునందన్ రావుపై 29 కేసులు, నిజామాబాద్ అభ్యర్థి అర్వింద్‌పై 22 కేసులు, జహీరా బాద్ అభ్యర్థి బిబి పాటిల్‌పై 19 కేసులు, వరంగల్ , నల్లగొండ అభ్యర్థులు ఆరూరి రమేష్, సైదారెడ్డిలపై ఆరేసి కేసులు, భువనగిరి, ఆదిలాబాద్ అభ్యర్థులు బూర నర్సయ్య గౌడ్, గడ్డం నగేష్‌లపై ఒక్కో కేసు వున్నాయి. ఇక బిఆర్ఎస్ నుంచి పోటీచేస్తున్న వారిలో ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సక్కుపై 47 కేసులు, జహీరాబాద్ అ భ్యర్థి గాలి అనిల్ కుమార్‌పై ఆరు, నాగర్‌కర్నూల్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ఐదు. సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌పై మూడు, నల్లగొండ, మహబూబా బాద్, ఖమ్మం అభ్యర్థులు కృష్ణా రెడ్డి, మాలోత్ కవిత, నామా నాగేశ్వరరావులపై రెండేసి కేసులు, మెదక్, మల్కాజిగిరి అభ్యర్థులు వెంకట్రామిరెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిల పై ఒక్కో కేసు వుంది. మజ్లిస్ పార్టీ హైదరాబాద్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసిపై ఐదు కేసులున్నాయి.

# సిలిండర్ల లారీని ఢీకొన్న కారు: ఐదుగురు మృతి



**కన్నూరు(కేరళ), ఏప్రిల్ 30:** కేరళలోని కన్నూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్ర మాదంలో తొమ్మిదేళ్ల చిన్నారితోపాటు ఐదుగురు వ్యక్తులు చనిపోయారు. ముందురోజు అర్థరాత్రి జరిగిన ఈ కారుప్రమాదంలో గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న లారీ, కారు పరస్పరం ఢీకొ న్నాయి. ఈ ప్రమాదంలో మృతులు కోజికోడ్ నుంచి కాసర్‌గాడ్‌కు వెళుతు న్నారు. కోజికోడ్‌లో తమ కుమారుడిని ఒక హాస్టల్‌లో చేర్పించి తిరిగి వస్తుండగా ఈప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు నేషనల్ పర్మిట్ ఉన్న లారీని ఓవర్‌టేక్‌చేయబోయి ఈ ప్రమాదానికి గురయిందన్నారు. కారు లారీని ఢీకొట్టి రోడ్డు ఆవలివైపుట్రాక్‌లోకి వెళ్లిపోయింది. దీనితో మరో లారీని ఢీకొట్టింది. నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. తొమ్మిదేళ్ల చిన్నారికి తీవ్రగాయాలు కావడంతో పరియారమ్ వైద్యకళాశాలలో చేర్పించారు. లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఐదుగురి మృతదేహాలను వైద్యకళాశాల మార్చురీలోనే ఉంచారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

# సిసోడియాకు బెయిల్ తిరస్కృతి

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో 14 నెలలుగా తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు (సిబిఐ ప్రత్యేక కోర్టు)లో మరోసారి నిరాశ ఎదురయ్యింది.

సిసోడియాకు బెయిల్ ఇచ్చేందుకు సిబి ఐ ప్రత్యేక కోర్టు నిరా కరించింది. సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మంగళవారంనాడు ఈ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిసోడియాకు బెయిల్ ఇవ్వరాదని ఈ డీ తరపు న్యాయవాదులు వాదించగా, డిఫెన్స్ న్యాయవాదులు దీనిని ఖండించారు. లిక్కర్ స్కాం కేసు విచారణ కీలక దశలో వుందని, ఈ తరుణంలో సిసోడియాకు బెయిల్ ఇవ్వడం మంచిది కాదని ఈడీ తరపు న్యాయ వాదులు కోర్టుకు విన్నవించారు. ఈడీ వాదనలను పరిగణలోకి తీసుకున్న సిబిఐ ప్రత్యేక కోర్టు సిసోడియాకు బె యిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. 2022 ఫిబ్రవరి 26వ తేదీన సిసోడియాను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే.

అనంతరం ఆయనను సిబిఐ కూడా అరెస్టు చేయగా అప్పటి నుంచి ఆయన తీహాడ్ జైల్లోనే వుండడం విదితమే. గత ఏడాది సిసోడియా దాఖలు చేసుకున్న రెగ్యులర్ బెయిల్‌ను ట్రయల్ కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టు డిస్మిస్ చేయగా, సుప్రీం కోర్టులోనూ ఆయనకు నిరాశ తప్పలేదు. తాజాగా రెండవ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను కూడా సిబిఐ ప్రత్యేక కోర్టు డిస్మిస్ చేయడం గమనార్హం.

# బిజెపి నోటీసులకు భయపడేది లేదు

## కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

## పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** బిజెపి నోటీసులకు భయపడేదిలేదు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తున్నదని రాష్ట్ర సాగునీటి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు చర్యలుగా ఆయన ఒక పత్రికా ప్రకటనలో అభివర్ణించారు. బజెపి దేశంలో ఓటమిభయంతో కాంగ్రెస్ నాయకులను పోలీసులు,ఈడి,సిబిఐలతో బెదిరించాలని చూస్తున్న దని అన్నారు. ఫేక్ వీడియోలు అంటూ నోటీసులు పంపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆ విడియోలకు సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. నోటీసులకు బిజెపి బెదిరింపులకు భయపడేదిలేదని కేంరదంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఆయన చెప్పారు. ఎన్నికల వేళ తెలంగాణలో పుట్టిన కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఫేక్ వీడియో హిందిబెల్ట్‌లో చాలా పెద్దఎత్తున వైరల్ అవుతుంది. ఈ వీడియోను ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల అస్త్రంగా మలుచుకొని బిజెపిపై విమర్శలు గుప్పిస్తున్నారు ఈ క్రమంలో సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై ప్రధానమంత్రి కూడా స్పందించారు. ఫేక్ వీడియో సృష్టించేవారిపై చర్యలు తీసుకుంటామని ఖరాఖండిగా తెలిపారు. అందులోభాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి సమన్లు జారీచేశారు. మే1న ఢిల్లీ పోలీసుల మందు హాజరు కావాలని కోరారు. ఈ వీడియోను తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్‌వేదికపైనుంచి తొలుత షేర్‌చేయబడింది. ఎడిట్ చేసిన వీడియోను సామాజికమాధ్యం వేదికపై విస్తృంగా ప్రచారం జరిగి బిజెపికి నష్టదాయకంగా మారింది.

# నకిలీ ఆక్సిటాక్సిన్ ఇంజక్షన్లు తయారీ, విక్రయదారుల అరెస్టు



నకిలీ ఆక్సి టాక్సిన్ ఇంజక్షన్లతో పట్టుబడిన నిందితులు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఆవులు, గేదెలలో అధికంగా పాల ఉత్పత్తి కోసం కొందరు డైరీ నిర్వాహకులు, ఇంకొందరు రైతులు చట్ట విరుద్దంగా వాడుతున్న నిషిద్ధ ఆక్సి టాక్సిన్ ఇంజక్షన్ల పేరిట మంగల్‌హాట్ ప్రాంతంలో నకిలీ ఇంజక్షన్లను తయారు చేస్తున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పెద్ద ఎత్తున నకిలీ ఆక్సిటాక్సిన్ ఇంజక్షన్లతో పాటు ముడి సరుకును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని సిక్‌చౌని ప్రాంతానికి చెందిన లాలా బాబు యాదవ్ అలియాస్ బంటి (35) అనే వ్యక్తి ఈ రాకె ట్‌కు సూత్రధారి అసిటిక్ యాసిడ్, పినోల్ ఐపిల మిశ్రమం, కొంతమేర నీటిని వాడి ఇతను నకిలీ ఆక్సిటాక్సిన్ ఇంజక్షన్లు తయారు చేస్తున్నాడు. అనంతరం ఈ నకిలీ ఇంజక్షన్లను గోషామహల్ హిందీనగర్‌కు చెందిన సురేష్ కుమార్ గుప్తా (70)కు అమ్మసాగాడు. సురేష్ కుమార్ గుప్తా ఈ నకిలీ ఇంజక్షన్లను తన వద్దకు వచ్చే డైరీ ని ర్వాహకులు, పశువులను సాకే కొందరు రైతులకు అమ్మేవాడు. కాగా ఈ రాకెట్‌లో మల్లేపల్లికి చెందిన ప్రభుత్వ దవాఖానా ఉద్యోగి అబ్దుల్ హాజీ సహాయకుడుగా వునా ్నడు. ఇలా ఈ ముఠా కొంతకాంగా నకిలీ ఆక్సిటాక్సిన్ ఇంజక్షన్ల ను మార్కెట్లో అడ్డగోలుగా విక్రయిస్తూ ఆవులు, గేదెల ప్రాణాలతో చలగాటం ఆడడడంతో పాటు వాటి నుంచి వచ్చిన పాలను తాగిన వారి ఆరోగ్యం చెడిపోయేలా చేయసాగింది. కాగా దీనిపై పక్కా స మాచారం అందుకున్న సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు మంగల్‌హాట్ పోలీసులు సోమవార ం దాడిచేసి ముగ్గురిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద వంద బాటిళ్ల నకిలీ ఆక్సిటాక్సిన్ ఇంజక్షన్లు (ఒక్కో దాంట్లో 200 ఎంఎల్ ద్రావకం వుంది) రెండు లీటర్ల అసిటిక్ బాటిల్, 12 బాటిళ్ల పినోల్ ఐపి ఇంజక్షన్లు, ఒక బకెట్, మరో మగ్గు, నకిలీ ఇంజక్షన్ల తయారీకి వాడే చిన్నపాటి డ్రంను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల్లో సురేష్ కుమార్ గుప్తాపై గతంలో ఇటువంటి కేసు నమోదయ్యి వుంది. తాజా కేసులో నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మంగల్‌హాట్ పోలీసులకు అప్పగించారు.

# జూన్ 3 నుంచి 13 వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## 16 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 91.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 03 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ప్రకటించారు. పరీక్ష ఫీజును విద్యార్థులు స్కూల్స్‌లో ఈ నెల 16 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12.30 వరకు నిర్వహిస్తారు.

**రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కి 15 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి**

ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మార్కుల తిరిగి లెక్కింపు(రీకౌంటింగ్) కోసం విద్యార్థులు రూ. 500 చెల్లించి 15 రోజుల్లోగా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తులను ఈ నెల 15 వరకు స్వీకరించనున్నారు. ఒక్కో సబ్జెక్టుకి రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. మే 15లోగా రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌ను ఫీజు చెల్లించాలి.

# నాలుగు ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత

## 3,927 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత

## 100 శాతం ఉత్తీర్ణతలో 1384 ప్రభుత్వ, జడ్‌పి స్కూళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జీరో ఫలితాలతోపాటు.. 100 శాతం ఫలితాలు సాధించిన స్కూల్స్ ఉన్నాయి. జీరో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలలు ఒక్కటీ కూడా లేకపోవడం విశేషం. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో జీరో ఫలితాలతోపాటు.. 100 శాతం ఫలితాలు కూడా వచ్చాయి. రాష్ట్రంలో జీరో ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మొత్తం 6 ఉండగా.. వాటిలో 4 ప్రైవేటు స్కూల్స్ ఉండగా.. రెండు ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. ఇక 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు రాష్ట్రంలో 3927 ఉన్నాయి.

వాటిలో ఎయిడెడ్ స్కూల్స్ 17, ఆశ్రమ పాఠశాలలు 81, బీసీ గురుకులాల్లో 142, కేజీబీవీల్లో 177, మోడల్ స్కూల్స్‌లో 60, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 24, మైనారిటీ గురుకులాల్లో 77, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 112, గిరిజన గురుకులాల్లో 39, ప్రైవేటు స్కూల్స్‌లో 1814, ప్రభుత్వ పాఠశాలలు 37, జిల్లా పరిషత్ పాఠశాలలు 1347 ఉన్నాయి.

**మీడియంల వారీగా ఉత్తీర్ణత**

మీడియం వారిగా చూస్తే తెలుగు - 80.71 శాతం, ఇంగ్లీష్ - 93.74 శాతం, ఉర్దూ - 81.50 శాతం, ఇతర మీడియాల వారు 88.47 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**సబ్జెక్టుల వారీగా..**

సబ్జెక్టుల వారీగా చూస్తే ఫస్ట్‌లాంగ్వేజ్ - 97.12 శాతం, సెకండ్ లాంగ్వేజ్ -99.87 శాతం, థర్డ్ లాంగ్వేజ్ - 98.30 శాతం, గణితం - 96.46 శాతం, జనరల్ సైన్స్- 96.60 శాతం, సోషల్ స్టడీస్ - 99.05 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని మోడీ, అమిత్‌షాలకు నోటీసులివ్వాలి

## బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడానికి బదులుగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాలకు ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలను ఇప్పటికే జైలులో పెట్టారని, కొత్తగా సీఎం రేవంత్‌రెడ్డిని జైలులో పెట్టేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోందని నారాయణ మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మగ్దూం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణతోపాటు నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నర్సింహ పాల్గొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా విజృంభించే వారిని ఏదోపద్ధతిలో ఇబ్బందికి గురిచేస్తూ వారిని ఇరికించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రత్యర్థులు లేకుండా బీజేపీ కొత్త పన్నాగం పన్నుతోందని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడాన్ని నారాయణ ఖండించారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలించేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా కేంద్ర పరిధిలో ఉండే ఢిల్లీ పోలీసులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారన్నారు. ఢిల్లీ పోలీసులతో సంబంధం లేకపోయినా వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే ఆస్తులను స్త్రీల మంగళసూత్రాలను స్వాధీనం చేసుకుంటారనే వ్యాఖ్యలతో మోడీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు. మంగళసూత్రానికి విలువ ఇవ్వని మోడీ మంగళసూత్రం గురించి మాట్లాడడమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంటుందని నారాయణ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరెస్టు చేస్తే మోడీ పతనం మొదలవు తుందన్నారు నారాయణ. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ఒక్క సీటు కూడా రాదన్నారు. రాష్ట్రంలో ప్రమాదకర బీజేపీ ఎదిగేందుకు టీఆర్ఎస్ కారణమని నారాయణ మండిపడ్డారు.

# ఎస్ఎస్‌సి-2024 ఫలితాల్లో శ్రీచైతన్య విజయదుంధుబి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్ఎస్‌సీ-2024 ఫలితాల్లో శ్రీచైనత్య స్కూల్స్ నుంచి 1402 మంది విద్యార్థులు 10-10 జీపీఏ సాధించి విజయఢంకా మోగించారని శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా 9.8 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 2803 మంది మరియు 9.5 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 5207 మంది 9.0 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 8216 మంది శ్రీచైతన్య స్కూల్స్ నుంచి ఉన్నారని తెలతిపారు. శ్రీచైతన్య స్కూల్ ఓవరాల్ జీపీఏ 10కి గాను 9.2 ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.2గా ఉన్నట్టు ఆమె చెప్పారు. 100 శాతం విద్యార్థులు పాసైన బ్రాంచీల సంఖ్య 84 అని మాథ్స్ మరియు సైన్స్ సబ్జెక్టుల్లో 17,913 మంది విద్యార్థులు ఏగ్రేడ్ సాధించారని ఆమె చెప్పారు. కాగా శ్రీచైతన్య సాధించిన 10-10 జీపీఏ 1402 విద్యార్థులు సంఖ్యకి మరే ఇతర విద్యా సంస్థ దరిదాపుల్లో కూడా లేదని చెప్పారు. గ్రేడ్ పాయింట్స్ అయినా మార్కులైన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రం ఏదైనా ఎల్లప్పుడూ శ్రీచైతన్యే నంబర్1 స్థానంలో నిలుస్తుందని శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ తెలిపారు.

ప్రతివిద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ రీసెర్చ్ ఓరియంటెడ్ మెథడాలజీ, సీ-ఐపీఎలన,





ఎంపిఎల్, ఐకాన్, సీ-బ్యాచ్, సివిల్స్, మెడికాన్సై, టెక్నో వంట పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్‌స, మైక్రో లెవల్ టీచింగ్ స ఇష్టం మరియు అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని సీమ తెలిపారు.

# అంగన్వాడీల విరమణ వయస్సు 65యేళ్లకు పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** అంగన్వాడీ కార్యకర్తల పట్ల తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లు, సహాయకులకు పదవీ విరమణ వయసును 65 ఏళ్లుగా నిర్ణయించింది. ఈ మేరకు సంబంధిత వివరాలు పంపాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది పుట్టిన తేదీని స్కూల్ బోనఫైడ్ సర్టిఫికెట్ లేదా ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టిసి) లేదా మార్క్స్ మెమో ప్రకారం గుర్తించాలని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అంగన్వాడీల వయస్సునకు సంబంధించిన వివరాలను తక్షణం పంపించాలని అధికారులను ఆదేశించారు. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ సిబ్బందికి ఆసరా పెన్షన్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

# 'ప్రైవేటు' ఫీజుల నియంత్రణకు చట్టం చేయాల్సి ఉంది

## ఎన్నికల కోడ్ ముగిశాక పరిశీలిస్తాం

## ప్రభుత్వ పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

## చిట్‌చాట్‌లో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు చట్టం చేయాల్సిన అవసరం ఉందని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. అయితే ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. కోడ్ ముగిసిన తరువాత ఫీజు నియంత్రణ చట్టంపై పరిశీలన చేస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు ఎక్కువగానే ఉంటున్నాయని అన్నారు. వచ్చే ఏడాది 2024-25 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించే ప్రయత్నం ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఎస్ఎస్‌సీ ఫలితాలను విడుదల చేసిన అనంతరం బుర్రా వెంకటేశం విలేకరులతో చిట్ చాట్‌గా మాట్లాడారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో టెట్ పరీక్షల నిర్వహణలో కొన్ని రోజుల పరీక్షల తేదిల్లో మార్పులు ఉంటాయని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు తగ్గట్టుగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉండేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫలితాల్లో ప్రైవేటు స్కూల్స్‌కి ధీటుగా ప్రభుత్వ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్‌లో నాలుగింటిలో ఎస్ఎస్‌సీ ఫలితాల్లో జీరో ఫలితాలు వచ్చాయని.. కానీ ఏ ఒక్క ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలలో కూడా జీరో ఫలితాలు రాలేదన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో ప్రతిధ్వనించిన నారాయణ స్కూళ్ల శంఖారావం





**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్ఎస్‌సీ-2024 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. ప్రతి ఏడుగురు విద్యార్థుల్లో ఒకరికి 10-10 జీపీఏఈతో 12.5 శాతం మంది విద్యార్థులు 10-10 జీపీఏ సాధించి రికార్డు సృష్టించినట్టు నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. అదేవిధంగా 10-10 జీపీఏ మరియు 9.8కి పైగా సాధించిన విద్యార్థులు 1707 మరియు 9.5 జీపీఏ ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 43 శాతం ఉండగా.. 9.0 జీపీఏ ఆపైన మార్కులు సాధించిన వారు 65 శాతం ఉన్నారని తెలిపారు. అన్ని సబ్జెక్టుల్లో 32,135 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ పాయింట్స్ సాధించారని తెలిపారు. మొత్తం 41,450 మంది విద్యార్థులు టాప్ గ్రేడ్స్ సాధించినట్టు పేర్కొన్నారు. ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.3 శాతంగా ఉందన్నారు. నారయణలో చదివిన ప్రతీ ఇద్యార్థికి సగటు 9.1 జీపీఏ సాధించినట్టు తెలిపారు. అదేవిధంగా 100 శృతం ఉత్తీర్ణత సాధించిన బ్రాంచీలు 65 శాతం ఉన్నట్టు తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్ తమ రోజు వారి సిలబస్‌లో భాగంగా బోధించడం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతభ కనబరుస్తున్నారని తెలిపారు. నారాయణ సీవో-స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో మరియు మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌లో బోధన చేయడం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్టు తెలిపారు. పరీక్షా సమయంలో ఆందళనకు గురయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురి అయి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్టయితే వారి కోసంప్రత్యే కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమని తెలిపారు. కాగా జేఈఈ మెయిన్2024 ఫలితాల్లో 1, 5, 6, 7, 8, 10, 12 వంటి 12 లోపు 7 ఆలిండియా ఓపెన్ కేటగిరీ ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో అగ్రభాగం విద్యార్థులు నారాయణ స్కూల్స్ విద్యార్థులేనని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతటి అనితరసాధ్యమైన విజయానికి కారణం అయిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాన్ని నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

**ఇండో స్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ అవెన్యూ, అంధేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, చాకలా, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

INDOSTAR

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతోసహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | అస్తి వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | హైదరాబాద్ SR నగర్ LNHYDLAP-09210018415 | పద్మ కోడె (రుణగ్రహీత) రవి కోడె (సహ-రుణగ్రహీత) | 17-ఏప్రిల్ 2024 | రూ.978310/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల పది మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, GHMC మైలార్‌దేవ్‌పల్లి గ్రామం పద్మశాలీపురం వద్ద ఉన్న Adm 100.00 చ.గజాలు లేదా సమానమైన 83.6 చ.మీ సర్వే నం.156/1లో, RCC 150 చ.అడుగుల నిర్మిత ప్రాంతంతో ఇ.నం.8-7-24 మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: ఉత్తరం: శ్రీ వెంకయ్యకు చెందిన ఇల్లు, దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు: ఇ.నం.8-7-25, పడమర: ఇ.నం.8-7-23 సత్యనారాయణకు చెందినది. |
| 2. | హైదరాబాద్ SR నగర్ LNHYD0HL-09200015358 | హేమలత M. (రుణగ్రహీత) అనిల్ కుమార్ ధార్మతీయ (సహ-రుణగ్రహీత) | 17-ఏప్రిల్ 2024 | రూ.1599857/- (రూపాయలు పదిహేను లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే) | తెలంగాణ-500004, GHMC క్రింద ఖైరతాబాద్, కొత్త CIB క్వార్టర్స్ వద్ద ఉన్న నివాసిత ఇంటి నం.6-1-373 యొక్క నిర్మాణ ఆస్తి మొత్తం అదంతా. దాని సరిహద్దులు ఈ క్రింది విధంగా: ఉత్తరం: రోడ్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: రోడ్ మరియు పడమర: పొరుగువారి ఇల్లు. |
| 3. | హైదరాబాద్ SR నగర్ LNHYDLAP-05220025010 | శ్రీనివాస్ అవుటోతు (రుణగ్రహీత) స్వప్న అవుటోతు (సహ-రుణగ్రహీత) | 17-ఏప్రిల్ 2024 | రూ.642609/- (రూపాయలు ఆరు లక్షల నలభై రెండు వేల ఆరు వందల తొమ్మిది మాత్రమే) | తెలంగాణ-502247, మెదక్ జిల్లా, చేగుంట మండలం, చందాయి పేట గ్రామం వద్ద ఉన్న నివాసిత ఇ.నం.3-32t యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: ఉత్తరం: నాగమణి, పురుషోత్తం యొక్క ఇల్లు, దక్షిణం: ఎల్లయ్య యొక్క బహిరంగ స్థలం, తూర్పు: రోడ్ మరియు పడమర: పురుషోత్తం, నాగమణి యొక్క బహిరంగ స్థలం. |
| 4. | బోడుప్పల్-LNBODLAP-05230032032 | నాగరాజు నల్లబెల్లి (రుణగ్రహీత) రాగిణి కావలి (సహ-రుణగ్రహీత) | 17-ఏప్రిల్ 2024 | రూ.855875/- (రూపాయలు ఎనిమది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు మాత్రమే) | తెలంగాణ, యాదాద్రి (భువనగిరి) జిల్లా, బొమ్మలరామారం మండలం, జలాల్‌పూర్ గ్రామం, ఇ.నం.6-24 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. దాని సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: పాండు యొక్క ఓపెన్ ప్లాట్, పడమర: నల్లా తిరుములమ్మ యొక్క ఇల్లు, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్ మరియు దక్షిణం: సారగల్లా యొక్క ఇల్లు. |

ప్రదేశం : హైదరాబాద్, బోడుప్పల్
తేది : 01.05.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

ఇతరుల తప్పులు కార్ల హెడ్‌లైట్ వంటివి. మీ తప్పుల కంటే కూడా అవి చాలా ఎక్కువగా తళతళమని మెరుస్తుంటాయి.

-హెచ్. కోచెన్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?


మానవ జాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమే కానీ, పోరాటం లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాలు దేశవ్యాప్తంగా ఎన్నో కోట్ల కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయి. మరెన్నో లక్షల కుటుంబాలు శిధిలమైపోతున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా నియంత్రించేందుకు ప్రయత్నాలు చేయడం లేదు. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంత కాలం దగా చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు వేదించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు, నేతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి, వారి బాగోగులను పట్టించుకొని మాట నిలబెట్టుకున్నవారు, ప్రజల ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారు. మద్యం విషయంలో ఆదాయం పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న మద్యం ప్రధానంగా చీప్ లిక్కర్‌ను పరిశీలిస్తే వైద్యరంగ నిపుణులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చీప్ లిక్కర్‌తో ఎందరో ప్రాణాలు పోతున్నాయి. మద్యం సరే, సారాను నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లో చూసినా ఈ నిషేధం ఏ మాత్రం అమలు అవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమో కానీ, సారా దొరకని గ్రామం లేదు. నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ సారా అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోలేకనే చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోకానీ, పొరుగునున్న రాష్ట్రాల్లో కానీ అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురవుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడిన వారిలో అధికశాతం మద్యంమత్తులో ఉన్నవారేనని పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటన్నింటిని విస్మరించి ప్రజాక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటున్న నేతలే మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాదికి దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకుపైగా వస్తుందని అంచనా వేస్తున్నారు. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసం పెంచిపోషిస్తున్న పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటి కంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింప చేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. పొగ తాగేవారే కాదు వారు తాగి వదిలిన పొగను పీల్చి చుట్టుపక్కల ఉన్న వారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడి సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీ అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగతాగడం ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్న మాట వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిపుత్రులకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దేశంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు. అందుకే అది ఆచరణ కావడం లేదు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అక్రమ నిర్మాణాలను ఆపాలి

తెలంగాణ రాష్ట్రంలో చెరువులు, కుంటలలో అక్రమ నిర్మాణాలు ఆపాలి అని హైకోర్టుతో చెప్పించుకునే పరిస్థితి రావడం వివరించాల్సిన విషయమే. అంతేకాదు కాకతీయులు తెలంగాణకు ఇచ్చిన అరుదు అయిన అమూల్యమైన సంపద చెరువులు, కుంటలు. ఈ చెరువులు కుంటల ద్వారా దాదాపు 150 నుండి200 టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉన్నదని ప్రభుత్వ లెక్కలు చెపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంత ఉదాసీనంగా వ్యవహరించడం మంచిది కాదు. మళ్లీ వర్షాకాలం రాగానే అక్రమ కట్టడాలు అన్ని చెరువులు, కుంటలుగా మారిపోతాయి. అంతేకాదు పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### పిల్లల్లో పఠనాసక్తిని పెంచాలి

ఇటీవల ప్రభుత్వ విద్యాశాఖ కొన్ని తరగతుల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిందని సెలవుల్లో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఆలోచించారు. అయితే కొన్ని ఏళ్ల నుండి పిల్లలకు వేసవి సెలవులు ఆలోచించి ముందు జాగ్రత్తగాపెట్టారు. ఆ ఎండతాకిడికి పెద్దవారేబయటకు పోవడానికి భయపడుతున్నారు. పిల్లలను బయటకు పంపకుండా ఇంటివద్దనే వారి జిజ్ఞాసను పెంచే కార్యక్రమాలు జరపాలి. వ్యాకరణం, బాలసాహిత్యం, సైన్స్ ప్రయోగాలు నేర్పించాలి. క్రమశిక్షణ అలవాటు చేయాలి. విద్యాభివృద్ధిలో మెరుగుదల దశలవారీగా తల్లిదండ్రులు కృషి చేయాలి. చదువు మీద దీక్ష పెరిగేలా చూడాలి.

-బొల్లోజు మేఘనాధము, విశాఖపట్నం

### పగటి కలలు

ఆగిన కారు ఇక ముందుకి కదలదని అందులో కూర్చుని తామెక్కడకీ వెళ్లలేమని భావించిన తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపిలు, మాజీలు, ఛోటామోటా నాయకులు కారు దిగి వెళ్లిపోయారు. వారిలో కొందరుచేయి అందుకున్నారు. మరికొందరు పువ్వుని పట్టుకుని దాని పరిమళాన్ని ఆస్వాదిస్తున్నారు. వీరిలానే ఇంకా చాలామంది కారు దిగి చెయ్యి అందుకోవడానికి పువుపరిమళం ఆస్వాదించడానికి రెడీగా ఉన్నారు. ఈ కారణంతో కారులో ప్రయాణించే వారి సంఖ్య తగ్గుతోంది. చివరికి కూర్చునే వారు ఒక్కరు కూడా లేక కారు ఖాళీ అయినా ఆశ్చర్యం లేదు.

-మిథునం, హైదరాబాద్

### ఇంటివద్దనే పింఛన్లు అందించాలి

లబ్ధిదారులకు సామాజికపింఛన్లు బ్యాంకుల్లో జమచేస్తామనడం పండుటాకులను ఇబ్బందులకు గురిచేసేదిగా ఉంది. పల్లెల్లో బ్యాంకులుండవు. పింఛను పొందాలంటే కిలోమీటర్ల దూరం పయనించాలి. మానసిక వ్యథతోపాటు ఖర్చుతో కూడుకున్నది. ఎండలు, వడగాడ్పులతో యువకులే బయటకురాలేని పరిస్థితి. నెలమొదట్లో ప్రభుత్వ అసంఘటిత రంగసంస్థల, ఇతర ఉద్యోగులజీతాలు, ప్రభుత్వ పెన్షనర్లతో బ్యాంకులన్నీరద్దీగా ఉంటాయి. వయోభారం, పూటలకొద్దీ ఎదురుచూడగల ఓపికలేకపోవడం, వేలిముద్రల వారికి ఎటిఎం కార్డులు లేకపోవడం, అమాయకత్వం మూలంగా కొందరి సొమ్ము చోరికి గురయ్యే ప్రమాదముంది. వలంటరీ వ్యవస్థ లేని రాష్ట్రాల్లో కూడా సక్రమంగా పింఛన్లు చెల్లిస్తున్న సంగతి గమనంలోకి తీసుకోవాలి. ప్రతి గ్రామంలోసచివాలయ ఉద్యోగులు ఉన్నందున వారితోనే పింఛన్లు పంపిణీ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఎన్నికల వాగ్దానాలు

ఎన్నికల రాజకీయాల్లో ఉచితపథకాలు ఒక అంతర్భాగమైపోయాయి. తాయిలాలు ఇస్తామని రాజకీయ నాయకులు హామీలు గుప్పిస్తూ, రాష్ట్రాలను అప్పుల ఊబిలో నెట్టేస్తున్నారు. ప్రజలు కూడా తాయిలాలకు అలవాటైపోయి, నాయకులను గుడ్డిగా నమ్ముతున్నారు. దేశభవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఉచిత పథకాల స్థానంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అదుపులో ఉంచగలిగితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. తాయిలాల స్థానంలో గ్యాస్ ధరలు, పెట్రో ధరలు, నిత్యావసర ధరలు తగ్గిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుంది. ప్రభుత్వాల దగ్గర నిధులుంటే ఉచిత పథకాలు అమలు చేయవచ్చు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అనుమతి లేని ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి

తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరంలో మండల కేంద్రాలలో విద్యాశాఖ అనుమతి లేకుండా నడుస్తున్న ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి. నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలి. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. నిర్వాహకులు కనీసం ఉపాధ్యాయశిక్షణ కూడా లేకుండా ట్యుటోరియల్స్ నడిపిస్తున్నారు. ఫీజుల కోసంకనీస వసతుల్లేకుండాతమ సొంతఇంటిలో విద్యాసంస్థలను నడిపిస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కార్మికవర్గ ఐక్యతే 'మే డే' కర్తవ్యం

**వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వరంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత, సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం.**

జి.కిషోర్ కుమార్

అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా 20గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8గం.ల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం చర్యలకు పూనుకొన్నాయి. 8గంటల పనిదినం కోసం 1886మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మిక వర్గం పిలుపు నిచ్చింది. మే 3వ తేదీన 'మేకారి మక్ హార్వేస్టర్ వర్క్' వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడిక్కడే మరణించారు. ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన 'హేమార్కెట్ స్క్వేర్'లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్ది సేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్దఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కులకోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడిదారీ వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది. అనంతరం జరిగిన బూటకపు విచారణలో 'హేమార్కెట్ స్క్వేర్'లో ప్రసంగించిన కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్క్వాట్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం కార్మిక నాయకులు స్పైస్ కార్మికవర్గ చైతన్యాన్ని గూర్చిహెచ్చరిస్తూ 'మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీనస్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కానిఅక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతర్జ్వాల. దీనిని మీరుఆపలేరు' అని స్పైస్ పేర్కొన్నారు. 1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889జులైలో 2వ అంతర్జాతీయ కార్మిక సంస్థ, 1890 మే'1'తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా 'మేడే' పాటించాలని పిలుపు నిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వేకార్మికులు8గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రండ్ ప్రభుత్వం 'మేడే'ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు, ఐఎమ్ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహారణ, కార్మిక చట్టాలలో మార్పులు విఆర్ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల, ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధరకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహరణ వంటిఅంశాలు కార్మిక వర్గాన్ని తీవ్రపోరాటాలవైపు నెట్టుతున్నాయి. లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్పుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవి గాను ఉండి కార్మికవర్గ భవిష్యత్తును




సవాలుచేస్తున్నవి. దేశ కార్మికవర్గంలో 60%గాఉన్న వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పులపేరుతో ప్రభుత్వం పెద్దఎత్తున రైతులప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమంచింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల వ్యవసాయ రంగం దయనీయ పరిస్థితులను దేశప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగంఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ కార్మికవర్గంలో అధికశాతంగా వున్న అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించటం వలన దేశీయ పరిశ్రమ దివాలాతీస్తోంది. చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి. అన్ని రకాల సీలింగులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసు కురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక పక్క ప్రభుత్వం పిఎఫ్‌పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతనపెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాల పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మికవ్యతిరేక నిర్ణయాలను, సవాళ్లను ఎదుర్కొనే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖులవటం నేటి మన 'మేడే'ప్రధాన కర్తవ్యం. ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. కార్మిక చట్టాలనులేబర్ కోడ్‌లుగా మార్పుచేయటంతోపాటు వాటినిదేశవ్యాప్తంగా అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో 'హైర్ అండ్ ఫైర్', కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యాటకులకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయపరిస్థితికి దేశం దిగజారింది. ప్రణాళిక సంఘాన్ని రద్దు చేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్లరద్దు, జిఎస్‌టి, న్యాయ వ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి. దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతోపాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధతరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశసమైఖ్యత, సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం.

# ఉష్ణోగ్రత పెరుగుదలతో జనం ఉక్కిరిబిక్కిరి

మోటె చిరంజీవి

భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధరకాల జీవులు, అవి ఏర్పరుచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణంపై పనిచేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీకూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. వేడి, పొడి కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా తీర ప్రాంత వరదలు, ఎడారి కారణంగా వాతావరణంలో మార్పులవల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరుచుగా సముద్రపు వేడి తరంగాలు, పీహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ద్రవీకరణ చెందడం, ఇవన్నీకూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజుల్లో మనదేశం తీవ్రమైన వడగాడ్పులతో ఇబ్బంది పడుతుందని, వాతావరణ మార్పులపై వాతావరణ శాఖ నివేదిక గత సంవత్సరం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారత దేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మే నెలలో అయితే ఎండలు తీవ్రస్థాయిలోకి చేరి వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే వడగాలులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి డిహైడ్రేషన్‌కులోనై, నీరసంగా, బలహీనంగా కనిపిస్తున్నారు.





1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాడ్పులు వీచాయని భారతపర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాడ్పుల తీవ్రత 15శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈవిధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వీటిప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాలరేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహారధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చినష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదలకోసం అనేకచర్యలుచేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి, రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల మొబైల్‌లు వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై, ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. వేసవికాలంలో ఉష్ణతాపాన్ని, వడగాలులను అధిగమించాలంటే వాతావరణం చల్లగా ఉన్నప్పుడు మాత్రమే బయటికి వెళ్లాలి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు వెళ్లకూడదు. బయటికి వెళ్లేటప్పుడు గొడుగుపట్టుకొని మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలాంటప్పుడే వడగాలుల నుండి మనల్ని మనం రక్షించుకోగలం. నీటిని నాలుగు నుండి ఐదు లీటర్ల వరకు తాగాలి. ఎండతాకిడికి ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్‌ను సంప్రదించి పలు జాగ్రత్తలు పాటించాలి.

# కూటమిపై మైనారిటీ రిజర్వేషన్ల పోటు

కైలసాని శివప్రసాద్

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్ల అంశం గుదిబండగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారతీయ జనతాపార్టీ జాతీయ అగ్రనేతలైన ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్‌గోయల్ లాంటి వారు తాము మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఇటీవల పలు సందర్భాల్లో కుండ బద్దలు కొట్టారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు దోచిపెట్టాలని చూస్తోందని ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలను, అప్పట్లో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్లను ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఉటంకించడం గమనార్హం. అదే విధంగా బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా, ఆంధ్రప్రదేశ్‌లో పీయూష్ గోయల్‌లు వ్యాఖ్యానించారు. ముస్లింలలో పేదవారుగా ఉన్న వారందరిని ఆదుకోవాలని, అటువంటి పేద ముస్లింలకు దేశ సంపదపై మొదటి హక్కు ఉంటుందని 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలు చేశారు. మన్మోహన్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యల తరువాత దేశంలో 2014, 2019లో పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మోడీతోపాటు ఏ ఇతర బిజెపి జాతీయ నాయకుడూ మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించిన దాఖలాలు లేవు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనేతలంతా మూకుమ్మడిగా పదిహేను సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రస్తావించడం పరిశీలిస్తే భారతీయ జనతాపార్టీ బలహీనపడిందనే అనుమానాలు ప్రజలలో తలెత్తుతున్నాయి. అదే సమయంలో బిజెపి మత రాజకీయాలకు మళ్లీ తెరదీసిందనే అనుమానాలు కూడా ప్రజలకు కలుగుతుండడం గమనార్హం. ఉత్తరాదిన మత రాజకీయాలకు ప్రాముఖ్యత ఉంటుందని గతంలో అనేక పర్యాయాలు రుజువు అయ్యాయి. కానీ దక్షిణాదిన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత రాజకీయాలకు తావులేదు అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుల రాజకీయాలకు పెట్టింది పేరు. అయినా మత రాజకీయాలకు పెద్దపీట వేసే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుంటుందంటే దానికి అనేక కారణాలు ఉన్నా




యి. భవిష్యత్తు రాజకీయ పరిణామాల దృష్ట్యా కేంద్రంలో అండ కొరకే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకుందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధిక భాగం కార్యకర్తలు, నాయకులలో బిజెపితో పొత్తు పెట్టుకోవడంపై అసంతృప్తిగా ఉన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవతీసుకుని వెంటపడి బిజెపితో పొత్తుపెట్టుకోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అసంతృప్తిని మనసులోనే పెట్టుకుని కుమిలిపోతున్నారు. బిజెపికి ఆరు పార్లమెంటు స్థానాలు కేటాయించడాన్ని కూడా టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. రాజధాని లేకుండా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలబడ్డ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా, రైల్వే జోన్ లాంటి అనేక ముఖ్యమైన విభజన హామీలు పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడాఅమలు చేయకపోవడం, 32 మంది ప్రాణాలు కోల్పోవడంతో వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడంలాంటి విషయాల వలన రాష్ట్ర ప్రజలలో బిజెపిపట్ల ఏర్పడిన వ్యతిరేకతే దానికి ప్రధాన కారణం. అదే సమయంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ముస్లింలవిషయంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరి తెలుగుదేశం పార్టీకి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థి పార్టీ అయిన వై.సి.పికి ఈ పరిణామం కలసివచ్చే అంశంగా మారింది. రాష్ట్రంలో ముస్లింలు పది శాతంపైగా ఉన్నారు. వారిలో అధికభాగం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీవైపుఉన్నారు. ముస్లింలను రాష్ట్రంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఓటు బ్యాంకుగా చెప్పవచ్చు. తెలుగుదేశం, జనసేన పార్టీలలో ముస్లింలు కొద్దిశాతం మాత్రమే ఉన్నారు. బిజెపి తాము అధికారంలోకివస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెపుతుండడంతో టిడిపి, జనసేన పార్టీలలో ప్రస్తుతం ఉన్నముస్లింలు కూడా కూటమికి ఓట్లు వేసే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా వైసిపిలోఉండి ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్న ముస్లింలు కూడా ప్రస్తుత పరిస్థితులలో ఆపార్టీ వదలి టిడిపికి వచ్చే అవకాశం లేదు. ప్రధాని నరేంద్రమోడీ మే 3,4 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి పలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించనున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం రిజర్వేషన్ల విషయం ప్రస్తావించినా, ప్రస్తావించకపోయినా కూటమికి ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదు. ఇప్పటికే కూటమికి ముస్లింల విషయంలో జరగాల్సిననష్టం జరిగిపోయింది. యస్.డి.ఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపికి దశ, దిశ నిర్దేశించే ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాల వ్యాఖ్యల ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తారని ముస్లిం ప్రజలలోకి బలంగా వెళ్లింది. ఈ సమస్యను తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు ఎలా అధిగమిస్తారో అంతుచిక్కని అంశం.

# బంగారం అమ్మి ఇల్లు కొంటే పన్నుల్లేవ్..

## అమల్లోకి వచ్చిన ఐటి చట్టంలో సవరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పూర్వీకులనుంచి వారసత్వంగా అందుకున్న బంగారు ఆభరణాలను అమ్మగా వచ్చిన లాభాలు దీర్ఘకాల మూలధన లాభాలేనని ఆదాయపు పన్ను అప్పిలేట్‌ట్రిబ్యునల్ స్పష్టంచేసింది. ఒక కేసులో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ఎఫ్‌ను ఉదహరిస్తూ అప్పిలేట్‌ట్రిబ్యునల్ బెంగళూరు బెంచ్ తీర్పు వెలువరించింది. ఈ సెక్షన్ కింద పన్ను మినహాయింపు కోరుతూ ఓ వ్యక్తి క్లెయిమ్ దాఖలు చేసుకోగా ఐటి సమీక్షాధికారి తిరస్కరించారు. దీనితో బాధితుడు అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు. దీనిపై బెంగళూరు బెంచ్ విచా రణ జరిపింది. వారసత్వంగా అందుకున్న నగలను అమ్మి ఇంటిని కొనుగోలుచేస్తే ఆ నగల అమ్మకం ద్వారావచ్చిన మొత్తానికి దీర్ఘకాల మూలధన లాభాలకింద పన్నుమినహాయింపు వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఆదాయపు పన్ను చట్టం 1961 సెక్షన్ 54 ఎఫ్ ప్రకారం దీర్ఘకాల మూలధన ఆస్తులు షేర్లు, బాండ్లు, ఆభరణాలు, బంగారం అమ్మగా వచ్చిన ఆదాయానికి పన్ను మినహాయింపు వర్తిస్తుంది. అయితే వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇంటి కొనుగోలుకు వినియోగించకపోతే మాత్రమే ఈసెక్షన్ వర్తిస్తుంది. అదేవిధంగా పూర్వీకులనుంచి ఇంటినివారసత్వంగా పొందితే దానిని దీర్ఘకాల మూలధన ఆస్థిగా కూడా పరిగణించరు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సెక్షన్ 54 ఎఫ్ కింద ఈ మినహాయింపు వర్తిస్తుంది. దీర్ఘకాల ఆస్తుల విక్రయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇల్లుకొనుగోలుకు మాత్రమే వినియోగించాలి. ఒకవేళ పన్నుచెల్లింపు దారుడిపేరిట అప్పటికే మరొక ఇల్లు ఉంటే ఈ మినహాయింపు వర్తించదు. వారసత్వ నగలను అమ్మగా వచ్చినమొత్తం ఇంటికొనుగోలుకు ఖర్చుచేసిన మొత్తం సమానమైతే పన్ను ఉండదు. 2024 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వచ్చినసవరణ ప్రకారం గరిష్టంగా రూ.10 కోట్లవరకూ పన్ను మినహాయింపు ఉంటుంది. ఒకవేళ వారసత్వంగా అందుకున్న బంగారాన్ని అమ్మితే వచ్చిన మొత్తం 10 కోట్లు దాటినాఇంటికొనుగోలుకు అయిన మొత్తంకన్నా ఎక్కువగా ఉన్నా ఆ మిగిలిన మొత్తంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బంగారం అమ్మిన వెంటనే కొనేందుకు నచ్చిన ఇల్లు దొరక్కపోవడం, ఈలోగా ఐటిఆర్ గడువు సమీపిస్తే బంగారం అమ్మగా వచ్చినమొత్తాన్ని ఆదాయంగా చూపించి నిబంధనలమేరకు పన్ను చెల్లించాల్సి ఉందే.

ఇలాంటి సందర్భాల్లో పన్ను మినహాయింపునకు వీలుకల్పించేదే క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్‌స్కీం. పూర్వీకుల బంగారం అమ్మగా వచ్చినసొమ్మును తాత్కాలికంగా ఈ ఖాతాలో డిపాజిట్‌చేస్తే ఆ ఏడాదికి పన్ను మినహాయింపు పొందవచ్చు. తర్వాత ఏడాది ఐటిఆర్ గడబువు సమీపించేలోగా ఇంటిని కొనుగోలుచేయవచ్చు.

## కొవిషీల్డ్‌తో సైడ్‌ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కరోనా మహమ్మారి అధికంగా విజృంభించిన సమయంలో బ్రిటిష్ ఫార్మా దిగ్గజం ఆస్ట్రాజెనెకా కూడా కొవిడ్ వ్యాక్సిన్ అందించింది. అయితే ఆ వ్యాక్సిన్ దుష్ప్రభావానికి కారణమవుతుం దని ఇటవల అంగీకరించింది. ఆస్ట్రాజెనెకా అందించిన కొవిషీల్డ్ కొన్ని సందర్భాల్లో బ్లాట్‌క్లాట్స్, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్‌కు దారితీసే అవకాశం ఉందని వ్యాక్సిన్ తయారీదారులు వెల్లడించింది. ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొవిషీల్డ్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాచే ఉత్పత్తి చేసింది. దీనిని దేశంలో విస్తృతంగా ఉపయోగించారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ అనేక సందర్భాల్లో మరణానికి లేదా తీవ్ర గాయాలకు కారణమైందని 51 మంది బాధితులు 100 మిలియన్ పౌండ్ల వరకు నష్టపరిహారాన్ని కోరుతూ యుకె హైకోర్టులో ఇప్పటికే పిటిషన్ వేశారు. జామీ స్కాట్ 2021 ఏప్రిల్‌లో న్యాయ పోరాటం ప్రారంభించారు. ఆ తరువాత చా లామంది దీనిపై కేసులు వేయడం మొదలుపెట్టారు. ప్రారంభంలో ఆస్ట్రాజెనెకా కంపెనీ క్లెయిమ్‌లను వ్యతిరేకించింది. అయితే ఇటీవల కొవిషీల్డ్ అరుదైన సందర్భాల్లో టిటిఎస్ రక్తం గడ్డకట్టడం, బ్లడ్ ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువ వుతుందని అంగీకరించింది.

## రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దుచేసే కుట్ర ఎన్డీయేదే!

### భింద్ ర్యాలీలో రాహుల్ గాంధీ ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** రాజ్యాంగ మార్పులు, రిజర్వే షన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ తనదైన శైలిలో విమర్శలు దాడిచేసారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లోజరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని దాన్ని రదు చేస్తామని అమిత్‌షా సహా బిజెపి అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగంలోని దేశంలోని పేద ప్రజల ఆత్మ అని రాహుల్ అన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏశక్తి దాన్ని మార్చలేదని కానీ బిజెపి నేతలు మాత్రం కలలు కంటున్నారని అన్నారు. బాబాసాహెబ్‌తోపాటుబ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారుచేసారని గుర్తుచేసారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడి తీరుతామని స్పష్టంచేసారు. కాగా మోడీప్రభుత్వం మూడోసారి అధికారపగ్గాలుచేపడితే బిజెపి దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంచేస్తోందని కాంగ్రెస్ సహా విపక్షాలు కాషాయపార్టీపై ఆరోపణలు చేసున్నాయి. అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తేలేదని ప్రధానిమోడీ సహా బిజెపి అగ్రనేతలు పదేపదే చెపుతున్నారుచరాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లను రద్దుచేయాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కోరుకున్నా అది సాధ్యం కాదని ప్రధానిమోడీ అన్నారు. కాంగ్రెస్ విపక్ష ఇండియా కూటమి కుట్రలను ఛేదిం చేందుకే ఎన్డీయే కూటమికి 400కిపైగా సీట్లుకట్టబెట్టాలని ప్రజలనుకోరుతున్నట్లు మోడీ అన్నారు.

## పాక్‌కు బాలాకోట్ దాడుల సమాచారం ముందే ఇచ్చాం: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2019 నాటి పాకిస్తాన్ బాలాకోట్‌పై జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ విషయాన్ని దాడి తర్వాత ఆ దేశానికి తెలిపామని అన్నారు. మంగళవారం కర్ణాటకలోని బాలాకోట్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడారు. వెనుక నుంచి దాడులు చేయడాన్ని మోడీ నమ్మడు. దేనినైనా ధైర్యంగా ముఖాముఖి చేస్తాడు. బాలాకోట్‌పై సర్జికల్ స్ట్రైక్ చేసిన తర్వాత మీడియాకు సమాచారం అందించాలని భద్రతా బలగాలు చెప్పాయి. ఈ విషయాన్ని అదే రాత్రి పాకిస్తాన్‌కు టెలిఫోన్ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాం. కానీ పాక్ టెలిఫోన్ కాల్‌కు స్పందించలేదు. తర్వాతే ఈ దాడుల విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మోడీ ఎటువంటి విషయాన్ని దాచిపెట్టడు. ప్రతి విషయాన్ని బహిరంగంగా వెల్లడిస్తాడు అని ప్రధాని మోడీ తెలిపారు. దేశంలో అమాయక ప్రజలకు బలి తీసుకోవాలనుకునేవారిని మోడీ హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని అన్నారు. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో సర్జికల్ స్ట్రైక్స్ జరిపినప్పుడు, చాలా మంది కర్ణాటకలోని బాలాకోట్ అనుకున్నారు. అందుకే వెంటనే తాము సర్జికల్ స్ట్రైక్స్ సంబంధించి మీడియాకు సమాచారం ఇచ్చాం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక పుల్వామాలో జైష్ ఎ మొహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన దాడులకు ప్రతీకారంగా భారత బలగాలు పాక్‌లోని బాలాకోట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే.

### కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదు: ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవా

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ విపక్షాలపై మాటల దాడి పెంచారు. మంగళవారం మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారం సభలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదని ఎద్దేవా చేశారు. విదర్భ ప్రాంతంలో రైతుల దుస్థితికి ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దేశం కాంగ్రెస్ పార్టీకి 60యేళ్ళ చాన్స్ ఇచ్చింది. ఈ 60 ఏళ్లలో ఎన్నో దేశాల రూపురేఖలు మారిపోయాయి. ఇక్కడ మాత్రం కాంగ్రెస్ కనీసం పొలాలకు నీళ్లు ఇవ్వలేకపోయింది. ఈ ప్రాంతం నుంచి ఒక పెద్ద లీడర్ 15 సంవత్సరాల క్రితం సిఎంగా చేశారు. కరువు ప్రాంతాలకు నీళ్లిస్తానని చెప్పి పదవిలోకి వచ్చాడు. కానీ ఆయన చెప్పినవేవీ జరగలేదు. ఇప్పుడు ఆయనను శిక్షించాల్సిన సమయం వచ్చింది అని మాజీ సిఎం సుశీల్‌కుమార్‌సిండేను ఉద్దేశించి ప్రధాని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికల్లో సుశీల్‌కుమార్ షిండే కుమార్తె ప్రణతి షిండే సోలాపూర్ నుంచి కాంగ్రెస్ ఎంపి బరిలో ఉన్నారు.

## నార్త్‌కరోలినాలో కాల్పులు నలుగురు పోలీసులు దుర్మరణం



**నార్త్‌కరోలినా(యుఎస్), ఏప్రిల్ 30:** నార్త్‌కరోలినా రాష్ట్రంలో కాల్పుల కలకలంచెలరేగింది. చార్లోట్‌లోని గాల్‌వే డ్రైవ్ వద్దనివసిస్తున్న ఓపాత నేరస్తుడు అక్రమంగా మారణాయుధాన్ని కలిగి ఉండటంతో అరెస్టు వారంట్ జారీచేసేందుకు వెళ్లిన పోలీసులపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు పోలీసులు దుర్మరణం చెందగా మరో నలుగురు పోలీసులు గాయపడ్డారు. హుటాహుటిన రంగంలోకి దిగిన శ్వాట్ టీమ్‌లు ఎదురుకాల్పులు జరిపి నిందితుడిని మట్టుబెట్టాయి. అలాగే మరో ఇద్దరు అనుమానితులను అరెస్టుచేసాయి. ఈ విషయాన్ని చార్లోట్ మెక్లెన్‌బర్గ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సోషల్‌మీడియా ఖతాలోప్రకటించింది. మృతుల్లో ముగ్గురు యుఎస్ మార్షల్స్ టాస్క్‌ఫోర్స్‌కు చెందినవారని చార్లోట్‌మెక్లెన్‌బర్గ్ పోలీస్ ఛీఫ్ జానీ జెన్నింగ్స్ తెలిపారు. మరొకరు తమ డిపార్టుమెంట్‌కు చెందిన వారని చెప్పారు. చార్లోట్ నగరానికి పోలీస్ శాఖకు ఇది అత్యంత విషాదకరమైన రోజని మరన సమాజాన్ని సురక్షితంగా ఉంచేందుకు పనిచేస్తున్న కొందరు హీరోలు విధినిర్వహణలో భాగంగా కోల్పోయామని జెన్నింగ్ ఆవేదన వ్యక్తంచేసాడు.

మరోవైపు కాల్పుల ఘటన గురించి ఉన్నతాధికారులు అధ్యక్షుడు జోబైడెన్‌కు సమాచారం ఇచ్చారు. దీనితో ఆయన నార్త్‌క రోలినా గవర్నర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

## ఎన్నికలకుముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టుచేసారు?

### ఇడిని నేరుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎందుకు అరెసుచేసారని ఈడీని సుప్రీంకోర్టునేరుగా ప్రశ్నించింది. ఈడీ తనను అరెస్టుచేయడాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంలో కేజ్రీవాల్‌పిటిషన్ దాఖలుచేయడంతో ఈపిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. విచారణసందర్భంగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా మాట్లాడుతూ జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ లేకుండానే మీరు క్రిమినల్ ప్రొసీడింగ్‌ను ప్రారంభించవచ్చా అని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్‌పాలసీలో ఇంతవరకూ ఒక్క అటాచ్‌మెంట్ చర్యకూడా తీసుకోలేదని, ఒకవేళ జప్తు జరిగితే కేసుతో కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధం ఏమిటో చూపించాలని జస్టిస్ ఖన్నా అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని అడిగారు. ఈ కేసులో ఇంతవరకూ కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధాన్ని ఈడీ వెలికి తీయలేకపోవడం విచిత్రంగా ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు.

## ఫ్రాన్స్ వర్సిటీకి పాకిన పాలస్తీనా అనుకూల నిరసనలు

### టెంట్ల నుంచి విద్యార్థులను ఈడ్చిపారేసిన పోలీసులు



**పారిస్, ఏప్రిల్ 30:** పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలో ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. తరగతుల బహిష్కరణతోపాటు విద్యార్థుల నిరసనలు, అరెస్టులతో వర్సిటీ లన్నీ అట్టుడుకుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ నిరసనలు ఫ్రాన్స్ యూనివర్సిటలకు కూడా పాకాయి. సోమవారం పారిస్‌లోని ప్రతిష్ఠాత్మక సోర్బోన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసనలకు దిగారు. వర్సిటీ ప్రాంగణంలో టెంట్లు ఏర్పాటున చేసి పాలస్తీనాకు అనుకూలంగా నిరసన తెలుపుతున్నారు. అధికారులు నిరసన తెలుపుతున్న విద్యార్థులను విశ్వవిద్యాలయం బహిష్కరించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. విద్యార్థులను టెంట్ల నుంచి పోలీసులు ఈడ్చిపడేసి వాటిని అక్కడి నుంచి తొలగించారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

**అట్టుడుకుతున్న వర్సిటీలు.. 900 మంది అరెస్టు**

మరోవైపు విద్యార్థుల అరెస్టులు, తరగతుల బహిష్కరణతో గత కొన్ని రోజులుగా అమెరికా వర్సిటీలు అట్టుకుదుతున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. ఇక న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఈ నెల 18న జరిగిన సామూహిక అరెస్టుల తర్వాత అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో సుమారు 900 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు యుఎస్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా ప్రముఖ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిరసనకారులు పాలస్తీనా జెండాను ఎగురవేయడం కలకలం సృష్టించింది.

**వైట్‌హౌస్‌ను తాకిన నిరసన సెగలు**

మరోవైపు ఈ నిరసనల సెగలు అమెరికా అధ్యక్షుడి నివాస భవనమైన వైట్‌హౌస్‌ను కూడా తాకాయి. బైడెన్ వైట్‌హౌస్‌లో ఇచ్చే ఎన్నికల యేడాది విందుకు హాజరైన వేలాది జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను నిరసనకారులు విమర్శించారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు.

## కరోనా జన్యు గుట్టువిప్పిన శాస్త్రసవేత్తకు చైనా వేధింపులు

**షాంఘై, ఏప్రిల్ 30:** చైనాలో వెలుగుచూసి ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ సీక్వెన్స్‌ను తొలిసారి ప్రచురించిన శాస్త్రవేత్త ఇప్పుడు అష్టకష్టాలు పడుతున్నాడు. కొంతకాలంగా ఆ దేశాధికారుల నుంచి వేధింపులన ఎదుర్కొంటున్నాడు. తాజాగా ఆయన పనిచేస్తున్న ల్యాబ్ నుంచి వెళ్లిపోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దాంతో చేసేది లేక అదే ల్యాబ్ ఎదుట ఆయన నిరసనకు దిగాడు. తనతోపాటు తన బృందాన్ని కూడా ప్రయోగశాల నుంచి బయట వెళ్లాలని అధికారులు ఆదేశించారని పేర్కొంటూ వైరాలజిస్టు జాంగ్ యోంగ్‌జెన్ ఓ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. వర్షం కురుస్తున్నప్పటికీ ఆదివారం నుంచి ల్యాబ్ వెలుపలే కూర్చొని నిరసన చేపట్టినట్లు అందులో పేర్కొన్నాడు. అనంతరం ఆ పోస్టును ఆయన తొలగించినప్పటికీ.. కార్యాలయం బయటే ఆందోళన కొనసాగిస్తున్నట్లు తెలిసింది. దీనిపై స్పందించాలని మీడిగా కోరగా.. మాట్లాడేందుకు అనువైన పరిస్థితులు లేవని బదులిచ్చాడు.

జనవరి 2020లో కొవిడ్‌-19కు కారణమైన వైరస్ సీక్వెన్స్‌ను ప్రచురించిన మొదటి చైనా శాస్త్రవేత్తగా జాంగ్ నిలిచారు. నాటి నుంచి ఆయనపై వేధింపులు మొదలైనట్లు సమాచారం.

డిమోషన్లతోపాటు పలు కార్యక్రమాల్లో బహిష్కరణలు వంటివి ఎదుర్కొంటున్న క్రమంలోనే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు కరోనా వైరస్‌పై పరిశోధనలు చేసే శాస్త్రవేత్తల మీద ఒత్తిడి పెంచడంతోపాటు వారిని నియంత్రించేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి సంబంధించి చర్యలను పరిశీలించే వారిని కూడ చాలాకాలంగా బీజింగ్‌లోని జిన్‌పింగ్ సర్కారు ఇబ్బందులు పెడుతోంది.

## ట్రక్కు కారు ఢీ, చిన్నారి సహా ఆరుగురు మృతి

**భాగల్పూర్, ఏప్రిల్ 30:** ట్రక్కు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. వీరిలో ఒకచిన్నారి కూడా ఉంది. భారీ లోడుతో ఉన్న ట్రక్కు అదుపుతప్పి బోల్తావేయడం అటుగా వస్తున్న ఎస్‌యువిపై పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. 80వ జాతీయ రహదారిపై జరిగిన ఈప్రమాదస్థలికి పోలీసులు వెనువెంటనే చేరుకున్నారు. ఆమాపూర్‌గ్రామం వద్ద జరిగిన ఈప్రమాదంలో ఎస్‌యువి నుజ్జునుజ్జయింది. ఎస్‌యువిలోప్రయాణిస్తున్న వారు ఒక పెళ్లి విందుకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. ముంగేర్‌లోని ధాపారినుంచి ఖహల్‌గాంవ్‌లోని శ్రీమత్‌పూర్‌గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదంజరిగి మృత్యులోకానికి వెళ్లిపోయారు. ఇనుపరాడ్లతో వేగంగా వెళుతున్న ట్రక్కు రోడ్డుపైనే తిరబడి కారుపైపడిపోయింది.ఇందుకు కారణం ట్రక్కు టైరుపేలిపోవడమేనని పోలీసులు చెపుతున్నారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం న్యూఢిల్లీలో నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి బన్సూరి స్వరాజ్

## 400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల్లో 400 పైగా సీట్ల లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ సాధించి తీరుతుందని, కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్,సమాజ్‌వాదీ పార్టీ పొత్తు ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ధి పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షతకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పస లేదని, తాము అమేథీ, రాయబరేలిలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి పాపులారిటీకి తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయిని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత్ సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంత ర్జాతీయలో భాగమని, అవి యధాతథంగా కొనసాగుతాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందిరికీ తెలిసిందేనని అన్నారు. 'రిజర్వే షన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయి' అని ఆయన స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ సింగ్ తాజా లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నెల 29న ఆయన నామినేషన్ వేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా రాజ్‌నాథ్ నామినేషన్ కార్యక్రమం పాల్గొన్నారు. లోక్‌సభ 5వ విడద ఎన్నికల్లో భాగంగా 20న లక్నోలో పోలింగ్ జరుగనుంది. ఒకప్పుడు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి ప్రాతినిథ్యం వహించిన లక్నోనియోజకవర్గంలో రాజ్‌నాథ్ వరుసగా మూడోసారి గెలుపును ఆశిస్తున్నారు. లక్నో నుంచి ఆయనపై సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు.

## ఓటర్ల సంఖ్యను పెంచడానికి కొత్త వ్యూహం



**భోపాల్,ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల రెండు దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇది వరకు నమోదైన విధంగా తక్కువ ఓటింగ్ శాతాన్ని ఓటింగ్ శాతాన్ని పరిష్కరించడానికి లేదా ఓటింగ్ శాతాన్ని పెంచుకోవడానికి భోపాల్ అధికారుల ఓ కొత్త వ్యూహాన్ని రూపొందించారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించిన ఓటర్లను ఆకర్షించడానికి లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు కంకణం కట్టుకున్నారు. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 13 ఎంపీస్థానాలకు ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. మిగిలిన స్థానాలకు మూడు,నాలుగవ దశల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశల్లో ఓటర్లను ఎక్కువ సంఖ్యలో ఆకర్షించడానికి పోలింగ్ రోజు ప్రతి రెండుగంటలకు ఒక లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు సంకల్పించారు. లక్కీడ్రా డైమండ్ రింగ్స్, రిఫ్రిజిరేటర్‌లు, టెలివిజన్ వంటి ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్ అంతటా 8.5శాతం ఓటింగ్ తగ్గింది. 2019ఎన్నికలలో కూడా ఓటింగ్ శాతం 65.7%మాత్రమే. ఈసారి మాత్రం ఓటు హక్కును తప్పకుండా అందరూ ఉపయోగించుకోవాలని అనే నేపథ్యంలో ఈ లక్కీడ్రా విధానం ప్రవేశపెట్టారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ ఈ లక్కీడ్రా గురించి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు ప్రతి బ్రూత్ వద్ద ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 3గం.లకు, సాయంత్రం 6గం.కు లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తాము. ఎన్నికలు పూర్తయిన ఒకటి లేదా రెండు రోజుల్లో వారికి గిఫ్ట్ ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటరులో చైతన్యాన్ని తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్షమని కౌశలేంద్ర పేర్కొన్నారు. భోపాల్ పార్లమెంటరీ నియోజకవర్గం 2,097పోలింగ్ బూతులను కలిగి ఉంది. పోలింగ్ రోజున ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఒక వాలంటీర్‌ను నియమిస్తారు. ఓటు వేసిన తరువాత ఓటరు పేరు, మొబైల్ నెంబర్ రాసి వారి దగ్గర ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత జరిగే లక్కీడ్రాలో విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది.

## హింజలిలో నామినేషన్ దాఖలు చేసిన నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్, ఏప్రిల్ 30:** ఒడిషా సీఓఎం,బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ గంజా జిల్లా హింజలి అసెంబ్లీ స్థానం నుంచి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనవెంట పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. కంతబంజి, హింజలి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సీఎం నవీన్ పట్నాయక్ అసెంబ్లీ బరిలో నిలిచారు. లోక్‌సభ ఎన్నికలతోపాటు13 నుంచి జూన్ 1వరకు ఒడిశా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక ఒడిసాలో ప్రధానంగా బీజేపీ, బీజేడీ మధ్య పోటీ నెలకొనగా కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక బీజేపీ, బీజేడీ మధ్య కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆరోపించారు. ఈ రెండు పార్టీలు వివాహ బంధంతో ఒక్కటయ్యాయని పైకి మాత్రం ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తాయిని ఎద్దేవా చేశారు. మోడీ, నవీన్‌పట్నాయక్ కద్దిమంది సంపన్నుల బాగుకోసం పనిచేస్తారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే రాజీనామా, బిజెపిలో చేరిక

**భోపాల్, ఏప్రిల్ 30:** ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు వరుసవెంబడి షాక్‌లు తగులుతున్నాయి. ఇండోర్ అభ్యర్థి పోటీనుంచి ఉపసంహరించుకున్న షాక్‌నుంచి తేరుకోకముందే పార్టీసీనియర్ ఎమ్మెల్యే రామ్‌నివాస్‌రావత్ రాజీనామాచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి వెంటనే బిజెపిలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు సీనియర్ నేత రామ్‌నివాస్‌రావత్ దూరం కావడం కాంగ్రెస్ పార్టీకి గట్టిషాక్ అనే చెప్పాలి. రామ్‌నివాస్ షియోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్నికల సమయంలో అటు గుజరాత్‌లోను, ఇటు మధ్యప్రదేశ్‌లోను కాంగ్రెస్‌కకు ఎదురవుతున్న వరుస షాక్‌లు పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌పై ప్రభావంచూపిస్తాయని పరిశీలకులఅంచనా. పార్టీ నేతలు సైతం ఇలాంటి నాయకులను టికెట్లకోసం ఎంపికచేయవద్దని, కష్టపడి అంకితభావంతో పార్టీలో ఉన్న వారిని ఇప్పటికైనా గుర్తించాలని హైకమాండ్‌కు విజ్ఞప్తులు చేస్తున్నారు.

## అభ్యంతరకర విడియోల ఘటన.. ఎంపీ ప్రజ్వల్‌పై సస్పెన్షన్ వేటు



**బెంగళూరు,ఏప్రిల్ 30:** కర్ణాటక రాజకీయాల్లో అభ్యంతరకర వీడియోలపై దూమారం రేగడంతో ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై వేటుపడింది. హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపైవచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇదిలా ఉంటే. ఈ పరిణామానికిముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతోమాట్లాడారు. ఈ వివాదం వెనుక కర్ణాట ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియో్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా? అవి అతడివేన్న ఆధారం ఏంటి? అయినా సరే నైతికతక ఆధారంగా చర్యలు ఉంటాయి అని వ్యాఖ్యానించారు.

# మనుస్మృతి రాజ్యాంగం కోసం ఆర్ఎస్ఎస్ తపన




గాంధీభవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి శాశ్వతసభ్యుడు గురుదీప్‌సింగ్ సప్పల్

## అందుకే రద్దు కోసం బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎత్తులు

## అగ్నిపథ్‌తో ఆర్మీ నిర్వీర్యానికి కుట్రలు

## కులగణనకు మోడీ, అమిత్‌షా వ్యతిరేకం

## సిడబ్ల్యుసి శాశ్వతసభ్యుడు గురుదీప్‌సింగ్ సప్పల్

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఆర్ఎస్ఎస్ బిజెపి రాజ్యాంగం హిందు వ్యతిరేకంగా ఉందని దానిని మార్పుచేసేందుకు ఎత్తులు వేస్తున్నదని సిడబ్ల్యుసి శాశ్వత సభ్యుడు గురుదీప్ సప్పల్ ఆరోపించారు. గాంధీభవన్‌లో మంగళవారం మీడియా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులఘనన చేపట్టి రిజర్వేషన్ పెంచుతామని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు పెంచాలంటే కులాల లెక్కలు తప్పకుండా కావాలని కోర్ట్ ఆఫ్ కమిషన్ నియమించాలని ఉన్నతన్యాయస్థానం చెప్పింది కానీ మోడీ పదేళ్లుగా కుట్రపూరితంగా కులగణన చేయడం లేదని ఆయన ఆరోపించారు. బిజెపి మోడీ అమిత్‌షా కులగణనకు వ్యతిరేకులని నిందించారు. ఆర్ఎస్ఎస్ మనుస్మృతిని రాజ్యాంగంగా చేయాలనే తపనతో ఉందని ఆరోపంచారు. బిజెపికి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని గురుదీప్ సప్పల్ జోస్యం చెప్పారు. బిజెపి ఆర్ఎస్ఎస్ ఎజెండా రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగంలో అందరు సమానం అని ఉండటంతో ఆర్ఎస్ఎస్‌కు ఇది నచ్చడం లేదని ఆయన తెలిపారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్మీని మోడీ నిర్వీర్యం చేశారు. అగ్నిపథ్ పేరుతో యువకుల జీవితాల్లో అనిశ్చితి పెంచారు. దేశంలో 30లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. పదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేదు అని ఆయన అన్నారు. అందరికి సమాన అవకాశాలు కల్పించాలని ప్రజలందరికి హక్కులు కల్పించాలని రాజ్యాంగంలో ఉండటమే వారికి నచ్చడంలేదని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ శక్తులను బలోపేతం చేశారు కానీ పబ్లిక్ రంగ సంస్థలు నిర్వీర్యం చేశారని గురుదీప్ సప్పల్ అన్నారు.

# స్కాంలపై నడిచే పార్టీ కాంగ్రెస్

## బిజెపిఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ స్కాంల మీద నడిచే పార్టీ అని బిజెపిఎల్పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పథకాల పైన నడిచే పార్టీ బిజెపి అన్నారు. భైంసాలో జరిగిన కుభీర్, భైంసా మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు పథకాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఏ పథకం అయినా అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. ప్రజలకు మోసం చేసిన గద్దె నెక్కిన నాయకుడు రేవంత్‌రెడ్డి అన్నారు.

ఎన్నికలలో ప్రజలకు పథకాలు ఇస్తామని ఓట్లు దండుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసి రైతులకు అండగా ఉంటామన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండే పార్టీ బిజెపి పార్టీ అన్నారు. కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడటం చారిత్రక అవసరం అన్నారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ మహిళా రిజర్వేషన్‌తో పాటు ఉన్నత వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికోసం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషను అమలు పరిచిన ఘన చరిత్ర బిజెపిదే అన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియోను మార్ఫింగ్ చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో, అబ్యహస్తంలో విద్యా జ్యోతుల పథకం కింద ఇంటర్ పాసైన ఎస్సీ, ఎస్టీ, విద్యార్తులకు రూ.15వేలు, పదవ తరగతి విద్యార్థులకు రూ.10వేలు ఇస్తామని చెప్పారని, తక్షణమే వారికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలలో డిగ్రీకి రూ.25వేలు, పిజికి రూ.లక్ష రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ పరీక్షలలో నిర్మల్ జిల్లా అత్యధికంగా 99.05శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయం అన్నారు.

# కెసిఆర్‌ను చూస్తే గోబెల్ మళ్లీ పుట్టాడనిపిస్తోంది

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఎక్స్ వేదికపై ట్వీట్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీ మూసేస్తున్నట్లు దిక్కుమాలిన, దివాళాకోరు ప్రచారం చేయడం కెసిఆర్ దిగజారుడుతనానికి పరాకాష్ట అని ముఖ్య మంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను చూస్తే గోబెల్ మళ్లీ పుట్టాడనిపిస్తుందని ఆయన అన్నారు. మొన్న సూర్యపేటలో, నిన్న మహబూబ్‌నగర్‌లో, ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే నెలలోనూ యూనివర్సిటీ చీఫ్‌వార్డెన్ వేసవి సెలవులకు సంబంధించి నెలరోజులపాటు హాస్టళ్లు మెస్‌లు మూసివేదయం గురించి ఇటువంటి నోటీసులు జారీచేశారు. 12మే 2023 నుంచి 5 జూన్ 2023 వరకు విద్యుత్ నీటికొరత గురించి ప్రస్తావించారని చరిత్రను గుర్తు చేశారు.

# 'షష్టిపూర్తి కలాల'కు మాతృవందనం

## మాతృమూర్తులను సన్మానించడం వారి ఆశీస్సులు పొందడమే :

## పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య తంగెడ కిషన్‌రావు




మాతృవందన పురస్కార స్వీకర్తలైన షష్టిపూర్తి కలాల మహిళా సాహితీమూర్తులతో దర్యానిరావు, కిషన్‌రావు, రమేష్, హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మహిళా సాహితీమూర్తుల షష్టి పూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలతో సత్కారమంటే వారిని సన్మానించడం కాదు... వారి నుండి ఆశీస్సులు పొందడమేనని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్ రావు అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అయినంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మహిళా సాహిత్యమూర్తుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాల ప్రదాన ఘనసత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షు రాలు ఆచార్య కవిత దర్యానిరావు, ఆచార్య తంగెడ కిషన్ రావు విశిష్ట అతిథులు రాష్ట్రపతి నిలయం మేనేజర్ డా. కె.రజనీప్రియ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, రాణి నల్లమోతు తదితరులతో కలిసి సాహితీమూర్తులైన 43 మంది మహిళామణుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు గొప్ప టానిక్ వంటివి, ఆరోగ్య ప్రదాతలని, అన్నింటికీమించి తెలుగు విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు, సాహిత్యప్రియులందరికీ స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. భట్టు రమేష్ స్వాగతోపన్యాసంలో ఈనాటి 43 మంది మాతృవందనం పురస్కార గ్రహీతలు షష్టిపూర్తి కలాలే కాకుండా వివిధ కళారూపాల్లో నిష్ణాతులు కూడా ఉన్నారని, మహిళామూర్తుల్లోని వివిధ రకాల ప్రతిభా పాటవాలను గుర్తించి పైకితీసుకురావచ్చో ఈ మూడేళ్లలో వంద మందికి మాతృ వందనం పురస్కారాలు అందించడమే నిదర్శనమన్నారు. మామిడి హరికృష్ణ అమ్మలకు మనం ఏమీచేసినా, ఎంతచేసినా తక్కువే అని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అమ్మలకు మించిన గొప్ప ప్రణాళికా రూపకర్తలుండరని, కుటుంబాన్ని ఒడిదుడుకులు లేకుండా సజావుగా నడిపిస్తూ అభ్యుదయ మార్గంలో పయనించేందుకు మూలకారకులు మార్గదర్శకులు వారేనని కొనియాడారు. మాతృవందన పురస్కార స్వీకర్తల్లో డా. పుట్టపర్తి నాగపద్మిని, డా. తిరుమల నీరజ, తెన్నేటి మాణిక్యాంబ, గౌరి తంగబేలు, ఆకెళ్ళ విశాలాక్షి, మాడభూషి లలితాదేవి, అరుణావ్యాస్, డా. రాజేశ్వరి దివాకర్ల, సత్యవాణి, ద్రోణంరాజు సుబ్బలక్ష్మి తదితరులున్నారు.

# కార్మికుల హక్కులు కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## మే డే సందర్భంగా

## మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కార్మికులే ప్రగతి నిర్మాతలనీ, వారి భాగస్వామ్యం లేకుండా ఏ వ్యవస్థ కూడా అభివృద్ధి చెందలేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు మనం చూస్తున్న దేశ రూపురేఖలు తమ రక్తాన్ని స్వేదంగా చిందించిన కార్మికుల ఆనవాళ్లని పేర్కొన్నారు. బుధవారం మేడే సందర్భంగా విడుదల చేసిన మీడియా ప్రకటనలో ఆర్థిక దోపిడీ, అసమానతలను రూపుమాపి సమసమాజ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. అనేక ప్రభుత్వ రంగసంస్థలను స్థాపించి కోట్లాది మందికి ఉపాధిని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కనీస వేతన చట్టం ఉపాధి హామీ పథకాలు కార్మిక సంక్షేమం, వికాసం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి మచ్చు తునకలని పేర్కొన్నారు.

# రాజప్ప ఆత్మహత్యకు ఆర్టీసీ అధికారులు కారణం కాదు

## టిఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరు డిపోలో శ్రామిక్‌గా పనిచేస్తున్న టి.రాజప్ప ఆత్మహత్యపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ స్పష్టం చేశారు. ఆర్టీసీ అధికారుల వేధింపుల వల్లే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడనే వార్తలలో ఏమాత్రం వాస్తవం లేదనీ, ఈ నిరాధారమైన వార్తలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా 2013లో డ్రైవర్‌గా ఆర్టీసీలో చేరిన రాజప్ప ఆరోగ్య సమస్యల కారణంగా ఆన్‌ఫిట్ అయ్యారనీ, 2018 నుంచి శ్రామిక్‌గా డిపోలో పని చేస్తున్నారని వివరించారు. గత నెలలో అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రాజప్ప 12 రోజులు విధులకు గైర్హాజర్ అయ్యారనీ, అయినా ఆయనకు డ్యూటీ కేటాయించడం జరిగిందన్నారు. గత మూడు రోజులుగా విధులకు హాజరు కావడం లేదనీ, ఈ నేపథ్యంలోనే వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని తన స్వగ్రామం దౌలతాపూర్‌లో సోమవారం రాత్రి రాజప్ప ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందన్నారు. రాజప్ప ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమనీ, కుటుంబ సమస్యల వల్ల ఆత్మహత్యకు పాల్పడితే దానికి సంస్థ అధికారులు బాధ్యులని ఆరోపించడం సరైంది కాదన్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు సాగిస్తున్నారని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు. .

# టిఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది . ఆర్టీసీ ఉద్యోగులు రుణపరపతి సహకార సంఘం (సీసీఎస్)లో దాచుకున్న పొదుపు సొమ్మును వెనక్కి తీసుకునేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారికి చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించింది. వారం పది రోజుల్లో ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిసింది. టీఎస్ ఆర్టీసీలో ఉద్యోగులు, కార్మికులు కలిసి రుణపరిమితి సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రతీ నెల వేతనంలో నుంచికొంత సొమ్మును సీసీఎస్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు తక్కువ వడ్డీతో రుణం తీసుకుంటారు. సభ్యత్వం రద్దు చేసుకున్నప్పుడు లేదా ఉద్యోగ విరమణ పొందినపుడు వారి సొమ్మంతా వడ్డీతో కలిపి వెనక్కి వస్తుంది. ఈ సొమ్మును ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం వాడేసుకుంది. దీంతో 2020 అక్టోబర్ నుంచి అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. గతంలో సీసీఎస్‌లో 51 వేల మంది సభ్యులుగా ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 31 వేలకు మాత్రమే పరిమితమైంది. అసలు, వడ్డీ కలిపి ఆర్టీసీ యాజమాన్యం తమకు రూ.1130 కోట్లు ఇవ్వాలని సిసిఎస్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో టీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ప్రస్తుతానికి రూ.150 కోట్లు చెల్లించింది. కార్మికుల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 10600 వరకు పెండింగ్‌లో ఉన్నాయి.

### త్వరలో సిసిఎస్ ఫండ్ చెల్లింపు

ఇందులో రుణం కోరుతూ వచ్చిన దరఖాస్తులు 6,800 కాగా, ఉద్యోగ విరమణ చెందిన వారివి 1000, సభ్యత్వం రద్దు చేసుకున్న ఉద్యోగుల నుంచి 2800 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

లోన్ అప్లికేషన్ల కోసం రూ.200 కోట్లు, పదవీ విరమణ, సభ్యత్వం రద్దు చేసుకున్న వారికి రూ.90 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. వీటిలో యాజమాన్యం ఇచ్చినవి రూ.150 కోట్లు కాగా, సీసీఎస్ మరో రూ.150 కోట్లను రుణంగా తీసుకుంటోంది. దీంతో దరఖాస్తుదారులకు అవసరమైన నిధులు సర్దుబాటు అవుతున్నాయని సమాచారం.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్‌పై మోడీ ఆరోపణలకు ఆధారాలు చూపాలి

## ఘర్‌వాపసీతో కాంగ్రెస్ సంస్థాగతంగా బలోపేతం

## రేవంత్‌ను తిడితేనే టివిల్లో కనపడతానని హరీశ్ ఆరాటం

## కెసిఆర్ మాటలకు విలువలేదు: జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తాళిబొట్లు తెంచి ముస్లింలకు ఇస్తారని కాంగ్రెస్ మేనిఫెస్టోలో లేని అంశాలు ఉన్నట్లుగా ప్రధానిహోదాలో మోడీ రాజ స్థాన్‌లో ఆరోపణలు చేశారని వాటిపై ఒక్క ఆధారం ఉంటే చూపాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి నిలదీశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆదిలా బాద్ డిసిసి మాజీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ టిఇ సి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గండ్రత్‌సుజాత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి సమక్షంలో చేరారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాంతయ్యతోపాటు 150మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఆదిలాబాద్ సీనియర్ నేతలు గతంలో కంది శ్రీనివాసరెడ్డికి టికెట్ కేటాయించడంతో అలకవహించి పార్టీకి రాజీనామాచేశారు. వారి చేరిక సందర్భంగా టిపిసిసివర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఘర్‌వాపసీ నాయకుల వల్ల ఆదిలాబాద్ నుంచి మొదలు కొని అలంపూర్ వరకు కాంగ్రెస్‌పార్టీ సంస్థాగతంగా సంజీవరెడ్డిలను తిరిగి పార్టీలోకి చేర్చుకున్నారు. వనపర్తి నుంచి పెద్ద ఎత్తున స్టేట్ ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ చిన్నారెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. బిజెపి నేతలు అమిత్‌షాకు, మోడీకి ఓడిపోతామనే భయంపట్టుకొందని అందుకే ఢిల్లీనుంచి పోలీసులను గాంధీభవన్‌కు పంపారని ఆరోపించారు. మోడీ అబద్దాలు నిజం అన్నట్లు గోబెల్ ప్రచారం చేస్తున్నారని ఎన్నికల కమీషన్ ఎందుకు ఆయనకు నోటీసులు ఇవ్వడలేదని ఆయన ప్రశ్నించారు.

ఎలక్షన్ కమిషనర్‌ను ఇంటి నౌకర్‌గా బిజెపి బావిస్తుందని ఇది పద్దతి కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి ఒకటే అని కెసిఆర్ చేసే మాటలకు విలువలేదని బిజెపి కాంగ్రెస్‌తో కలుస్తుందా పుట్టకతోనే శత్రువులం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ రాజకీయం ముందు బిజెపి బచ్చా అని ఆయన ఎగతాళి చేశారు. హరీష్‌రావు రేవంత్‌పై మాట్లాడకపోతే టివిలలో కనపడదు అందుకే మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.



అడ్డగుట్టలో ప్రచారం చేస్తున్న కే ంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# మోడీ సర్కార్‌కు మళ్లీ అధికారం కోసం బిజెపిని గెలిపించాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సికిందరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులతో మంగళవారం కేంద్ర మంత్రి, సికిందరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి సమా  శమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశంలో కొనసాగుతున్న పారదర్శకమైన, ప్రజాస్వామ్యపాలన గురించి చెప్పారు. న్యాయవాదులు బిజెపికి మద్దతు ఇవ్వాలని సికిందరాబాద్ నుంచి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులను కిషన్‌రెడ్డి సన్మానించారు.

**అడ్డగుట్టలో..**

పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే మళ్లీ ప్రభు త్వం ఏర్పాటు చేయబోతున్నదని, మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అడ్డగుట్టలో పాదయాత్ర జరిపారు. కార్యక్రమంలో గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, మహంకాలి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాయకులు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 287 మంది ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు 10/10 జిపిఎ

## మొత్తంగా 8,883 మందికి 10/10

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ స్కూళ్లలో చదివిన పిల్లలు కూడా 10/10 గ్రేడ్ పాయింట్ యావరేజ్(జీపీఏ) సాధించి తాము కూడా ప్రైవేటు స్కూల్ పిల్లలకేం తక్కువ కాదని నిరూపిం చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో చదివిన వారిలో 17మంది.. జిల్లా పరిషత్ స్కూల్‌లో చదివిన పిల్లల్లో 212 మంది, ఎయిడెడ్ స్కూల్స్‌లో చదివిన వారిలో 58మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరైన వారిలో 91.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 8883 మంది 10/10 జీపీఏ సాధించారు., బీసీ గురుకులాల్లో 386 మంది, కేజీబీవీల్లో 32 మంది, మోడల్ స్కూల్స్‌లో 137 మంది, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 89 మంది, మైనారిటీ గురుకులాల్లో 79 మంది, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 201 మంది, గిరిజన గురుకులాల్లో 36 మంది, ప్రైవేటు స్కూల్స్‌లో 7635 మంది 10/10 జీపీఏ సాధించారు. గత యేడాది కంటే ఈ ఏడాది 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు రాష్ట్రంలో పెరిగాయరు. గత ఏడాది 6163 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా.. ఈ ఏడాది 8883 మంది మాత్రే 10 జీపీఏ సాధించారు.

**గత యేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత**

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో 91.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అయితే ఇది 2022-23 విద్యా సంవత్సరంతో పోల్చితే ఎక్కువగా ఉంది. గత ఏడాది 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. అంటే గత ఏడాది కంటే 4.71 శాతం ఉత్తీర్ణత పెరిగింది.

**గత ఐదు సంవత్సరాల్లో ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత శాతం వివరాలు**

| సంవత్సరం | ఉత్తీర్ణతా శాతం |
|---|---|
| 2023-24 | 91.31 |
| 2022-23 | 86.6 |
| 2021-22 | 90 |
| 2020-21 | 100 (పరీక్షలు నిర్వహించలేదు) |
| 2019-20 | 100 (పరీక్షలు రద్దు) |
| 2018-19 | 92.43 |

# ఆహార ధాన్యాల వృద్ధిలో అగ్ర భాగాన తెలంగాణ

## స్టాటిస్టిక్స్ ఆఫ్ రిజర్వ్ బ్యాంక్ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటులో తెలంగాణ అగ్ర భాగాన నిలిచింది. 2014-15తో పోలిస్తే 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణ 11.6 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌లో తాజాగా వెల్లడించింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటులో తెలంగాణ మరే ఇతర రాష్ట్రానికి అందనంత ఎత్తులో ఉన్నట్లు వివరాల్లో పేర్కొంది. విస్తీర్ణం, జనాభా పరంగా పెద్దవైన రాష్ట్రాలు తెలంగాణ వృద్ధి రేటును అందుకోలేక పోయాయి. ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రాలైన పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోనూ ఆహార ధాన్యాల వృద్ధి రేటు తక్కువగానే ఉండటం విశేషం. ఇదే సమయంలో తెలంగాణలో ఆహార ధాన్యాల వృద్ధి రేటు జాతీయ సగటు వృద్ధి రేటు కన్నా రెంటింపు నమోదైంది. జాతీయ సగటు వృద్ధి రేటు 3.288 శాతం కాగా, తెలంగాణ వృద్ధి రేటు అంతకన్నా రెట్టింపు ఎక్కువగా చోటు చేసుకుంది. ఆహార ధాన్యాల వృద్ధి రేటులో వివిధ రాష్ట్రాల వివరాలను పరిశీలిస్తే తెలంగాణలో 2014-15లో 71.14 లక్షల టన్నులు ఉండగా, 2021-22లో అది 1.53 కోట్ల టన్నులకు పెరిగింది. అలాగే పంజాబ్ 2.66 కోట్ల టన్నుల నుండి 2.82 కోట్ల టన్నులకు, ఒడిశా 89.80 లక్షల టన్నుల నుండి 95.23 లక్షల టన్నులు, ఛత్తీస్‌గఢ్ 74.63 లక్షల టన్నుల నుండి 90.23 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్ 1.04 కోట్ల టన్నుల నుండి 1.10 కోట్ల టన్నులు, హర్యానా 1.52 కోట్ల టన్నుల నుండి 1.62 కోట్ల టన్నులు, మధ్యప్రదేశ్ 2.86 కోట్ల టన్నుల నుండి 3.93 కోట్ల టన్నులు, మహారాష్ట్ర 1.13 కోట్ల టన్నుల నుండి 1.66 కోట్ల టన్నులు, ఉత్తరప్రదేశ్ 2014-15లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 5 కోట్ల టన్నులు ఉండగా, 2021-22 ఆర్థిక సంవత్సరంలో అది 5.61 కోట్ల టన్నులకు పెరుగుదల నమోదైంది.

# మాదిగల చిరకాల స్వప్నం నెరవేర్చేది మోడీయే

## 'వర్గీకరణ' కోసం 30 యేళ్లుగా మొరపెట్టుకున్నా ఏ నేత స్పందించలేదు

## ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**వికారాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మాదిగల చిరకాల స్వప్నం నెరవేర్చేది నరేంద్ర మోడీయేనని, ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన మోడీకే మాదిగల మద్దతు అని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చిగుర్లపల్లి మైదానంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బీజేపీకి మద్దతుగా మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. అంతకుముందు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ చేయాలని 30 యేళ్లుగా ఎంతోమంది నేతలకు మొరపెట్టుకున్నానని, ఏ ఒక్కరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 నవంబర్‌లో ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగల బహిరంగ సభ నిర్వహించామని, ఆ సభకు మోడీ హాజరై ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని అక్కున చేర్చుకుని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 30 ఏండ్ల పోరాట ఫలితం దక్కాలంటే మరోసారి నరేంద్రమోడీ ప్రధాని కావాలని, మోడీ ప్రధాని కావాలంటే చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మాదిగలు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను కలిశానని, తలూపి మాట తప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విషయానికి వస్తే..మంత్రి వర్గంలోనే దళిత నాయకులకు అవకాశం ఇవ్వలేరని, ఎస్సీ వర్గీకరణ సమస్యను ఎలా పరిష్కరిస్తారని ఎద్దేవా చేశారు. చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణకు మోడీ మాట ఇచ్చారని, ఇచ్చిన మాట తప్పక నెరవేరుస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొకట్ మాధవరెడ్డి, బీజేపీ నాయకులు వడ్ల నందు, నవీన్‌కుమార్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

# తెలంగాణలో కెసిఆర్‌కు అధికారం కల్లే

## రాష్ట్రానికి నరేంద్ర మోడీ మొండిచేయి

## ఓట్లు అడిగే హక్కు ప్రధానికి లేదు

## చేవెళ్ల ఎంపి ఎన్నికల ప్రచారం

## కార్నర్ సమావేశాల్లో సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తిరిగి కెసిఆర్‌కు అధికారం రావడం కల్లేనని.. జీవితంలో ఆయనకు పదవి రాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమని అంటున్న కెసిఆర్ తన కూతురు కవిత కోసం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బిఆర్‌ఎస్‌ను తాకట్టు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. రేపు కేంద్రంలో ఏర్పాటు కాబోయే ఇండియా కూటమి ప్రభుత్వంలో కెసిఆర్‌ను చేర్చుకునేది లేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి ఆయన చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డితో కలిసి మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా, ఆర్‌కెపురం చౌరస్తాలలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేస్తున్న కెసిఆర్ తాను పదేళ్ళలో చేసింది చెప్పకుండా ఏడాది తిరగకుండా మళ్ళీ సిఎం అవుతానని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఏడాది కాదు కదా జీవితంలో కెసిఆర్ పదవి అనేది కళ్ళతో చూడలేరని అన్నారు. తన కూతురు కవిత బెయిల్ కోసం బిజెపితో చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ళలో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా నిలిపిన బిసి నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను బలి పశువును చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఉదయం బిఆర్‌ఎస్‌కు ప్రచారం రాత్రి బిజెపికి ప్రచారం చేస్తున్నారని అన్నారు. మొత్తం మీద బిఆర్‌ఎస్ బిజెపికి తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఇక పోతే ప్రధాని మోడీ తెలంగాణకు ఏమీ చేస్తారో చెప్పకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు మోడీకి లేదని తెలిపారు. ఈ ఎన్నికల్లో మోడీ, అమిత్ షాలను గద్దె దించేంత వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించవద్దని ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలనీ మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో 25 వేల మెజార్టీ తీసుకురావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, నేరెళ్ళ శారద, యెల్మెటి అమరేందర్‌రెడ్డి, దేప భాస్కర్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సొంతగడ్డపై ముంబయిని చిత్తుచేసిన లక్నో సూపర్‌జెయింట్స్

## నాలుగు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**లక్నో, ఏప్రిల్ 30:** ఐపిఎల్ 17వ సీజన్‌లో కీలక జట్లమధ్య జరుగుతున్న మ్యాచ్‌లు ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 48వ మ్యాచ్‌గా జరిగిన ఐపిఎల్ మ్యాచ్ ముంబయి లక్నోజట్లమధ్య ఉత్కంఠగాసాగింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి ఇండియన్స్ ఏడు వికెట్ల నష్టానికి 144 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో లక్నో సూపర్‌జెయింట్స్ ఆరు వికెట్ల నష్టానికి 145 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది.



నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్నోజట్టు విజయం సాధించింది. మెగా టోర్నీలో పడుతూ లేస్తూ వస్తున్న ముంబయి ఇండియన్స్‌ను నాలుగు వికెట్ల తేడాతో మట్టి కరిపించింది. ముంబయిని 144 పరుగులకే కట్టడిచేసిన రాహుల్ సేన స్వల్పలక్ష్యం అలవోకగా నిలిచింది. రాహుల్ 28 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివరిలో నికొలస్ పూరన్ ఒకే ఒక్కపరుగుచేసి లాంఛనం పూర్తిచేసాడు. ఆరోవిజయం ఖాతాలో వేసుకున్న లక్నో మూడోస్థానానికి చేరుకుని ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. స్వల్పఛేదనలో లక్నో జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్‌గా వచ్చిన కొతనత కుర్రాడు అర్షిన్ కులకర్ణి గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. నువాన్ తుషారవేసిన మొదటి ఓవర్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. ఒక్కపరుగుకే ఒకవికెట్ పడటంతో కెప్టెన్ కెఎల్‌రాహుల్ 28, మార్కస్ స్టొయినస్ 62 పరుగులుచేసి జాగ్రత్తగా ఇన్నింగ్స్ నిర్మించారు. తుషార ఓవర్‌లో హెలికాప్టర్ షాట్లతో బౌండరీలు బాదిన రాహుల్ లక్నో స్కోరుబోర్డులో వేగం తీసుకువచ్చాడుప. అయితే అర్థసెంచరీ భాగస్వామ్యం తెచ్చిన ఈజోడీని హార్ధిక్ పాండ్యా విడదీశాడు. తర్వాత వచ్చిన దీపక్ హుడా 18తో కలిసి స్టొయినిస్ దంచికొట్టాడు. 39 బంతుల్లోఆరుఫోర్లు ఒక సిక్సర్‌తో అర్థశతకం సాధించి లక్నోను విజయానికి చేరువచేసాడు. నబీ ఓవర్‌లో భారీషాట్ ఆడి బౌండరీవద్ద దొరికిపోయాడు. ఆ తర్వాత ఆష్టన్‌టర్నర్ ఐదు, బదోని ఆరు పరుగులు తో ఔట్ అయినా కృనాల్‌పాండ్యా ఒకే పరుగుతో కలిసి పూరన్‌మరో వికెట్ పడకుండామ్యాచ్ ముగించాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగినముంబయి ఇండియన్స్ 144 పరుగులకే పరిమితం అయింది.

# మాజీ డిసిపి రాధాకిషన్‌రావు బెయిల్‌పై వాదనలు పూర్తి.. తీర్పు రేపటికి వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రా ధాకిషన్ రావు బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో మంగళవారం నాడు వాదనలు ముగిశాయి. రాధాకిషన్ రావు బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు మొదలైన వా దనలు మంగళవారం కూడా కొనసాగాయి.

రాధాకిషన్ రావుక బెయిల్ ఇవ్వరాదని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు కోర్టును కోరారు. కేసు విచార ణ కీలక దశలో వున్న తరుణంలో ఆయనకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని, దీనివల్ల సాక్షాలు, ఆధారాలు తారుమారు అయ్యే ప్రమాదం వుందని వారు కోర్టు దృష్టి కి తెచ్చారు. అయితే పోలీసుల వాదనలపు రాధాకిషన్ రావు తరపు న్యాయవాది తోసిపుచ్చారు. ఆయన అరెస్టయి నెల రోజులు దాటడడం, అనారోగ్యంతో బాధపడు తుండడంతో బెయిల్ ఇవ్వాలని న్యాయవాది వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత న్యాయమూర్తి దీనిపై తీర్పును గురువారానికి వాయిదా వేశారు.

# జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో రాహిల్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పంజాగుట్ట హిట్ అండ్ రన్ కేసులో అరెస్టయి జైల్లో వుండి వచ్చిన బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్ అలి యాస్ సాహిల్‌కు రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్‌లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట హిట్ అండ్ రన్ కేసు తరువాత రెండేళ్ల నాటి జూబ్లీహిల్స్ హిట్ అండ్ రన్ కేసును కూడా తిరగదోడిన పోలీసులు ఆ కేసులో రాహిల్‌ను నిందితుడుగా చేరుస్తూ నిర్ణయం తీసుకోవడం తెలిసిందే.

# 30వారాల గర్భవిచ్ఛితిపై ఆదేశాలు వెనక్కి తీసుకున్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురయి గర్భం దాల్చిన విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక ఆదేశాలను సుప్రీంకోర్టు వెనక్కి తీసుకుంది. బాలిక 30 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు ముందు ఆదేశాలు జారీచేసింది. అయితే ఈ ఆదేశాలు వెనక్కితీసుకుంది. గర్భవిచ్ఛిత్తి తర్వాత జరిగే పరిణామాల నేపత్యంలో తమ కుమార్తె ఆరోగ్యం విషయంలో ఆందోళన వ్యక్తంచేస్తూ బాలిక తల్లితండ్రులు విడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం దృషికి తీసుకెళ్లారు. దీనితో బాలికారోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గడతంలో ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకుంటున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. బాధితురాలికి సంపూర్ణ మద్దతు అందించేందుకు రాజ్యాంగంలోని 142 అధికరణం కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పును ఇచ్చింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం ప్రత్యేక అవసరాలున్నవారు వివాహిత మహిళలు, అత్యాచార బాధితులు 24 వారాల వరకూ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తిచేసుకునేందుకు అనుమతి ఉంటుంది.

# ‘షణ్ముఖి’ వ్యూహం

## టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

యువతకు 20 లక్షల ఉద్యోగాలు

నిరుద్యోగులకు రూ.3వేలు భృతి

రైతులకు యేటా రూ.20వేల ఆర్థిక సాయం

మహిళలకు ఉచితబస్సు, యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం

ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం

తెలుగుజాతికి పూర్వవైభవం కోసమే మూడు పార్టీలు జట్టుకట్టాం: చంద్రబాబు

భవిష్యత్ ఆకాంక్షల సాకారం చేసేలా ఉమ్మడి మేనిఫెస్టో: పవన్



మంగళవారం ఉండవల్లిలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, సిద్ధార్థనాథ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ‘కూటమి’ గా బరిలోకి దిగిన టిడిపి- జనసేన-బిజెపి పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేశాయి. మంగళవారం మధ్యాహ్నం ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో ఈ మూడు పార్టీల నేతలు కలిసి మేనిఫెస్టోను ఆవి ష్కరించారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, బిజెపి సీనియర్ నేత సిద్ధార్థనాథ్ సింగ్‌తోపాటు ఆయా పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా అగ్రనేతలు మాట్లాడుతూ, అభి వృద్ధి,సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ‘సూ పర్ సిక్స్’ పేరుతో ఆరు హామీలను ప్రజల ముం దుకు ఉంచటం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాడు ప్రతిపాదించిన ‘షణ్ముక వ్యూహం’ అం శాలను పొందుపరిచామని, వాటిని ప్రజలందరూ ఆమోదించటం మరింత ప్రోత్సాహాన్నిచ్చిందని అన్నారు. ఈ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశా లన్నింటినీ ‘కూటమి’ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమ లు చేస్తుందని, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికిఅవసరమైన నిధులను సాధిం చి రాష్ట్రపునర్నిర్మాణానికి కృషిచేస్తాని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి, తెలుగుజాతికి పూర్వవైభవం తీసుకురావాలనే ధ్యేయంతోనే మూడు పార్టీలుకలిసి కూటమిగా జట్టుకట్టామని తెలిపారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో కాపాడుకోవంటంతోపాటు పేద ప్రజల సంక్షేమం ముఖ్యఉద్దేశ్యంతోనే ‘సూపర్ సిక్స్’ పథకాలతో ప్రజల ముందుకు కొచ్చినట్టు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, భవిష్యత్ ఆకాంక్షలను సాకారం చేసేవిధంగా తమ కూటమి మేనిఫెస్టోను రూపొందించినట్టు చెప్పారు.

**టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ‘కూటమి’ మేనిఫెస్టోలో ప్రధానంగా అంశాలు ఇలా ఉన్నాయి.**

**సూపర్ సిక్స్:** యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇవ్వనున్నట్టు కూటమి తన మేనిఫెస్టోలో పేర్కొంది.. అదే విధంగా ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థికసాయం, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 (19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు), ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 వంట గ్యాస్‌సి లిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించారు.

**‘షణ్ముక వ్యూహం’:** ఇంటింటికీ రక్షిత మంచినీరు, ప్రతి ఇంటికీ కుళాయికనెక్షన్, పూర్ టు రిచ్ పథకం కింద పేదలన సంపన్నులను చేసే దిశగా, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచతామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

**యువత సంక్షేమం:** రాష్ట్రంలో యువత సంక్షేమానికి తమ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని టిడిపి- జనసేన-బిజెపి కూటమి ప్రకటించింది. ముఖ్యంగా మెగా డిఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండ్ అందిస్తామని పేర్కొంది.

**క్రీడలు:** ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిచి, రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దటం, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తామన్నారు.

**డిజిటల్ లైబ్రరీలు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావటం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన ఉంటుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తామని, ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్ల అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

# రైతు రుణమాఫీ అంశాన్ని జనంలోకి తీసుకెళ్లండి

## ఈ 11 రోజులు కీలకం, ప్లాన్ ప్రకారం వెళ్లండి

## మంత్రులు, నేతలతో రేవంత్ జూమ్ మీటింగ్

## 11 మంది ప్రత్యేక పరిశీలకుల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** రాష్ట్రంలో అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలుచుకునేందుకు రెండు వారాల పాటు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని పిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కోరారు. కష్టపడిన వారికి కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రానున్న 11 రోజులు కీలకమని,ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని కాంగ్రెస్ నేతలకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అమలు చేసిన గ్యారెంటీలు, మహిళలకు ఉచిత బస్సు గురించి వివరించాలని చెప్పారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ ముందుకు పోవాలని దిశానిర్దేశం చేశారు. మంత్రులు,లోకసభ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు,ఎంపీ అభ్యర్థులతో ఆయన తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ స్టేట్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ,ఎఐసిసి సెక్రటరీ విష్ణునాథ్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు,పార్లమెంట్ ఇన్‌చార్జీలను ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిందేనని చెప్పారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని సిఎం సూచించారు. 120 రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు పేదలకు చేకూరుతున్న లబ్దిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీకి సంబంధించిన ఇబ్బందులు ఉంటే దీపాదాస్ మున్షీ, ఇన్‌చార్జ్ సెక్రటరీల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అభ్యర్థులు 11 రోజుల ప్రణాళికను అమలు చేస్తూ గాంధీభవన్‌లో ఎప్పటికప్పుడు కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. నాయకులు క్షేత్ర స్థాయిలో పనిచేసి 14 సీట్లను సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ప్రచార పర్వాన్ని స్పీడ్ చేసిన కాంగ్రెస్ తాజాగా రాష్ట్రంలోని 10 పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు కంటోన్మెంట్(అసెంబ్లీ బై ఎలక్షన్) స్థానానికి అధిష్ఠానం ప్రత్యేక పరిశీలకులను నియమించింది. వివిధ రాష్ట్రాల నేతలతో కూడిన ప్రత్యేక పరిశీలకుల జాబితాను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. మెదక్-కొడికున్నిల్ సురేష్,జహీరాబాద్-రాజ్ మోహన్ ఉన్నితాన్, మహబూబ్‌నగర్-జిసి చంద్రశేఖర్,మల్కాజ్‌గిరి-జ్యోతిమణి, చేవెళ్ల-హైబీ ఈడెన్, ఆదిలాబాద్-షఫీ పరంబిల్, నిజామాబాద్-ఎన్‌ఎస్ బోసురాజు, మంతర్‌గౌడ, నాగర్‌కర్నూల్-పివి మోహన్, సికింద్రాబాద్-రిజ్వాన్ అర్షద్,వరంగల్-రవీంద్ర దాల్వీ, సికింద్రాబాద్ కంటోన్మెంట్-పి.విశ్వనాథన్

# బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తుంది

## జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త:** భారతీయ జనత పార్టీని మళ్లీ అధికారంలోకి తెస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన బిఆర్‌ఎస్ పార్టీని బొందపెట్టి అధికారంలోకి వచ్చామని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన జయశంకర్ సార్ పరకాల నియోజకవర్గంలోనే ఉన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా కెసిఆర్ జయశంకర్ సారును స్మరించలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆ రోజే అక్కంపేట గ్రామాన్ని జయశంకర్ సార్ జ్ఞాపకార్థంగా రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. టిఆర్‌ఎస్ బిజెపి రెండు పార్టీలు ఒకటేనని, బిజెపి అభ్యర్థులను గెలిపించడం కోసం అమాయకులను బిఆర్‌ఎస్ అభ్యర్థులుగా బరిలో దించారని అన్నారు. బిఆర్‌ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని ఆ ఓటు మునిగిపోతుందని అన్నారు.

# నాకే ఇంకా రైతుబంధు రాలేదు.. తుమ్మల వ్యాఖ్యలపై కెసిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుబంధు తనకే ఇంకా రాలేదు అని ఓ సమావేశంలో మాట్లాడారు. తన పక్కనే ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వైపు చూస్తూ... నాకే ఇంకా రైతుబంధు రాలేదు.. ఏందయ్యా అని భట్టి విక్రమార్కను అడిగితే ప్రభుత్వ ఉద్యోగాలకు జీతాలు ఇచ్చాక ఇస్తా అన్నాడు అని తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై బిఆర్ ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించారు. రైతుబంధు ఇవ్వకుండా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలతో స్పష్టమవుతోందని కెసిఆర్ ట్వీట్ చేశారు.

# తెలంగాణపై బిజెపి ఫోకస్

## 12 లోకసభ సెగ్మెంట్‌లు టార్గెట్

## గెలిచే స్థానాలపై ప్రత్యేక దృష్టి

## ప్రధానితోపాటు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకుల రోడ్ షోలు, బహిరంగ సభలు

**హైదరాబాద్,నఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ పార్లమెంటు స్థానాలను గెలిచేందుకు బిజెపి అగ్రనాయకత్వం దృష్టి సారించింది. అందులో భాగంగానే ఎక్కువ స్థానాలు గెలిచేందుకు తీవ్ర స్థాయిలో శ్రమిస్తున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి 12 స్థానాలను గెలవడమే లక్ష్యంగా ప్రణాళిక చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బిజెపి అగ్రనాయకత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తుంది. రాష్ట్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పాల్గొంటున్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి కూడా ప్రత్యేకంగా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంటు సెగ్మెంట్‌లలో బిజెపి జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. అందులో భాగంగానే ప్రతి ఒక్క ఓటు కీలకం అని, అన్ని ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి, ఓటర్లనున తమవైపు తిప్పుకునేందుకు కృషి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర నేతలకు దిశానిర్ధేషనం చేస్తున్నారు. తెలంగాణ నుంచి 12 స్థానాలను గెలుపే లక్ష్యంగా బిజెపి ముందుకు వెళ్తుంది. గత శాసనసభ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో గెలుపు రానప్పటికీ ఓటు బ్యాంకింగ్‌కు బిజెపి పెంచుకోగలిగింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తన ఓటు బ్యాంకింగ్‌ను పెంచుకుంది. ఈ ఎన్నికల్లో ఏడు శాతం ఓట్ల నుంచి 13శాతం ఓటింగ్ శాతం పెంచుకుని విజయం సాధించింది.

# సమీపిస్తున్న నామినేషన్ల గడువు



## అమేథి, రాయ్‌బరేలిపై తేలని అభ్యర్థుల ఎంపిక!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** నామినేషన్ల దాఖలుకు కేవలం మూడే మూడురోజులు గడువు ఉన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మ కంగా భావిస్తున్న అమేథి,రాయ్‌బరేలి మినహా ఇతర సీట్లకు అభ్యర్థులనుప్రకటిస్తోంది. ఇప్పటికే విపక్షాలు ఈ రెండు నియోజకవర్గాలపై పార్టీని దుమ్మెతిస్తున్నాయి. పార్టీ ఇక తెరమరుగయి నట్లేనని బిజెపి నేతలు మంత్రులు ధనుమాడుతున్న తరుణంలో పార్టీవైఖరికూడా అందుకు తగినట్లుగానే ఉంది. తాజాగా ప్రకటించిన జాబితాలో నలుగురు అభ్యర్థుల పేర్లున్నాయి. సినీనటుడు రాజకీయ నాయకుడురాజ్‌బబ్బర్ ఈసారి గురుగావ్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తుంటే కేంద్ర మాజీమంత్రి ఆనంద్‌శర్మ హిమాచల్‌లోని కాంగ్రా నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సత్పాల్ రైజాదా హిమాచల్‌లోని హమీర్‌పూర్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. అక్కడ కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్‌పై రైజాదా పోటీలో ఉన్నారు. నాలుగుసార్లుకేంద్రమంత్రి ఇక్కడినుంచి గెలిచిన సంగతి తెలిసిందే. ఈస్థానాన్ని అంతకుముందు ఠాకూర్ తండ్రి మాజీ సీఎం ప్రేమ్‌కుమార్‌ధుమాల్ ప్రాతినిధ్యం వహించేవారు. ఇక మహారాష్ట్ర పరంగా చూస్తే కాంగ్రెస్ ఎన్సీపీశివసేన, బిజెపి ఎన్సీపి అజిత్, శివసేన షిండే వర్గాలు పోటీపడుతున్నాయి. ముంబయి కాంగ్రెస్‌యూనిట్ ఉపాధ్యక్షుడు భూషన్‌పాటిల్‌ను కేంద్ర మంత్రి పియూష్‌గోయల్‌పై పోటీకి దించింది. వీటన్నింటినీ పక్కనపెడితే రాయ్‌బరేలి, అమేథి నియోజకవర్గాల్లో పోటీచేసే అభ్యర్థులపైనే అటు కేడర్‌లోను, ఇటు పార్టీలోనూ కూడా ఆసక్తి పెరిగింది. కాంగ్రెస్ అమేథి యూనిట్ ఇప్పటికే గాంధీకుటుంబ ప్రతినిధులే ఇక్కడ పోటీచేయాలంటూ నిరసనప్రదర్శన కూడా చేసారు. అమేథి, రాయ్‌బరేలి స్థానాలకు నామినేషన్ల దాఖలుకు గడువు మే మూడవ తేదీ కాగా ఇక్కడ ఎన్నికలు మే 20వ తేదీ జరుగుతాయి. అమేథినుంచి స్మృతి ఇరానిపై మళ్లీరాహుల్ గాంధీయే పోటీచేసానతరన్న వార్తలుబహుముఖంగా వస్తున్నాయి. కేరళలోని వాయనాడుతోపాటు అమేథినుంచి కూడా రాహుల్‌ప ఓటీలో ఉంటారని చెపుతు న్నారు. 2004నుంచి సోనియా ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను దించాలని పార్టీకేడర్ భావిస్తుంటే ప్రియాంక అందుకు విముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సోనియా స్థానంనుంచి ప్రియాంక భర్తరాబర్ట్ వాద్రా పోటీచేయవచ్చని కూడా వినిపిస్తోంది. 2019లో యుపిలోని మొత్తం 80 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానం అదికూడా రాయ్‌బరేలినుంచి సోనియా మాత్రమే గెలిచారు. ఇపుడు ఆపరిస్థితి లేకున్నా ఈరెండుస్థానాలనుంచి ఎవరెవరిని పోటీకి పెడుతున్నారన్నదే పార్టీలోను, ఇతరవిపక్ష పార్టీల్లోను ఉత్కంఠగా సాగుతున్నది.

# ఆనంద్ దేవరకొండ 'గం..గం. గణేశా'



బేబి..వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందు కొస్తున్న సినిమా 'గం..గం.గణేశా'. ఈసినిమాను హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్‌శెట్టి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న తొలి యాక్షన్ మూవీ కావటం విశేషం. తాజాగా ఈసినిమా రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. మే 31న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదలచేశారు. హీరో ఆనంద్ దేవరకొండ లుక్ ఆకట్టుకుంది. సరికొత్త కంటెంట్‌తో ఈ సమ్మర్‌లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఈచిత్రం ఎంటర్‌టైన్ చేయనుందని మేకర్స్ తెలిపారు.

**కామెడీ కింగ్ అల్లరి నరేష్ తాజా చినరతం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి అంకం మీడియాతో మాట్లాడారు.**



## అందరికీ కనెక్ట్ అయ్యే కథ

**'ఆ ఒక్కటీ అడక్కు' క్లాసిక్ టైటిల్ కదా.. ఈసినిమాకు పెట్టాలన్నపుడు బరువుగా అన్పించలేదా?**

ఈ టైటిల్ ఈకథకు యాప్ట్ ..ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడ నరేష్‌గారిదే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయి? కొందరు ఆ ఎమోషన్స్‌ను ఎలా క్యాష్ చేసుకుంటారు? చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్ అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ఇది అందరినీ అలరించే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ.

**ఇందులో సందేశం ఏమైనా ఉందా?**

పెళ్లి ఎపుడు? అని అడగటం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనతో సినిమా ఉంటుంది.

**కామెడీ సినిమాల్లో నరేష్‌కు ఇది రీఎంట్రీ కదా. ఆయన్ని ఎలా ఒప్పించారు?**

నరేష్‌గారిని అమ్మిరాజు గారి ద్వారా కలిశాను. అప్పటికే ఆయన నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. కామెడీ కథ, అనేసరికి మొదట అంత ఉత్సాహం చూపించలేదు. అయితే నేను కథ చెప్పటం మొదలుపెట్టాను. ఫస్ట్ హాఫ్ విని షేక్ హ్యాండ్ ఇచ్చి ఈ కథ మనం చేసేద్దాం అన్నారు. చిలక ప్రొడక్షన్ రాజీవ్ గారు చాలా సపోర్ట్‌చేశారు. ఈ కథకు కావాల్సిన బడ్జెట్‌ను సమకూర్చారు. వారితో నాకు ముందే అనుబంధం ఉంది. చోటా బీమ్స్‌కి సంబంధించిన కొన్ని పనులు నేనే చేసేవాడిని. వారికి ఎప్పటి నుంచో సినిమా చేయాలని ఉంది.

# దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌కు 'మా ఊరి పొలిమేర 2' ఎంపిక



టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ ఫిలిం సిరీస్‌గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది 'మా ఊరి పొలిమేర'. ఈ సిరీస్‌లో వచ్చిన రెండు సినిమాలు సూపర్‌హిట్ అయ్యాయి. కాగా గత ఏడాది నవంబర్‌లో ప్రేక్షకులముందుకు వచ్చిన మా ఊరి పొలిమేర2 సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఆకట్టుకుంది.. ఈసినిమాను నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇపుడీ చిత్రం అరుదైన గౌరవం దక్కించుకుంది. ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే ఫిలింఫెస్టివల్ 2024లో మా ఊరి పొలిమేర 2 అధికారికంగా ఎంపికైంది.. ఢిల్లీలో ఈవెంట్ జరగనుంది. ఈచిత్రాన్ని గౌరు గణబాబు సమర్పణలో శ్రీ కృష్ణక్రియేషన్స్ బ్యానర్‌పై గౌరీ కృష్ణ నిర్మించారు. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శీను, రవి వర్మ, రాకేందు మౌళి , చిత్రం శ్రీను, సాహిత్య నటించారు..

## ఈ కాన్సెప్ట్‌తో ఇప్పటివరకూ ఏ సినిమా రాలేదు...

యంగ్ టాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వై.కె దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జెఎస్ మణికంఠ, టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మే3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో నిర్మాత జెఎస్ మణికంఠ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..



కలర్‌ఫొటో, ఫ్యామిలీ డ్రామా చిత్రాలకు సహ నిర్మాతగా పనిచేశాను. ఓ స్నేహితుడి ద్వారా ప్రసన్న వదనం కథ నా దగ్గరకు వచ్చింది. ఈచిత్ర దర్శకుడు అర్జున్, సుకుమార్ గారి వద్ద పనిచేశారు. అర్జున్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. సుహాస్‌కి విన్పిస్తే ఆయనకు కూడ నచ్చింది. అలా ప్రాజెక్టు మొదలైంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేలా సినిమా చేశాం. నిర్మాణంలోఅన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. బిజినెస్ పరంగా లాభాల్లో ఉన్నాం. మైత్రీ, హోంబలే లాంటి పెద్ద సంస్థలు ఈసినిమాను విడుదల చేయటం ఆనందంగా ఉంది. అర్జున్ చెప్పిన కథ చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. సుహాస్‌కి యూనిక్ కాన్సెప్ట్. కథలు భలే నప్పుతాయి.. ఈసినిమా ఫేస్ బ్లైండ్‌నెస్ కాన్సెప్ట్‌తో వస్తుంది. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ సినిమాలో ఇప్పటివరకూ రాలేదు. ఇది అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉంటుంది.చివరి వరకు సర్‌ప్రైజ్ అయ్యే కంటెంట్ ఉంటుంది.తమిళం నుంచి ఓ పెద్ద ఆఫర్ వచ్చింది. డబ్బింగ్ చేయాలా? రీమేక్ చేయాలా? అనేది చర్చిస్తున్నాం. అర్జున్ అద్భుతమైన వర్క్‌చేశాడు. కథను చాలా పకడ్బందీగా రాశారు.. దాని కోసం చాలా కసరత్తులు చేశాడు.



## పెళ్లి ప్రస్తావన!

అందాల భామ కీర్తి సురేష్.. ఇపుడు ఆమె చేతిలోఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసిన తర్వాత పెళ్లిచేసుకుంటుందనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆమె కెరీర్ పీక్స్‌లో ఉంది. వరుసగా సినిమాలు చేస్తూ వస్తోంది. అందునా తమిళంలోచాలా బిజీగా ఉంది.. ఈనేపథ్యంలో బాలీవుడ్‌లోనూ లాంచ్ అవుతోంది.. బేబి జాన్ అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా ఓ వెబ్‌సిరీస్‌లో కూడా నటిస్తోంది.కెరీర్ విషయం పక్కనపెడితే గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టుకోకుండా పనిచేస్తోందని తెలుస్తోంది.. కాగా ఈ తరుణంలోనే ఆమె పెళ్లి విషయం ప్రస్తావనకు రావటం విశేషం. అయితే ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది..

# 'బ్రహ్మచారి' రిలీజ్ డేట్ విశేషాలు



అద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్‌రెడ్డి నిర్మాతగా ఎన్నో చిన్నచిత్రాలకు పనిచేసిన నర్సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతూ, తెరకెక్కిస్తున్న చిత్రం బ్రహ్మచారి.. తెలంగాణ యాసలో వస్తున్న పర్ఫెక్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా రూపొందింది. యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈచిత్రం మే10న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనానరు. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు. వీరశంకర్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్‌లో మంచి టైమింగ్ ఉందన్నారు.

# 'తిండిబోతు దెయ్యం' ప్రారంభం



నూతన చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ శౌర్య క్రియేషన్స్ తన ప్రొడక్షన్ నెం.1గా 'తిండిబోతు దెయ్యం' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలో ప్రారంభించింది.. నరసింహ దోదాసు, మోనికా సమ త్తార్, తస్నీరు వాసవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని తన స్వీయ దర్శకత్వంలో నరసింహ బోదాసు తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నంది అవార్డు గ్రహీత రేలంగి నరసింహారావు క్లాప్ ఇవ్వగా, నిర్మాత శిరీష నరసింహ బోదాసు కెమెరా స్విచ్చాన్ చేశార. రేలంగి నరసింహారావు మాట్లాడుతూ,కామెడీ అనేది ఎవర్‌గ్రీన్ అంశమే అన్నారు. చలనచిత్ర పరిశ్రమలో కామెడీకి తిరుగులేదనానసరు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత, దర్శకుడు, హీరో నరసింహ బోదాసు మాట్లాడుతూ, మంచి చిత్రాలను ఇండస్ట్రీకి అందించాలని తమ సంస్థను ప్రారంభించినట్టు తెలిపారు..





## ఇంట్లో ఈగల బెడదా?

వేసవికాలం ఇంట్లో ఈగల బెడద మొదలవుతుంది. డైనింగ్ టేబుల్, వంటగట్టు మీద, గచ్చుపైనా, పెంపుడు జంతువుల చుట్టూ వాలి ఇబ్బంది పెడుతుంటాయి. దీనినుంచి బయట పడాలంటే ఈ కింది చిట్కాలను పాటించేయండి.

రెండు నిమ్మ చెక్కలను లీటరు వేడినీటిలో వేసి మరిగించాలి. ఆపై దానికి కొన్ని చుక్కల రోజ్‌మెరీ నూనెను కలిపి ఒక స్ప్రేబాటిల్లో పోసుకోవాలి. ఈగలు ఉన్నచోట చల్లితే సరి సమస్య పోవడమే కాదు పరిమళాలూ వెదజల్లుతాయి.

- కప్పు నీటికి, రెండుకప్పుల వెనిగర్, అరకప్పు నిమ్మరసం కలిపి ఇంట్లోనే ఈగల మందునూ తయారు చేసుకోవచ్చు.
- వచ్చేవి వేసవి సెలవులు. చిన్నపిల్లలు ఉంటే ఆహారపదార్థాలు కింద పడకుండా తినరు. సోఫా, కార్పెట్లు ఇలా ఎక్కడబడితే అక్కడ పడేస్తారు. వీటిని శుభ్రం చేయడమూ కష్టమే. ఇలాంటప్పుడు వంటసోడాను వీటిపై చల్లి మందపాటి బ్రష్‌తో రుద్ది, కొద్దిసేపయ్యాక దులిపేయాలి. దీంతో కంటికి కనిపించని ఈగల గుడ్లు కూడా తొలగిపోతాయి. □

## అటుకులతో జంతికలు



**కావాల్సినవి :** బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం- టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూన్, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** అటుకుల్లో నీళ్ల పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి, అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్ల పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు. □

## అంధ పరంపర



**ఒకసారి కంచి పరమాచార్య** అనుకరణ గురించి మాట్లాడుతూ మీకో కథ చెబుతాను. సంపూర్ణ చంద్రగ్రహణ సమయంలో ఒక సాధువు నదీస్నానం చేసేందుకు వచ్చాడు. జనం ఎక్కువగా ఉన్నందున నా చేతిలోని రాగి కమండలం ఒడ్డున ఉంచితే ఎవరైనా పట్టుకుపోవచ్చు. పోనీ చేతిలోనే ఉంచుకుని నీళ్లలోకి దిగితే ప్రవాహ వేగానికి కొట్టుకుపోవచ్చు అనుకుని, జనరద్దీ లేని చోటుకు వెళ్లి.. ఇసుక తవ్వి, కమండలాన్ని గోతిలో ఉంచాడు. గురునత కోసం ఇసుకను లింగాకృతిలో కుప్పగా అమర్చి. ఇక పదిలం అనుకునానడు తిరిగి ఇవతికి వచ్చి స్నానం చేశాడు. సాధువు ఇసుకతో లింగాకృతి చేయం గమనించిన ఓ వ్యక్తి గ్రహణం రోజున సాధువు, సైకత లింగాన్ని చేశారంటే అదెంతో పుణ్యప్రదం అన్నమాట అనుకున్నాడు. అతడు కూడా మరో ఇసుక లింగం చేసి వెళ్లాడు. అది చూసి అంధ పరంపరగా ఇంకొకరు. మరొకరు సైకత లింగాలను చేశారు. స్నానం ముగించి వచ్చిన సాధువుకు అసంఖ్యాకంగా ఇసుక లింగాలు కనిపించి ఆశ్చర్యపోయాడు. లోకులు చాలా స్నానం ముగించి వచ్చిన సాధువుకు అసంఖ్యా కంగా ఇసుక లింగాలు కనిపించి ఆశ్చర్యపోయాడు. లోకులు చాలా సంద ర్భాల్లో ఎదుటివారు ఎందుకు చేశారనే విచక్షణ లేకుండా అనాలోచితంగా అనుకరి స్తుంటారు. మన ఎవరు? ఈ లోకానికి ఎందుకొచ్చాం? ఏం చేయాలి? జీవిత పరమార్థం ఏమిటి అనే విషయాల పట్ల ద్యాస ఉండాలి. అంతే గానీ ఆచారం, విశ్వాసం పేరుతో అనాలోచితంగా దేన్నీ అనుకరించ కూడదు. ఏది ముక్తం, ఏది అయుక్తం అనే విచక్షణతో చేయాలి అంటూ వివరించారు. □

## బఫే ల్యాడర్

కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు. కూర, చారు, పచ్చడి, రసం.. ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు.. అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయనుకోండి. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందించే 'బఫే ల్యాడర్'. ఇందులో అన్నం, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్ ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు.. అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా.. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

# అమ్మాయిలు చేయలేని పని లేదు ..

**ఎసి గదుల్లో కొలువులు, బ్రాండెడ్ దుస్తులూ, డిజిటల్ గ్యాడ్జెట్లూ, వారాంతాల్లో విహారయాత్రలు.. ఇదే మా స్టైల్ అంటోంది ఈ తరం. కానీ, హైదరాబాద్‌కి చెందిన బండి గాయత్రి..మాత్రం బిందాస్‌గా గడిపే ఉద్యోగాన్ని కాదనుకుని.. మగవాళ్లు సైతం కష్టంగా భావించే భూగర్భ గనిలో కొలువుని ఎంచుకుంది. 114 ఏళ్ల టాటా స్టీల్ చరిత్రలో ఈ అవకాశాన్ని దక్కించుకున్న మొదటి మహిళగా గుర్తింపు పొందింది.**



ఏ పని చేసినా నాదైన ప్రత్యేకత ఉండాలనుకోవడం చిన్నప్పటి నుంచీ అలవాటు. అందుకే సంప్రదాయ చదువునీ, కొలువుల్నీ వద్దనుకున్నా నాన్న కెప్టెన్ బండి వేణు సైన్యంలో పనిచేసి పదవీ విరమణ తీసుకున్నారు. అమ్మ తారక జెపి మోర్గాన్ అండ్ ఛేజ్‌లో వైస్ ప్రెసిడెంట్. అక్క ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలో స్థిరపడింది. ఫిజిక్స్, మ్యాథ్స్‌పై ఉన్న ఇష్టంతో నేను డేటా సైన్స్‌లో నైపుణ్యం సాధించా. పలు హ్యాక్‌థాన్‌లలో బహుమతులెన్నో అందుకున్నా. ఈ రంగంలో పలు ఉద్యోగావకాశాలు వచ్చాయి. కానీ, నా లక్ష్యం ఇది కాదు.

**కాలు విరిగినా పరీక్ష రాసి...** చిన్నప్పటి నుంచీ ఏది పాడైనా మరమ్మతులు చేసేదాన్ని. అది చూసి అమ్మ.. నువ్వు పెద్దయ్యాక మెకానికల్ ఇంజినీర్‌వి అవుతావు అనేది. కానీ, అందరి అంచనాలకూ దూరంగా నేను మైనింగ్ ఇంజనీరింగ్‌లో కెరియర్‌ని వెతుక్కున్నా. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్లస్ టూ వరకు చదివా. దాంతో పాటు క్రీడలూ, సాంస్కృతిక విభాగాల్లోనూ నన్ను నేను నిరూపించుకోవాలని తపన పడేదాన్ని. లాన్‌టెన్నిస్‌తో పాటు కర్ణాటక సంగీతంలోనూ పట్టు సాధించా. పన్నెండు తరవాత ఉన్నత చదువులకోసం పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో అనారోగ్యం వెంటాడింది. దాంతో ఇంట్లోనే ఉండి సొంతంగా ప్రిపేరయ్యా. తీరా జెఇఇ పరీక్ష రాసే సమయానికి కాలు విరిగింది. అయినా సరే, బాధని పంటిబిగువున భరిస్తూ పరీక్షకు హాజరవ్వాలని నిర్ణయించుకున్నా. నా కష్టం వృథాపోలేదు. మంచి ర్యాంకు సాధించి వారనాసిలోని ఐఐటి బిహెచ్‌యులో మైనింగ్ ఇంజినీరింగ్ చేరా. అక్కడా అమ్మాయిల సంఖ్య తక్కువే. తరచూ అక్కడి అధ్యాపకులు మీరీ చదువుతో భవిష్యత్తులో విదేశాలకు వెళ్లి జాబ్‌లు చేస్తారని అనేవారు. కానీ, నేనందుకు విరుద్ధమని చెప్పాలనుకునేదాన్ని. మాటలతో కంటే దాన్ని ఆచారణలో పెట్టి చూపించాలని నిర్ణయించుకున్నా. ఐఐటి ఐఎస్‌ఎమ్ ధన్‌బాద్ నుంచి ప్రతిష్ఠాత్మక చాణక్య టెక్స్‌మిన్ ఫెలోషిప్ దక్కించుకున్నా. ఇది మైనింగ్‌లో హైపర్ స్పెక్ట్రల్ ఇమేజెస్‌పై పరిశోధన చేసే దిశగా నన్ను నడిపించింది.

**వింటారో లేదోనని భయపడ్డా...** ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో చదివిన వారంతా ఎసి గదుల్లో ఉద్యోగం చేస్తుంటే నువ్వెందుకు మైనింగ్ ఇంజినీరింగ్‌లోకి అడుగు పెట్టావని చాలామంది అడుగుతూ ఉంటారు. కష్టానికి భయపడితే. ఎదగలేం. దేశ భవిష్యత్తునీ ఊహించలేం. అమ్మాయిలు అరుదుగా ఉన్న రంగాల్లో ఇదీ ఒకటని తెలిసి ముందడుగు వేశా. బిటెక్ అయ్యాక టాటా స్టీల్‌లో ఉద్యోగంలో చేరా. మొదట ఆరునెలలు నోవాముండీలోని ఓపెన్ కాస్ట్ మెటల్ మైన్స్‌లో పనిచేశా. తరవాత ఝరియాలోని అండంగ్రౌండ్ కోల్ మైన్స్‌లో పనిచేసే అవకాశం లభించింది. అయితే, ఆడపిల్ల భూగర్భ గనిలో పనిచేయచడం కష్టమేమో అన్న మాటలు చెవిన పడినా నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. గత 114 ఏళ్లలో ఒక్క మహిళా ఇంజినీరూ అక్కడ పనిచేయలేదనీ, నేనే మొదటి దాన్నీ సంస్థ ప్రకటించడం భలే సంతోషంగా అనిపించింది..

**అంత సులువేం కాదు ...** మైనింగ్ ఉద్యోగం అంత సులువేం కాదు. భూగర్భగనిలో 500 మీటర్ల లోతులో పనిచేయాలి. చిమ్మ చీకటి. ఏ పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియదు. పైగా ఝరియా మైన్స్‌లో గ్యాస్ ఆవరించి ఉండటం వల్ల లోనికి డిజిటల్ పరికరాలు కానీ, ఫోన్లూ, వాచ్‌లు వంటివేవీ తీసుకెళ్లడానికి లేదు. ఇక్కడ అత్యధిక ఉష్ణోగ్రతలతోపాటు 90-100 శాతం హ్యుమిడిటీ ఉంటుంది. ఇలాంటి చోట రోజంతా నడుసూనతనే విధులు నిర్వర్తించాలి. కొన్నిసార్లు బరువుల్నీ మోయాలి. దేనికీ వెనుకాడని తత్వమే నన్ను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. అయినా కొత్తల్లో ఆస్తమా, గాయాలు.. మరెన్నో అనారోగ్యాలు ఇబ్బంది పెట్టాయి. వీటన్నింటినీ గుర్తించి శారీరకంగానూ దృఢత్వాన్ని పెంచుకుంటూ, అన్ని సమస్యలూ సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నా. ఆరంభంలో 300 మందిలో ఒకరిగా పనిచేయడం మొదలుపెట్టిన నేను.. ఇప్పుడు 1000 మంది పనిచేస్తోన్న కీలక విభాగంలో కొన్ని బాధ్యతలు తీసుకున్నా ముఖ్యంగా గనిలోని వస్తువుల రవాణా, నట్రాక్స్ లైన్, షాఫ్ట్ డ్రెస్సింగ్ వంటివాటిని చూసే కొద్ది మందిలో నేనొకదాన్ని. నా స్నేహితుల్లా నేను ఎసి గదుల్లో పనిచేయకపోయినా.. సామాజిక మాధ్యమాల్లో గడిపేయలేకపోయినా సంతృప్తిగా పనిచేయ గలుగుతున్నా. అమ్మాయిలు చేయలేని పనులంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఇష్టంగా చేసే పని ఏదైనా కష్టమనిపించదు. ఇందుకు నేనే ఉదాహరణ. □

# ఎండకి స్క్రీన్ వేసేద్దాం !



**చర్మ సంరక్షణ కోసం ఏవేవో క్రీములు వాడుతుంటాం. ఏ కాలమైనా సన్‌స్క్రీన్ రాయమంటే మాత్రం అబ్బా..**

మావల్లకాదు అనేస్తారు చాలామంది. అసలే ఎండాకాలం. అది ముఖాన్ని మరింత జిడ్డు చేస్తుందని కొందరంటే.. పొరలుగా ఊడొస్తుంది, తెల్ల మచ్చల్లా కనిపిస్తుంది. అంటూ కారణాలు చెప్పేవారు మరికొందరు. కానీ చర్మ ఆరోగ్యానికి ఇది తప్పనిసరి అని తెలుసా? ముప్పైల్లోనే ముడతలు, గీతలు వగైరా ముఖంపైకి చేరి, అసలు వయసు కంటే పెద్ద కనిపిస్తున్నారా? ఎండ చలవే ఇదని తెలుసా? ముడతలు, వృద్దాప్యఛాయలకు 90 శాతం కారణం ఎండేనట. పైగా వేసవిలో వేడే కాదు. అతినీలలోహిత కిరణాల తాకిడీ ఎక్కువే. ఇవి చర్మకణాలను దెబ్బతీస్తాయి. దానినన అరికట్టాలంటే సన్‌స్క్రీన్ రాయాల్సిందే !

- చర్మం ఆరోగ్యంగా నిగనిగలాడాలంటే ఎలాస్టిన్, కొల్లాజెన్ వంటి న్యూట్రియంట్లు తప్పనిసరి. ఎండ ప్రభావం వీటి విడుదలలో ఆటంకాలను కలుగజేస్తుంది. కొద్దిసేపు ఎండకి ఏమవుతుందిలే అనుకున్నా.. అది చేసే నష్టం ఇంతా అంతా కాదు. అదే సన్‌స్క్రీన్ లోషన్ వాడితే, అది రక్షణ పొరగా ఏర్పడి, ఈ హాని నుంచి కాపాడుతుంది.
- . కాసేపు అలా బయటకు వెళ్లి వస్తే చాలు. ముఖం ఎర్రబడటం, దద్దుర్లు, మంట వగైరా పలకరిస్తాయి కదూ! వీటి నుంచీ సన్‌స్క్రీనే రక్షణ. ఇవేం అంత ప్రమాదం. కొద్దిసేపట్లో తిరిగి అంతా చక్కబడుతుందిగా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనివల్ల చర్మ క్యాన్సర్ ప్రమాదమూ ఉంది.
- నల్లబడొద్దనేగా రాసుకునేది! నా చర్మమెలాగూ నలుపే. ఇక అవసరమేముంటుంది అని వాదించేవారికీ లోటు లేదు. లేత వర్ణం చర్మం వారికి ఎక్కువ సమస్య అన్నది వాస్తవమే! కానీ డార్క్ స్కిన్ వారికీ యాక్నే, వృద్దాప్యఛాయలతోపాటు క్యాన్సర్‌కీ దారితీయొచ్చు కాబట్టి, నిర్లక్ష్యం వద్దు.□




# ఆంధ్రప్రదేశ్ ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు

| అసెంబ్లీ నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| **శ్రీకాకుళం జిల్లా** | | | |
| ఇచ్ఛాపురం | పిరియా విజయం | బెందాళం అశోక్ | ఎం.చక్రవర్తి రెడ్డి |
| పలాస | సిదిరి అప్పలరాజు | గౌతు శిరీష | ఎం.త్రినాధ్ బాబు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ | కె.అచ్చెన్నాయుడు | కిల్లి కృపారాణి |
| పాతపట్నం | రెడ్డి శాంతి | మామిడి గోవిందరావు | కె.వెంకట్రావు |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు | గొండు శంకర్ | పి.నాగభూషణ్‌రావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం | కూన రవికుమార్ | ఎన్ అన్నాజీరావు |
| ఎచ్చెర్ల | జి కిరణ్‌కుమార్ | ఎన్ ఈశ్వరరావు(బిజెపి) | కే.మల్లేశ్వరరావు |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ | బి.రమణమూర్తి | ఎం.నరసింహమూర్తి |
| రాజాం | టి.రాకేష్ | కె.మురళీమనోహర్ | రాజవర్ధన్ |
| పాలకొండ | వి.కళాభారతి | ఎన్.జయకృష్ణ(జెఎస్‌పి) | వి.చంటిబాబు |
| **విజయనగరం జిల్లా** | | | |
| కురుపాం | పుష్పవాణిశ్రీ | బి.జగదీశ్వరి | ఎం.రమణ(సిపిఎం) |
| పార్వతీపురం | ఎ.జోగారావు | విజయచంద్ర | బత్తిన మోహన్‌రావు |
| సాలూరు | పి.రాజన్నదొర | జి.సంధ్యారాణి | ఎం.మోహన్‌రావు |
| బొబ్బిలి | చిన అప్పలనాయుడు | రంగారావు | ఎం.పుష్పారావు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ | కిమిడి కళావెంకట్రావు | ఎం.విద్యాసాగర్ |
| గజపతినగరం | బొత్స అప్పలనర్సయ్య | కే.శ్రీనివాస్ | డి.శ్రీనివాస్ |
| నెల్లిమర్ల | బి.అప్పలనాయుడు | నాగమాధవి (జెఎస్‌పి) | రమేష్‌కుమార్ |
| విజయనగరం | కే.వీరభద్రస్వామి | ఎ.విజయలక్ష్మి | ఎస్.సతీష్‌కుమార్ |
| ఎస్ కోట | కె.శ్రీనివాసరావు | కె లలిత కుమారి | గెదెల తిరుపతి |
| **విశాఖపట్నంజిల్లా** | | | |
| భీమిలి | ముత్తంశెట్టిశ్రీనివాసరావు | గంటా శ్రీనివాసరావు | ఎవి ధర్మరాజు |
| విశాఖ ఈస్ట్ | ఎంవివిసత్యనారాయణ | వి.రామకృష్ణబాబు | గుత్తుల శ్రీనివాసరావు |
| విశాఖ సౌత్ | వి.గణేష్‌కుమార్ | వంశీకృష్ణ (జెఎస్‌పి) | వి.సంతోష్ |
| విశాఖ నార్త్ | కేకే రాజు | విష్ణుకుమార్‌రాజు(జెఎస్‌పి) | ఎల్.రామారావు |
| విశాఖ వెస్ట్ | ఆదారి ఆనంద్ | పీజీవిఆర్ నాయుడు | అత్తిలి విమల (సిపిఐ) |
| గాజువాక | గుడివాడ అమర్నాథ్ | పి.శ్రీనివాసరావు | ఎం.జగ్గునాయుడు(సిపిఎం) |
| చోడవరం | కరణం ధర్మశ్రీ | కేఎస్ఎన్ఎస్ రాజు | జగత్ శ్రీనివాస్ |
| మాడుగుల | అనురాధ | బి. సత్యనారాయణమూర్తి | బిబిఎస్ శ్రీనివాసరావు |
| అరకు | మత్స్యలింగం | పొంగిరాజారావు (బిజెపి) | శెట్టి గంగాధరస్వామి |
| పాడేరు | ఎం.విశ్వేశ్వరరావు | గిడ్డి ఈశ్వరి | ఎస్.బుల్లిబాబు |
| అనకాపల్లి | ఎం.భరత్‌కుమార్ | కె.రామకృష్ణ(జెఎస్‌పి) | ఇ.గంగాధరరావు |
| పెందుర్తి | ఎ.అదీప్ రాజు | పంచకర్ల రమేష్ | పి.భగత్ |
| యలమంచిలి | యు.రమణమూర్తిరాజు | విజయ్‌కుమార్(జెఎస్‌పి) | నరసింగరావు |
| పాయకరావుపేట | కే.జోగులు | వి.అనిత | బోని తాతారావు |
| నర్సీపట్నం | పి.ఉమాశంకర్‌గణేష్ | సిహెచ్ అయ్యన్నపాత్రుడు | ఆర్.శ్రీరామమూర్తి |
| **తూర్పుగోదావరి జిల్లా** | | | |
| తుని | దాడిశెట్టి రాజా | యనమల దివ్య | జి.శ్రీనివాసరావు |
| ప్రత్తిపాడు | వరుపుల సుబ్బారావు | పరుపుల రత్నప్రభ | ఎన్‌వివి సత్యనారాయణ |
| పిఠాపురం | వంగా గీత | పవన్ కల్యాణ్ (జనసేన) | ఎం.సత్యానందరావు |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు | పంతం నానాజీ (జెఎస్‌పి) | పిల్లి సత్యలక్ష్మి |
| పెద్దాపురం | దువులూరి దొరబాబు | నిమ్మకాయల చినరాజప్ప | టి.దొరబాబు |
| అనపర్తి | పత్తిసూర్యనారాయణరెడ్డి | ఎన్.రామకృష్ణారెడ్డి(బిజెపి) | శ్రీనివాసరావు |
| కాకినాడ సిటీ | ద్వారంపూడిచంద్రశేఖర్‌రెడ్డి | వి.వెంకటేశ్వరరావు | నూకరాజు |
| రామచంద్రపురం | పిల్లి సూర్యప్రకాశ్ | వాసంశెట్టి సుభాష్ | కోట శ్రీనివాసరావు |
| ముమ్మిడివరం | పి.వెంకటసతీష్ కుమార్ | దాట్ల సుబ్బరాజు | పి.ధర్మారావు |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ | ఎ. ఆనందరావు | ఎ.సుభాషిణి |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు | దేవ వరప్రసాద్(జెఎస్‌పి) | ఎన్.ప్రసన్నకుమార్ |
| పి గన్నవరం | వి.వేణుగోపాల్ | సత్యనారాయణ(జెఎస్‌పి) | కొండేటి చిట్టిబాబు |
| కొత్తపేట | చిర్ల జగ్గారెడ్డి | బండారు సత్యానందరావు | రైతు ఈశ్వరరావు |
| మండపేట | తోట త్రిమూర్తులు | వి.జోగేశ్వరరావు | కే.ప్రభాకర్‌రావు |
| రాజానగరం | జక్కంపూడి రాజా | బి.బలరామకృష్ణ(జెఎస్‌పి) | ఎం.వెంకటశ్రీనివాస్ |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ | ఆదిరెడ్డి వాసు | బోడా వెంకట్ |
| రాజమండ్రి రూరల్ | సిహెచ్ వేణుగోపాల కృష్ణ | గోరంట్ల బుచ్చయ్యచౌదరి | బి.మురళీధర్ |
| రంపచోడవరం | ఎన్.ధనలక్ష్మి | మిరియాల శిరీష | లోతా రామారావు(సిపిఎం) |
| **పశ్చిమగోదావరి జిల్లా** | | | |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు | ముప్పిడి వెంకటేశ్వరరావు | అరుణకుమార్ |
| నిడదవోలు | జి.శ్రీనివాసనాయుడు | కందుల దుర్గేష్(జెఎస్‌పి) | పెద్దిరెడ్డి సుబ్బారావు |
| ఆచంట | సిహెచ్.శ్రీరంగనాధరాజు | పితానిసత్యనారాయణ | ఎన్‌వి సత్యనారాయణ |
| పాలకొల్లు | జి.శ్రీహరి గోపాలరావు | నిమ్మల రామానాయుడు | కే అర్జునరావు |
| నరసాపురం | ఎం.ప్రసాదరావు | బొమ్మిడినాయకర్(జెఎస్‌పి) | కె.ఉదయ భాస్కర్ |
| భీమవరం | గ్రంధి శ్రీనివాస్ | పి.ఆంజనేయులు(జెఎస్‌పి) | ఆంకం సీతారాము |
| ఉండి | నరసింహరాజు | రఘురామ కృష్ణంరాజు | గోపాలకృష్ణమ్ |
| తణుకు | కారుమూరి నాగేశ్వరరావు | ఎ.రాధాకృష్ణ | కదిలి రామారావు |
| తాడేపల్లిగూడెం | కొట్టు సత్యనారాయణ | బి. శ్రీనివాస్(జెఎస్‌పి) | ఎం.శేఖర్ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు | పి.ధర్మరాజు (జెఎస్‌పి) | పి.హరికుమారరాజు |
| దెందులూరు | అబ్బయ్యచౌదరి | చింతమనేని ప్రభాకర్ | ఆలపాటి నరసింహమూర్తి |
| ఏలూరు | ఆళ్ల కృష్ణ శ్రీనివాస్ | బి.రాధాకృష్ణ | బి.వెంకటేశ్వరరావు |
| గోపాలపురం | తానేటి వనిత | మద్దిపాటి వెంకటరాజు | ఎన్.మార్లిన్ లూథర్ |
| పోలవరం | రాజ్యలక్ష్మి | చిర్రి బాలరాజు(జెఎస్‌పి) | దువ్వెల సృజన |
| చింతలపూడి | కంభం విజయరాజు | ఎస్ రోషన్‌కుమార్ | విఆర్ ఎలీజా |
| **కృష్ణాజిల్లా** | | | |
| తిరువూరు | ఎన్.స్వామిదాస్ | కే శ్రీనివాసరావు | తాంతియా కుమార్ |
| నూజివీడు | ఎంవివి అప్పారావు | కొలను పార్థసారథి | మరిదు కృష్ణ |
| గన్నవరం | వల్లభనేని వంశీమోహన్ | యార్లగడ్డ వెంకట్రావు | కే.వెంకటేశ్వరరావు సిపిఎం |
| గుడివాడ | కొడాలి వెంకటేశ్వరరావు | వెనిగండ్ల రాము | వడ్డాది గోవిందరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వరరావు | కామినేని శ్రీనివాస్(బిజెపి) | బొడ్డు నోబెల్ |
| పెడన | ఉప్పాల రాము | కాగిత కృష్ణప్రసాద్ | శొంఠి నాగరాజు |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణకుమార్ | కొల్లు రవీంద్ర | అబ్దుల్ మతీన్ |
| అవనిగడ్డ | సింహాద్రి రమేష్‌బాబు | ఎం.బుద్ధప్రసాద్(జెఎస్‌పి) | ఎ.శ్రీరామమూర్తి |
| పామర్రు | కె.అనిల్‌కుమార్ | వర్ల కుమార్‌రాజా | డివై దాస్ |
| పెనుమలూరు | జోగి రమేష్ | బోడె ప్రసాద్ | ఎ.సుబ్రహ్మణ్యం |
| విజయవాడ వెస్ట్ | షేక్ ఆసీఫ్ | సుజనా చౌదరి | జి.కోటేశ్వరరావు |
| విజయవాడ సెంట్రల్ | వెల్లంపల్లి శ్రీనివాస్ | బొండా ఉమ | సిహెచ్ బాబూరావు |
| విజయవాడ ఈస్ట్ | దేవినేని అవినాశ్ | గద్దె రామ్మోహన్‌రావు | పి.నాంచారయ్య |
| మైలవరం | తిరుపతిరావు | వసంత కృష్ణప్రసాద్ | బొర్రా కిరణ్ |
| నందిగామ | ఎం.జగన్మోహన్‌రావు | తంగిరాల సౌమ్య | మందా వజ్రయ్య |
| జగ్గయ్యపేట | సామినేని ఉదయభాను | శ్రీరామ్ రాజగోపాల్ | కర్నాటి అప్పారావు |
| **గుంటూరు జిల్లా** | | | |
| మంగళగిరి | మురుగుడు లావణ్య | నారా లోకేష్ | జొన్నా శివశంకర్ (సిపిఎం) |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ | ధూలిపాళ్ల నరేంద్ర | జక్కా రవీంద్రనాథ్ |
| వేమూరు | వి.అశోక్‌బాబు | నక్కా ఆనంద బాబు | బి.సుబ్బారావు |
| రేపల్లె | ఈపూరు గణేష్ | అనగాని సత్యప్రసాద్ | ఎం.శ్రీనివాసరావు |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ | ఎన్.మనోహర్(జెఎస్‌పి) | చందు సాంభశివుడు |
| బాపట్ల | కోన రఘుపతి | వి.నరేంద్ర వర్మ | గంటా అంజిబాబు |
| ప్రత్తిపాడు | బి.కిరణ్‌కుమార్ | బి.రామాంజనేయులు | కే.వినయ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడుదల రజని | పి.మాధవి | ఆర్ జాన్‌బాబు |
| గుంటూరు ఈస్ట్ | నూర్ ఫాతిమా | మహ్మద్ నజీర్ | షేక్ మస్తాన్ వలీ |
| చిలకలూరిపేట | మనోహర్‌నాయుడు | ప్రత్తిపాటి పుల్లారావు | ఎం.రాధాకృష్ణ |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి | పి.అరవిందబాబు | షేక్ మహబూబ్‌బాష |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు | కన్నా లక్ష్మినారాయణ | చుక్కా చంద్రపాల్ |
| వినుకొండ | బి.బ్రహ్మనాయుడు | జీవీ ఆంజనేయులు | చెన్నా శ్రీనివాసరావు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి | శ్రీనివాసరావు | టి.యలమందారెడ్డి |
| మాచర్ల | పిన్నెల్లి రామకృష్ణారెడ్డి | జూలకంటిబ్రహ్మానందరెడ్డి | వై.రామచంద్రారెడ్డి |
| తాడికొండ | మేకతోటి సుచరిత | తెనాలి శ్రావణ్‌కుమార్ | మంచాల సుశీల్ రాజా |
| **ప్రకాశం జిల్లా** | | | |
| యర్రగొండపాలెం | తాటిపర్తి చంద్రశేఖర్ | జి.ఎరిక్షన్‌బాబు | బూదాల అజిత్‌రావు |
| దర్శి | బి.శివప్రసాద్‌రెడ్డి | గొట్టిపాటి లక్ష్మి | పి.కొండారెడ్డి |
| పర్చూరు | యడం బాలాజీ | ఏలూరు సాంబశివరావు | శివశ్రీ లక్ష్మిజ్యోతి |
| అద్దంకి | పి.చిన్నహనిమిరెడ్డి | గొట్టిపాటి రవికుమార్ | ఎ.కిశోర్‌బాబు |
| చీరాల | కరణం వెంకటేశ్ | ఎంఎం కొండయ్య | ఆమంచి కృష్ణప్రసాద్ |
| సంతనూతలపాడు | మేరుగ నాగార్జున | బిఎన్ విజయకుమార్ | పి.విజేశ్‌రాజ్ |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి | దామచర్ల జనార్ధన్ | టి.నాగలక్ష్మి |
| కందుకూరు | బి.మధుసూదన్‌యాదవ్ | ఇంటూరి నాగేశ్వరరావు | సయ్యద్ గౌస్ మొహిద్దీన్ |
| కొండపి | ఆదిమూలపు సురేష్ | డి.శ్రీబాలవీరాంజనేయస్వామి | పసుమర్తి సుధాకర్ |
| మార్కాపురం | అన్నా రాంబాబు | కందుల నారాయణరెడ్డి | సయ్యద్ జావేద్ అన్వర్ |
| గిద్దలూరు | కుందురు నాగార్జునరెడ్డి | ఎం.అశోక్‌రెడ్డి | పి.పెద్ద రంగస్వామి |
| కలిగిరి | బినారాయణయాదవ్ | ముక్కు ఉగ్రనరసింహారెడ్డి | డి.సుబ్బారెడ్డి |
| **నెల్లూరు జిల్లా** | | | |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి | కావ్య కృష్ణారెడ్డి | పి కల్యాణ్ |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి | ఆనం రామనారాయణరెడ్డి | చెరువు శ్రీధర్‌రెడ్డి |
| కోవూరు | నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి | వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి | ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | మహ్మద్ ఖలీల్ అహ్మద్ | పొంగూరు నారాయణ | మూలం రమేష్ (సిపిఎం) |
| నెల్లూరు రూరల్ | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | షేక్ ఫయాజ్ |
| సర్వేపల్లి | కాకాని గోవర్ధన్‌రెడ్డి | సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి | పివి శ్రీకాంత్‌రెడ్డి |
| గూడూరు | మేరుగ మురళీధర్ | పాశం సునీల్‌కుమార్ | యు రామ కృష్ణారావు |
| సూళ్లూరుపేట | కలివేటి సంజీవయ్య | నెలవల విజయశ్రీ | సిహెచ్ శివ |
| వెంకటగిరి | ఎన్. రాంకుమార్‌రెడ్డి | కురుగొండ్ల రామకృష్ణ | పి.శ్రీనివాసులు |
| ఉదయగిరి | మేకపాటి రాజగోపాల్‌రెడ్డి | కాకర్ల సురేష్‌సోము | అనిల్‌కుమార్‌రెడ్డి |
| **కడప జిల్లా** | | | |
| బద్వేల్ | దాసరి సుధ | బొజ్జ రోశన్న (బిజెపి) | ఎన్.విజయజ్యోతి |
| రాజంపేట | ఎ.ఆమర్‌నాథ్‌రెడ్డి | బాలసుబ్రహ్మణ్యం | బి.విశ్వనాథనాయక్ |
| కడప | అంజద్ బాషా | రెడ్డపగారి మాధవీరెడ్డి | టికె అఫ్జల్ అలీఖాన్ |
| కోడూరు | కే.శ్రీనివాసులు | ఆరవ శ్రీధర్ | గోశాల దేవి |
| రాయచోటి | గండికోట శ్రీకాంత్‌రెడ్డి | ఎం.రాంప్రసాద్‌రెడ్డి | షేక్ అల్లాభక్ష్ |
| పులివెందుల | వైఎస్ జగన్మోహన్‌రెడ్డి | బిటెక్ రవి | ఎం.ధృవకుమార్‌రెడ్డి |
| కమలాపురం | పి.రవీంధ్రనాథ్‌రెడ్డి | పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి | జి.చంద్ర |
| జమ్మలమడుగు | ఎం.సుధీర్‌రెడ్డి | ఆదినారాయణరెడ్డి(బిజెపి) | పి.బ్రహ్మానందరెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి | ఎన్.వరదరాజులురెడ్డి | షేక్ అహ్మద్ నజీర్ |
| మైదుకూరు | శెట్టిపల్లి రఘురామిరెడ్డి | పుట్టా సుధాకర్‌యాదవ్ | జి.శ్రీరాములు |
| **కర్నూలు జిల్లా** | | | |
| ఆళ్లగడ్డ | గంగుల బిజేంద్రరెడ్డి | భూమా అఖిలప్రియ | బి.హుస్సేన్ |
| శ్రీశైలం | శిల్పా చక్రపాణిరెడ్డి | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | ఇస్మాయిల్ |
| నందికొట్కూరు | దారా సుధీర్ | గిత్తా జయసూర్య | టి ఆర్థర్ |
| కర్నూలు | ఎ.మహ్మద్ ఇంతియాజ్ | టిజి భరత్ | షేక్ జిలానీ బాషా |
| పాణ్యం | కె.రాంభూపాల్‌రెడ్డి | గౌరు చరితారెడ్డి | గౌస్ దేశాయ్ (సిపిఎం) |
| నంద్యాల | శిల్పా రవిచంద్రారెడ్డి | ఎన్ఎండి ఫరూఖ్ | షేక్ జిలానీ బాషా |
| బనగానపల్లి | కాటసాని రామిరెడ్డి | బీసీ జనార్ధన్‌రెడ్డి | జి.పుల్లయ్య |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి | కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి | జి.మద్దిలేటి |
| పత్తికొండ | కంగాటి శ్రీదేవి | కేఈ శ్యాంబాబు | పి.రామచంద్రయ్య (సిపిఐ) |
| కొడుమూరు | ఆదిమూలపు సతీష్ | బొగ్గుల దస్తగిరి | పి.మురళీకృష్ణ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక | బి.జయనాగేశ్వరరెడ్డి | ఎం.ఖాశీం వలీ |
| మంత్రాలయం | ఎల్లారెడ్డిగారి నాగిరెడ్డి | రాఘవేంద్ర | మురళీకృష్ణంరాజు |
| ఆదోని | వై.సాయిప్రసాద్‌రెడ్డి | డాక్టర్ పార్థసారథి(బిజెపి) | గొల్ల రమేష్ |
| అలూరు | బి.విరూపాక్షి | వీరభద్రగౌడ్ | నవీన్‌కిశోర్ |
| **అనంతపురం జిల్లా** | | | |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి | కాలువ శ్రీనివాసులు | ఎంబి చిన్న అప్పయ్య |
| ఉరవకొండ | ఎల్లారెడ్డిగారి విశేశ్వర్‌రెడ్డి | పయ్యావుల కేశవ్ | వై.మధుసూదన్‌రెడ్డి |
| గుంతకల్లు | వై.వెంకట్రామిరెడ్డి | గుమ్మలూరు జయరాం | కావలి ప్రభాకర్ |
| తాడిపత్రి | కేతిరెడ్డి పెద్దారెడ్డి | జేసీ అశ్మిత్‌రెడ్డి | గుజ్జల నాగిరెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు | బండారు శ్రావణిశ్రీ | సాకే శైలజానాథ్ |
| అనంతపురం అర్బన్ | అనంత వెంకట్రామిరెడ్డి | దగ్గుపాటివెంకటేశ్వరప్రసాద్ | సి.జాఫర్ (సిపిఐ) |
| కళ్యాణదుర్గం | తలారి రంగయ్య | ఎ.సురేంద్రబాబు | పి.రామ్‌భూపాల్‌రెడ్డి |
| రాప్తాడు | తోపుదర్తి ప్రకాశ్‌రెడ్డి | పరిటాల సునీత | ఎ.ఆంధ్రా శంకరయ్య |
| మడకశిర | ఈర లక్కప్ప | ఎంఎస్ రాజు | కే.సుధాకర్ |
| హిందూపురం | టి నారాయణదీపిక | నందమూరి బాలకృష్ణ | ఇనయతుల్లా |
| పెనుగొండ | కేవీ ఉషశ్రీ చరణ్ | సంజీవరెడ్డిగారి కవిత | పి.నరసింహప్ప |
| పుట్టపర్తి | డి.శ్రీధర్‌రెడ్డి | పల్లె సింధూరరెడ్డి | టి.మధుసూదన్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి | కే.సత్యకుమార్ | ఆర్.అశ్వత్థనారాయణ |
| కదిరి | బిఎస్ మఖ్బూల్‌అహ్మద్ | కందికుంటవెంకటప్రసాద్ | కేఎస్ షానవాజ్ |
| **చిత్తూరు జిల్లా** | | | |
| తంబళ్లపల్లి | పెద్దిరెడ్డిద్వారకానాథ్‌రెడ్డి | డి.జయచంద్రారెడ్డి | ఎంఎస్ చంద్రశేఖర్‌రెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి | నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి | బి.సోమశేఖర్‌రెడ్డి |
| మదనపల్లి | నిషార్ అహ్మద్ | షాజహాన్ బాషా | పవన్‌కుమార్‌రెడ్డి |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | చల్లా రామచంద్రారెడ్డి | జి.మురళీమోహన్ యాదవ్ |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి | పులివర్తి నాని | కనుపర్తి శ్రీనివాసులు |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి | ఆరణి శ్రీనివాసులు | పి.మురళీ |
| శ్రీకాళహస్తి | బి.మధుసూధన్‌రెడ్డి | బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి | పి.రాకేశ్ నాయుడు |
| సత్యవీడు | మాకతోటి రాజేష్ | కోనేటి ఆదిమూలం | బి.బాబు |
| నగిరి | ఆర్‌కె రోజా | గాలి భానుప్రకాశ్ | పోచారెడ్డి రాకేశ్‌రెడ్డి |
| జిడి నెల్లూరు | కే.కృపాలక్ష్మి | పిఎం థామస్ | రమేష్‌బాబు |
| చిత్తూరు | ఎంవి విజయానదరెడ్డి | గురజాల జగన్‌మోహన్ | జి.తికారాం |
| పూతలపట్టు | ఎం.సునీల్‌కుమార్ | కే.మురళీమోహన్ | ఎంఎస్ బాబు |
| పలమనేరు | ఎస్ వెంకటేశ్ గౌడ | ఎన్ అమన్నాథ్‌రెడ్డి | బి.శివశంకర్ |
| కుప్పం | కేఆర్‌జే భరత్ | నారాచంద్రబాబునాయుడు | ఆవుల గోవిందరాజులు |

| పార్లమెంటు నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| అరకు | చెట్టి తనూజా రాణి | కొత్తపల్లి గీత | పి.అప్పలనర్స |
| విజయనగరం | బి.చంద్రశేఖర్ | కలిశెట్టిఅప్పలనాయుడు | బొబ్బిలి శ్రీను |
| విశాఖపట్నం | బొత్స ఝాన్సీ | ఎం శ్రీభరత్ | పి.సత్యనారాయణరెడ్డి |
| అనకాపల్లి | బి.ముత్యాలనాయుడు | సిఎం రమేష్ | వేగి వెంకటేశ్ |
| కాకినాడ | సిహెచ్ సునీల్ | టి.ఉదయ్ శ్రీనివాస్ | ఎంఎం పల్లంరాజు |
| అమలాపురం | రాపాక వరప్రసాద్ | గంటి హరీష్ | జంగా గౌతమ్ |
| రాజమండ్రి | గూడూరు శ్రీనివాసులు | దగ్గుబాటి పురందేశ్వరి | గిడుగు రుద్రరాజు |
| నరసాపురం | గూడూరి ఉమాబాల | బిహెచ్ శ్రీనివాస్ | కె బ్రహ్మానందరావు |
| ఏలూరు | కే.సునీల్ కుమార్ | పుట్టా గోపాల్ యాదవ్ | కావూరి లావణ్య |
| మచిలీపట్నం | సింహాద్రిచంద్రశేఖర్‌రావు | వల్లభనేని బాలశౌరి | నల్లూరి భార్గవ |
| గుంటూరు | కిలారి రోశయ్య | పెమ్మసాని చంద్రశేఖర్ | జంగాల అజయ్‌కమార్ |
| నరసరావుపేట | పి.అనిల్‌కుమార్ | లావు కృష్ణదేవరాయలు | జి.అలగ్జాండర్ |
| బాపట్ల | నందిగం సురేష్ | టి.కృష్ణప్రసాద్ | జెడీ శీలం |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి | ఎంశ్రీనివాసులురెడ్డి | ఈదా సుధాకర్ |
| నంద్యాల | పోచా బ్రహ్మానందరెడ్డి | బైరెడ్డి శబరి | లక్ష్మీ నరసింహ యాదవ్ |
| కర్నూలు | బివై రామయ్య | బి.నాగరాజు | రాంపులయ్య యాదవ్ |
| అనంతపురం | ఎం.శంకర నారాయణ | అంబికా లక్ష్మినారాయణ | వి.మల్లికార్జున |
| హిందూపురం | జె.శాంత | బికే పార్థసారథి | సమద్ షాహిన్ |
| కడప | వైఎస్ అవినాష్‌రెడ్డి | సిహెచ్ భూపేష్‌రెడ్డి | వైఎస్ షర్మిలారెడ్డి |
| నెల్లూరు | విజయసాయిరెడ్డి | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | కొప్పుల రాజు |
| తిరుపతి | మద్దిల గురుమూర్తి | వి.వరప్రసాదరావు | చింతా మోహన్ |
| రాజంపేట | పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి | నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి | షేక్ బషీద్ |
| చిత్తూరు | ఎన్.రెడ్డప్ప | దగ్గుమళ్ల ప్రసాద్ | ఎం జగపతి |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్(నాని) | కేశినేని శివనాద్(చిన్ని) | వల్లూరి భార్గవ్ |

## మెదక్ పార్లమెంట్‌లో త్రిముఖ పోటీ

(ప్రభాతవార్త /సంగారెడ్డి బ్యూరో)

**-బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా**
**-కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా**
**-మోడీ మేనియా పైనే కమలం ఆశలు**

తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ పార్లమెంట్ స్థానానికి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లతో కలిసిన ఈ స్థానానికి పార్లమెంట్ ఎన్నికల్లోనే ప్రత్యేక స్థానం ఉంది. గతంలో దేశంలోనే కాంగ్రెస్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్న సమయంలో ఇందిరా గాంధీని పార్లమెంట్‌కు పంపి ప్రధానిని చేసిన ఘనత ఈ ప్రాంత ప్రజలకే దక్కుతుంది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలోనూ 2004 నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి వరుస విజయాలను సొంతం చేసుకుంటూ గులాబీ కంచుకోటగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో పాటు ట్రబుల్ షూటర్‌గా ఉన్న హరీష్‌రావులు సొంత గడ్డ అయిన ఈ స్థానం పైనే బీఆర్ఎస్ ఎక్కువ ఆశలు పెట్టుకుంది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నూతన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ సత్తా చాటాలనే ప్రయత్నం చేస్తుంది. ఇక దేశ వ్యాప్తంగా ఉన్న మోడీ మేనియా పైనే కమలం పార్టీ అభ్యర్థి ఆశలు పెట్టుకున్నారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌పై 1952లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం మొదటి సారిగా ఏర్పాటైంది. అప్పటి నుండి ఇప్పటి వరకు పలు ధపాలుగా 16 సార్లు మెదక్ పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగాయి. మెదక్ పార్లమెంట్ మొదటి ఎంపీగా పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీ నుండి జయసూర్య ఎన్నిక కాగా, 1957, 1962లలో కాంగ్రెస్ పార్టీ నుండి హనుమంతరావు, 1967లో అదే పార్టీ నుండి లక్ష్మీబాయి, 1971, 1977లలో తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి మల్లికార్జున్‌గౌడ్, 1980లో కాంగ్రెస్ నుంచి ఇందిరా గాంధీ, 1984లో టీడీపీ నుంచి మాణిక్‌రెడ్డి, 1989-96 వరకు వరుసగా నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి బాగారెడ్డి, 1999లో బీజేపీ నుండి ఆలె నరేంద్ర, 2004లో బీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర, 2009లో బీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014-19వరకు కేసీఆర్, కొత్త ప్రభాకర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డికి 5,96,048, కాంగ్రెస్‌అభ్యర్థి గాలిఅనిల్‌కు 2,79,621 బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 2,01,567 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం జరుగుతున్న 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్ల పరిధిలో 18లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు.



### బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా..

2004 నుంచి 2019 వరకు మెదక్ పార్లమెంట్ స్థానంపై గులాబీ జెండాను ఎగురవేస్తూ వరుస విజయాలతో మెదక్ స్థానం గులాబీ కంచుకోటగా మారింది. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ హరీష్‌రావుల సొంత గడ్డ కావడంతో పార్టీ ఆవిర్భావం నుంచే ఇక్కడ గులాబీ పార్టీ తమ సత్తా చాటుతూ వస్తుంది.



### కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా..

మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీలో ఒ ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడి నుంచి గెలుపొందిన ఇందిరా గాంధీ ప్రధాని కావడంతో పాటు బాగారెడ్డి వరుస విజయాలతో మెదక్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని పార్టీగా నిలిచింది. కానీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిపడుతున్న సమయంలో పార్టీ పుట్టిన నేల కావడంతో కాంగ్రెస్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేపోయింది. 1999 నుంచి ఇప్పటి వరకు 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఒక్క పర్యాయం కూడా గెలుపొందలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుహ్యంగా పుంజుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లువెత్తింది. అంతేకాకుండా బీసీ ముదిరాజ్ వ్యక్తి అయిన నీలం మధుకు టికెట్ కేటాయించి బీసీలకు సముచిత స్థానం కల్పించామంటూ కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటుంది. బీసీలు, ముదిరాజ్‌ల హక్కుల కోసం తన గళం వినిపిస్తూ రాష్ట్రంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న నీలం మధు ముదిరాజ్‌కు టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెల్లోనే ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, గతంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇందిరమ్మను ప్రధానిని చేసిన మెదక్ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాహుల్‌ను ప్రధానిని చేస్తుందని, 24 ఏళ్ల చరిత్రను కాంగ్రెస్ పార్టీ తిరగరాస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.



### మోడీ మేనియా పైనే కమలం ఆశలు..

రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా మోడీ చేస్తున్న అభివృద్ధితో పాటు దశాబ్ధాల నాటి కల అయిన అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేయడంతో దేశ వ్యాప్తంగా మోడీ మేనియా పెరిగిపోయింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ మరింతగా పుంజుకుంది. మెదక్ పార్లమెంట్‌పై 1999లో ఆలె నరేంద్ర బీజేపీ నుంచి ఒక సారి మాత్రమే గెలుపొందారు. ప్రస్తుత అభ్యర్థి రఘునందన్‌రావు గత ఎన్నికల్లోనూ పార్టీ చేసినప్పటికీ మూడవ స్థానానికి పరిమితమయ్యారు. కానీ ప్రస్తుతం ప్రచారంలో ఉన్న మోడీ మేనియాతో గట్టెక్కుతామన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# టి 20 టీమిండియా కెప్టెన్‌గా రోహిత్




## వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా

## పంత్ ఇన్, రాహుల్ ఔట్

## 15 మందితో జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** వెస్టిండీస్, యూఎస్ వేదికగా జూన్ నుండి ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ-2024లో పాల్గొనే టీమిండియా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. రోహిత్ శర్మ నాయకత్వంలో జరుగనున్న ఈ మెగా టోర్నీ కోసం 15 మందితో కూడిన టీమిండియా జట్టు పేర్లను వెల్లడించింది. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ జట్టు పేర్లను ప్రకటించాడు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా ఎంపికయ్యాడు. ఈ జట్టులో రిషబ్ పంత్, సంజు శాంసన్, యుజువేంద్ర చావల్, శుభమన్ గిల్ కూడా చోటు దక్కించుకున్నారు. అయితే కేఎల్ రాహుల్‌కు మాత్రం టీమిండియా జట్టులో స్థానం దక్కలేదు. కమిటీ ఛైర్మన్ ప్రకటించిన టీ 20లో పాల్గొనే టీమిండియా పూర్తి జట్టులో బ్యాట్స్‌మన్లుగా రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లు, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, సంజు శాంసన్, ఆల్ రౌండర్లుగా హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు, బౌలర్లుగా కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఉన్నారు. ఈ సారి టీ 20 ప్రపంచ కప్‌కు యూఎస్, వెస్టిండీస్ వేదికగా జరగనున్నాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో ఆడ నుంది. ఇక ఈ మెగా టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆ తిథ్య అమెరికాతో కెనడా తలపడనుంది. గ్రూప్ ఏలో ఉన్న భారత్-పాక్ జట్టు న్యూయార్క్ వేదికగా జూన్ 9వ తేదీన తలపడనున్నాయి. మొత్తంగా ఈ ప్రపంచ కప్ సిరీస్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. అమెరికాలో 3, వెస్టిండీస్‌లో 6 వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ జూన్ 29వ తేదీన నిర్వహించనున్నారు. కాగా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న ఇంటర్నేషనల్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ-2024కి సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఫీవర్ మొదలైంది. ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహిస్తున్న ప్రపం కప్‌పై క్రికెట్ లవర్స్ ఫోకస్ అంతా మళ్లుతోంది. ఈ టీ 20లో పాల్గొనే టీమ్‌ను అన్ని దేశాల కంటే ముందు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కూడా టీమిండియా జట్టు కూర్పుపై ఇప్పటి వరకూ కసరత్తు చేసింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అహ్మదాబాద్ వేదికగా మంగళవారం భేటీ అయింది. ఇప్పటికే రోహిత్ శర్మకు టీమిండియా జట్టు కెప్టెన్సీని కట్టేబెట్టే విషయంపై క్లారిటీ వచ్చింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పర్‌ఫార్మెన్స్, ఫామ్ ఆధారంగా ప్లేయర్లను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో టీ 20లో పాల్గొనేందుకు టీమిండియా జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది.

# టాప్స్‌లోకి ఆర్చర్ దీపిక




**ఢిల్లీ:** రెండు రోజుల క్రితమే షాంఘై వేదికగా ముగిసిన ఆర్చరీ వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్-1లో మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో రజతం గెలిజిన భారత్ సీనియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో చోటు దక్కించుకుంది.

ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంవోసీ) ఈ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది బిడ్డకు జన్మ నివ్వడంతో ఆటకు దూరమైన దీపిక ఇటీవల దేశవాళీతో పాటు, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తోంది. దీపికతో పాటు, మరో ఆర్చర్ మృణాల్ చౌహాన్, స్క్వాష్ ప్లేయర్లు అనంత్ సింగ్, అభయ్ సింగ్, వెలవన్ సెంధిల్ కుమార్‌ను టాప్స్‌లో చేర్చుతున్నట్లు ఎంవోసీ ఒక ప్రకటనలో తెలిపింది.



# ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యం

## మూడు నగరాలను ఎంపిక చేసిన దాయాది దేశం




**దిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ వేదికల విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 2025లో జరగనున్న టోర్నీ కోసం ఆతిథ్యం ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇందుకు గాను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండి, కరాచీలను ఎంపిక చేసింది. ఈ టోర్నీకి సంబంధించి తమ షెడ్యూల్‌తో పాటు, ఈ నగరాల పేర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు పంపించింది. ఈ నేపథ్యంలో ఐసీసీకి చెందిన భద్రతా విభాగం పాకిస్తాన్‌కు వచ్చి ప్రతిపాదిత మూడు వేదికలను పరిశీలించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా వాళ్లు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈ బృందం అందుకు ఓకె చెప్పినట్లు సమాచారం. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. తదుపరి 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమిండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా భారత్, పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్లలో మాత్రం తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమిండియాను పాకిస్థాన్‌ను పంపేందుకు భారత ప్రభుత్వం నిరాకరించడంతో మధ్య మార్గంగా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. అయితే 2025 మెగా టోర్నీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ స్టైల్‌లోనే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. అలాగే భవిష్యత్‌లో పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరిగ విషయమై దాదాపు దారులన్నీ మూసుకుపోయాయి. కనీసం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా టీమిండియా పాకిస్థాన్ గడ్డకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అవసరమైతే వేదిక మార్చడం లేదంటే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడమే మార్గమని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బావిస్తోంది. ఇదే సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీకి సబంధించిన మ్యాచ్‌లకు తమ దేశంలో వేదికలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఆస్ట్రేలియా ముందుకొచ్చింది. మరికొన్ని దేశాలు కూడా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా వేదికలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంతో త్వరలో వీటిపై బిసిసిఐ, పిసిబిలు ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

# థామస్ కప్ టోర్నీలో క్వార్టర్స్‌లోకి భారత్

**ఢిల్లీ:** థామస్ అండ్ ఉబర్ కప్ ఫైనల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ షట్లర్లు తమ జోరు కొనసాగిస్తున్నారు. చైనాలోని చెంగ్డూ వేదికగా జరుగుతున్న ఈ ఈ వెంట్‌లో భాగంగా భారత్ 5-0 తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడింది. దీంతో క్వార్టర్స్‌లో బెర్త్ ఖరారు అయింది. ముగ్గురు సింగిల్స్ ఆటగాళ్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జితో పాటు, డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్-చిరాగ్, అర్జున్-ధృవ్ వరుస విజయాలతో అదరగొట్టారు. మొదటి సింగిల్స్‌లో ప్రపంచ 9వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్ 21-15, 21-15 తేడాతో హ్యారీ హువాంగ్‌ను ఓడించి భారత్‌ను ఆధిక్యంలోకి తెచ్చాడు. ఆ తర్వాత డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ 21-17, 19-21, 21-15 తేడాతో ప్రపంచ 3వ ర్యాంకు జంట బెన్ లేన్-సీన్‌ను ఓడించింది. రెండో సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-16, 21-19తో నదీమ్ దల్వీపై వరుస సెట్లలో గెలిచి భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడ,. రెండో డబుల్స్‌లో అర్జున్-కపిల్ ద్వయం 21-17, 21-19 తేడాతో రోరీ ఈస్టన్-అలెక్స్ గ్రీన్‌పై గెలిచింది. ఇక ఆఖరి సింగిల్స్‌లో కిరణ్ జార్జి 21-18, 21-12 తేడాతో చమన్ చౌలన్‌ను ఓడించి ఇంగ్లండ్‌పై విజయాన్ని పరిపూర్ణం చేశాడు..

# ధర పెరిగినా తగ్గని డిమాండ్!

## త్రైమాసికంలో 20% పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** బంగారం ధరలు పెరిగినా కొనుగోళ్లలో ఏమీ మార్పులు లేవు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో దేశవ్యాప్తంగా పసిడి గిరాకీ వార్షికప్రాతిపదికన 8శాతంపెరిగి 136.6 టన్నులకు చేరింది. బలమైన ఆర్థిక పరిస్థితులే అందుకు కారణమని ప్రపంచ స్వర్ణమండలి వెల్లడించింది. ఆర్బీఐ పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసింది. జనవరి మార్చి త్రైమాసికంలో బంగారం డిమాండ్ విలువ పరంగా క్రితం ఏడాదితో పోలిస్తే 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది మొత్తం పసిడి గిరాకీలో ఆభరణాల వాటా 95.5 టన్నులు. ఇది వార్షికప్రాతిపదికన నాలుగుశాతం పెరిగింది. పెట్టుబడులకోసం కొనుగోలు చేసే బంగారం కడ్డీలు, నాణేలు ఇతరత్రా 19శాతం పుంజుకుని 41.1 టన్నులకు పెరిగింది. భారత్‌లో కొనసాగుతున్న బలమైన స్థూల ఆర్థిక వాతావరణమే బంగారు ఆభరణాల గిరాకీకి దోహదం చేసిందని ప్రపంచ పసిడి మండలి ఇండియా సిఇఒ సచిన్‌జైన్ తెలిపారు. మార్చిలో ధరలు ఒక్కసారిగా పెరగడంతో చివరిలో విక్రయాలు నెమ్మదించాయని వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం బంగారం గిరాకీ 700 నుంచి 800 టన్నులకు చేరవచ్చని జైన్ అంచనా. 2023లో ఇది 747.5 టన్నులుగా ఉన్న సంగతి తెలిసిందే. సాధారణంగా పసిడి ధరలు తగ్గినపుడు భారత్,చైనా వంటి మార్కెట్లలో కొనుగోళ్లు పుంజుకుంటాయన్నారు. పాశ్చాత్య మార్కెట్‌లో మాత్రం ధరలు పెరిగినపుడు డిమాండ్ ఎగబాకుతుందని గుర్తుచేసారు. కానీ ఈ సారి ధోరణి అందుకు భిన్నంగా కనిపించిందని చెప్పారు. ఆభరణాలతో పాటు బంగారం బిసెనకట్లు, నాణేలు, ఈటీఎఫ్‌లకు గిరాకీ పెరిగిందని తెలిపారు. ఆర్‌బిఐబంగారం కొనుగోళ్లనుపెంచడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసిన మరోకారణమని జైన్ అన్నారు. 2023 మొత్తంలో 16 టన్నులుకొను గోలు చేసిన కేంద్ర బ్యాంకు ఈసారి ఒక్కమార్చి త్రైమాసి కంలోనే 19 టన్ను లు కొన్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ దీన్ని కొనసాగిస్తామని ఆర్బీఐ తెలిపింది. విలువల పరంగా చూస్తే ఆభరణాల వాటా 15శాతం పెరిగి 52,750కోట్లకు చేరింది. పెట్టుబడుల వాటా 32శాతం పెరిగి 22,720 కోట్లకు చేరింది. మొత్తంగా కొనుగోళ్ల విలువ మార్చి త్రైమాసికంలో 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది. మరోవైపు భారత్‌లో బంగారం పునర్వినియోగం పదిశాతం పెరిగి 38.3 టన్నులకు చేరింది. మొత్తం 2024 తొలి మూడు నెలల వ్యవధిలో బంగారం దిగుమతులు 25శాతం పెరిగి 179.4 టన్నులకు చేరాయి. ఈ త్రైమాసికంలో పదిగ్రాముల సగటు ధర 55,247.20 రూపాయలుగా నమోదయింది.




# 49% క్షీణించిన ఇండియన్ ఆయిల్ నికరలాభం!




**ముంబయి, ఏప్రిల్ 30:** ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నాలుగో త్రైమాసికంలో నికరలాభాలు 49శాతం క్షీణించాయి. మార్చి మాసాంతానికి ఉన్న త్రైమాసికంలో నికరలాభం 5148 కోట్లుగా నమోదయింది. వార్షిక పద్ధతిన చూస్తే నికరలాభం భారీగా క్షీణించిందనే చెప్పాలి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం 10,289.82 కోట్లుగా ఉంది. క్రమానుగతంగా చూస్తే నికరలాభం రానురాను 42.97శాతం మేర క్షీణించి 9029.56 కోట్లుగా ఉన్న గత త్రైమాసికం నుంచి కూడా క్షీణించింది. కంపెనీ రాబడులు కూడా 3.06శాతం క్షీణించాయి. 2,23,649.85 కోట్లుగా నమోదయింది. గత ఏడాది ఇదేకాలంలో 2,30,711.56 కోట్లు ఉన్న రాబడులు క్షీణించాయి. ఇక త్రైమాసికం వారీగా చూసినా రాబడులు 2,26,892.08 కోట్లుగా ఉంది. ఆ మొత్తం నుంచి కూడా క్షీణించినట్లు స్పష్టం అయింది. కంపెనీ మొత్తం రాబడులు 2,25,103.37 కోట్లుగా నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 2,31,989.60 కోట్లతో పోలిస్తే 2.96శాతం క్షీణించి నట్లు తేలింది. త్రైమాసికం వారీగాచూస్తే 1.33శాతం క్షీణించి 2,28,160.31 కోట్లనుంచి కూడా తగ్గినట్లు తేలింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీ నికరలాభం పెరిగింది. 326.15 శాతం పెరిగి 41,729.69 కోట్లుగా నమోదయింది. అదే గత ఏడాది మొత్తం నికరలాభం 9792.12 కోట్లుగా ఉంది. కంపెనీ రాబడులు 7.37శాతం క్షీణించి 8,81,235.45 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది 9,51,409.94 కోట్లు అని కంపెనీ ప్రకటించింది. కంపెనీ మొత్తం రాబడులు 7.38శాతం క్షీణించి 8,85,078.30కోట్లకు తగ్గాయి అదే గతఏడాది 9,55,671.64 కోట్లుగా ఉన్న రాబడులు ఈ ఏడాది క్షీణించాయి. మంగళవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తాత్కాలిక డివిడెండ్ ప్రతి షేరుకు ఏడు రూపాయలు చొప్పున ప్రకటించింది. మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేర్లు 168.85గా నడుస్తున్నాయి.

# వాణిజ్యం

# 1.7 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్న సత్యనాదెళ్ల

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఇండోనేసియా ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి 1.7 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ ఇన్వెస్ట్‌మెంట్‌తో కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో కీలక మార్పులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మంగళవారం సత్యనాదెళ్ల ఆర్చిపెలాగో సంస్థ అధ్యక్షుడు జాన్‌ప్లడ్‌తో సమావేశం తర్వాత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండోనేసియా ఆగ్నేయాసియాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. దాదాపు 28 కోట్ల జనాభా కలిగిన ఈదేశంలో ఏఐ డేటా సెంటర్‌ల ఏర్పాటుకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. దాంతో కంపెనీ ఈ చర్యలకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇండోనేసియా పర్యటనలో భాగంగా సత్యనాదెళ్ల జకార్తా అధ్యక్షుడువ జోకో విడోడోతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ 'ఇండోనేసియాలో దాదాపు 1.7 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్లు, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. తరువాతి తరం ఏఐ మౌలిక సదుపాయాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడనున్నాయి. ఇండోనేసియాలోని ప్రతి సంస్థ లార్జ్ ఏఐను సద్వినియోగం చేసుకోవాలి. సమీపభవిష్యత్తులో సంస్థ వేలమందికి ఏఐ శిక్షణ ఇవ్వబోతుంది. 2025 నాటికి ఏసియా ప్రాంతం లో దాదాపు 2.5 మిలియన్ల మందికి ఇందులో శిక్షణ ఇవ్వబోతున్నాం' అని అన్నారు. గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ కెర్నీ చేసిన పరిశోధనలో 2030 నాటికి ఆగ్నేయాసియా జిడిపిలో ఏఐ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సమకూరుతాయని అంచనా వేసింది. ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇటీవల ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడోతో సమావేశమైన విషయం విదితమే. ఆ దేశంలో తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆపిల్ దృష్టిసారిస్తోందని టిమ్ చెప్పారు.





# మస్క్ సంపద రూ.3 లక్షల కోట్లు హైజంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** టెస్లా, స్పేస్ ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంపద ఇటీవల గణనీయంగా పెరిగింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఆయన వాటాల విలువ 37.3 బిలియన్ డాలర్లు పెరిగింది. 2022 మార్చి తర్వాత ఒక వారం వ్యవధిలో ఆయన ఈ స్థాయిలో లబ్ధిపొందడం తొలిసారి. 2020, 2021లో భారీగాపెరిగిన ఆయన సంపద ట్విట్టర్ కొనుగోలు తర్వాత ఒక దశలో క్రమంగా క్షీణించిన విషయం విదితమే. సోమవారం టెస్లా షేర్లు భారీగా పుంజుకున్నాయి. చైనాలో 'ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్' సిస్టమ్‌ను అమలు చేసేందుకు సూత్రప్రాయ ఆమోదం లభించిందనే వార్తలు షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. అలాగే త్వరలో అందుబాటు ధరలో కారును తీసుకురానున్నామనే ప్రకటన కూడా దన్నుగా నిలిచింది. సోమవారం ఒక్క సెషన్‌లోనే మస్క్ సంపద 18.5 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీలోని ఏ సంసన్నుడికైనా ఇది 13వ అతిపెద్ద మార్కెట్ ఆధారిత రోజువారీ లాభం. మస్క్ ప్రస్తుతం 202 బిలియన్ డాలర్లతో అత్యధిక సంపద కలిగిన మూడో వ్యక్తిగా కొనసాగుతున్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ 217 బిలియన్ డాలర్లు, జెఫ్ బెజోస్ 203 బిలియన్ డాలర్లు వరుసగా తొలి, ద్వితీయ స్థానంలో ఉన్నారు. మస్క్ సంపదలో అత్యధిక భాగం టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ షేర్ల రూపంలో ఉంది. తాజా ర్యాలీకి ముందు వరకు టెస్లా షేర్లు ఈ యేడాది నష్టాల్లో కొనసాగుతూ వచ్చాయి. విక్రయాలు కుంగడం, ధరలు తగ్గించడం ప్రతికూల ప్రభావం చూపింది. అయితే స్పేస్‌ఎక్స్ వాటాలు మాత్రం 2022 మధ్య నుంచి 2023 పూర్తయ్యే నాటికి 40శాతానికిపైగా పుంజుకున్నాయి.




# చివరి అరగంటలో క్షీణించిన సూచీలు

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం రాణించిన సూచీలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో ఆఖర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా చివరి అరగంలో సూచీలు ఒక్కసారిగా భారీగా కుదుపునకు లోనయ్యాయి. దీంతోఇంట్రాడేలో 22,783.35 పాయింట్ల వద్ద సరికొత్తగరిష్టాలకు చేరుకున్న నిఫ్టీ మళ్లీ 22,600 స్థాయికి చేరింది. ఉదయం సెన్సెక్స్ 74,800 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,111.39 పాయింట్ల వద్ద గరిష్టాలకు చేరిన సూచీ, తర్వాత కుదేలైంది. చివరికి సెన్సెక్స్ 188.50 పాయింట్లు క్షీణించి 74,482.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 38.55 పాయింట్లు నష్టపోయి 22,604.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.43గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్‌ఫార్మా వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి.



# ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఏప్రిల్ 30:** ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 90శాతం లాభంతో రూ.186.20 వద్ద బలమైన జాబితాను మంగళవారం నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.98 ధరకు కొనుగోలు చేశారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు తెరచి ఉన్న విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.53.90 కోట్లను సమీకరించింది. లిస్టింగ్ తర్వా త ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌తో రూ.195.51కి చేరాయి. ఆటోటెక్ షేర్లు లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఐపిఒలో పాల్గొని షేర్లను పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై ఏకంగా రూ.97.51 భారీలాభాన్ని ఆదాయంగా పొందారు. తాజా ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73.17శాతానికి పరిమితమైంది. ఐపిఒ పై మొత్తం 364.37 రెట్లు బెట్టింగ్‌లు జరిగాయి. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 267.62 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 861.98 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ విభాగంలో 160.58 రెట్లు బెట్టింగ్ జరిగాయి. రిటైల్ పెట్టుబడిదారులు కంపెనీ ఐపిఒ ఒక లాట్‌కు 1200 షేర్లను లాట్ పరిమాణంగా నిర్ణయించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.